f t i /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
06-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 186
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, ఆదివారం, తిథి : పంచమి ఉ.07.10 వరకు, నక్షత్రం: రేవతి, తె :02.54 వరకు, వర్జ్యం: సా.09.21-10.55 వరకు, దుర్ముహూర్తం: సా.05.01-05.52 వరకు, రాహుకాలం: సా.05.08-06.43 వరకు

## 18 ఏళ్లు వస్తే చాలు.. ఎన్నికల్లో పోటీ చేయొచ్చు



సంచలనం దిశగా మోదీ

వయోపరిమితిని 18 ఏళ్లకు తగ్గించాలంటూ పార్లమెంటరీ కమిటీ సిఫార్సు 2

## తెలంగాణలో సంక్షేమమే తప్ప..

# సంక్షోభం లేదు



9 ఏండ్లుగా అభివృద్ధికి నిర్మాణాత్మకంగా పని

మౌలిక వసతులకు భారీగా కేటాయింపులు

కంటెంట్ లేని కాంగ్రెస్.. కమిట్‌మెంట్ ఉన్న కేసీఆర్

కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందన్నది శుద్ధ అబద్ధం

వేయిమంది బలిదానాలకు కాంగ్రెస్‌దే బాధ్యత

నేను చెప్పేది తప్పయితే ఓడించి చూడండి

పల్లె, పట్టణ ప్రగతిపై స్వల్పకాలిక చర్చలో కేటీఆర్ సవాల్

**హైదరాబాద్, ఆగస్టు 5 (మనం న్యూస్):** తెలంగాణలో సంక్షేమమే తప్ప.. సంక్షోభం లేదని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. 9 ఏండ్లుగా తెలంగాణ అభివృద్ధికి నిర్మాణాత్మకంగా పని చేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. ఒక వైపు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మరో వైపు మౌలిక వసతులకు భారీగా కేటాయింపులు చేస్తున్నామన్నారు. బడ్జెట్ పెట్టుబడి వ్యయంలో తెలంగాణే ముందుందన్నారు. బడ్జెట్ పెట్టుబడి వ్యయం ఛత్తీస్‌గఢ్‌లో 15శాతం, రాజస్థాన్‌లో 16 శాతం మాత్రమే ఉంది. తెలంగాణలో మాత్రం 26 శాతం పెట్టుబడి వ్యయంగా పెడుతున్నాం. నేను చెప్పేది తప్పుంటే వచ్చే ఎన్నికల్లో ఓడించండి అని కేటీఆర్ సవాల్ చేశారు. శాసనసభలో పల్లె, పట్టణ ప్రగతిపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా సభ్యులు మాట్లాడిన అనంతరం కేటీఆర్ వివరణ ఇచ్చారు. ఇదే సందర్భంలో కాంగ్రెస్ నేతలపై రాష్ట్ర మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడారు. కంటెంట్ లేని కాంగ్రెస్‌కు, కమిట్‌మెంట్ ఉన్న కేసీఆర్‌కు పోలికా? అని కేటీఆర్ ప్రశ్నించారు. 1956లో తెలంగాణకు, ఆంధ్రాకు ఇష్టం లేని బలవంతపు పెళ్లి చేసిన పాపాత్ములు ఎవరన్నారు. 1968లో 370 మంది పిల్లలను కాల్చి చంపిందెవరు? 1971లో 11 మంది పార్లమెంట్ సభ్యులను ప్రజలు గెలిపించినా వారి ఆశయాలను తుంగలోతొక్కి, కాంగ్రెస్‌లో కలుపుకున్నది వాస్తవం కాదా..? 2004లో మాటిచ్చి 2014 దాకా 1000 మందిని చంపింది వారు కాదా..? ఇవాళ మళ్లీ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నది ఎవరు? అని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ సాధనలో కాంగ్రెస్, టీఆర్ఎస్ పాత్రకు తేడా ఏందంటే.. బ్రిటిషోళ్ల మీద భారతీయులు కొట్లాడి స్వాతంత్ర్యం తెచ్చుకున్నారు. బ్రిటిషోళ్లు మేం స్వాతంత్ర్యం ఇచ్చినం అంటే ఏమన్నా సిగ్గు ఉంటదా? చెప్పేందుకే ఎంత గలీజ్‌గా ఉంటది. అదొక్కటే కాదు.. నవమాసాలు మోసి ప్రసవించిన తల్లికి ఎంత బాధ ఉంటదో.. మాకు అంతే బాధ ఉంటది. మంత్రసాని పాత్ర పోషించిన వారే ..మిగతా 2లో

## జాబిల్లి కక్ష్యలోకి చంద్రయాన్-3




మరో కీలక ఘట్టం విజయవంతం

అయిదో భూకక్ష్య పూర్తి

అంతా సజావుగా సాగితే ఆగస్టు 23న చంద్రుడిపై ల్యాండర్ అడుగు

**నెల్లూరు, ఆగస్టు 5 :** జాబిల్లిపై పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రయోగించిన చంద్రయాన్-3 తన ప్రయాణంలో కీలక ఘట్టాన్ని పూర్తి చేసింది. ఇప్పటి వరకు భూమి చుట్టూ కక్ష్యలను పూర్తిచేసుకుని, 'ట్రాన్స్ లూనార్ కక్ష్య'లో జాబిల్లివైపు దూసుకెళ్లిన ఈ వ్యోమనౌక.. ఇకనుంచి చంద్రుడి చుట్టూ చక్కర్లు కొట్టనుంది. ఈ మేరకు 'చంద్రయాన్-3'ని చందమామ కక్ష్యలోకి ప్రవేశపెట్టే ప్రక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రో ప్రకటించింది. బెంగళూరులోని 'ఇస్రో టెలీమెట్రీ, ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్' నుంచి ఈ విన్యాసాన్ని చేపట్టినట్లు ఇస్రో వెల్లడించింది. ఈ క్రమంలోనే.. మొదటి కక్ష్య తగ్గింపు విన్యాసాన్ని ఆగస్టు 6న రాత్రి 11 గంటల సమయంలో చేపట్టనున్నట్లు తెలిపింది. ఇలా దశలవారీగా కక్ష్యను తగ్గిస్తూ.. వ్యోమనౌకను చంద్రుడికి మరింత చేరువ చేయనుంది. 'చంద్రయాన్-3'ని జులై 14న ఎల్వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా విజయవంతంగా భూకక్ష్యలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. మరుసటిరోజు ..మిగతా 2లో



## మేం ఎప్పటికీ హిందీ భాషకు బానిసలం కాబోము

ప్రధాన భాషగా హిందీ..

అమిత్షా వ్యాఖ్యలపై మండిపడ్డ స్టాలిన్ 2

హిందీయేతర భాషలు మాట్లాడేవారిని లొంగదీసుకునే ప్రయత్నమే

తమిళనాడు సీఎం స్టాలిన్




## మణిపూర్‌లో ఆగని హింస..

అర్ధరాత్రి గ్రామంలోకి చొరబడి దుండగుల కాల్పులు

కాల్పుల్లో ముగ్గురు వ్యక్తుల దుర్మరణం 2

ఉగ్రవాదుల పనిగా అనుమానం





2

## ఆర్టికల్ 370 రద్దుకు నాలుగేళ్లు

అమర్నాథ్ యాత్ర నిలిపివేత!

శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



## కేదార్‌నాథ్ యాత్రలో విషాదం..

కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి 2

మరో 17 మంది గల్లంతు

## గవర్నర్ తీరుకు నిరసనగా

# కదం తొక్కిన కార్మికులు



చలో రాజ్‌భవన్ పిలుపుతో ఉద్రిక్తత

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గవర్నర్ చర్చలు

బిల్లు ఆమోదించేందుకు పలు అభ్యంతరాలు

వివరాలు అందచేసిన తెలంగాణ ప్రభుత్వం

గవర్నర్ హామీతో వెనుదిరిగిన కార్మిక సంఘాల నేతలు

**హైదరాబాద్, ఆగస్టు 5 (మనం న్యూస్):** ఆర్టీసీ విలీనం బిల్లును గవర్నర్ తమిళిసై తొక్కిపెట్టడం సంస్థ కార్మికులు, ఉద్యోగులు భగ్గుమన్నారు. శనివారం ఉదయం 2 గంటలపాటు రాష్ట్ర వ్యాప్తంగా డిపోల ముందు ధర్నాలు చేసిన కార్మికులు.. రాజ్‌భవన్‌ను ముట్టడించారు. దీంతో రాజ్‌భవన్ ముందు ఉద్రిక్తత నెలకొంది. అయితే పాండిచ్చేరిలో ఉన్న ..మిగతా 2లో

# భద్రాచలం ఉనికికి దెబ్బ



మూడు పంచాయితీలుగా విభజన

గవర్నర్ తిప్పిపంపిన బిల్లుకు మరోమారు ఆమోదం

అసెంబ్లీలో విభజనపై మంత్రి ఎర్రబెల్లి వివరణ

**హైదరాబాద్, ఆగస్టు 5 (మనం న్యూస్):** పరిపాలన సౌలభ్యం కోసం భద్రాచలాన్ని మూడు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర శాసన సభ మరోసారి ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ మేరకు గవర్నర్ తిప్పి పంపిన బిల్లును రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పంచాయితీ రాజ్ చట్ట సవరణ బిల్లుగా తిరిగి ప్రవేశ పెట్టారు. దీనిపై భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఉందని వాదించారు. అయితే అక్కడ ప్రజాభిప్రాయం మేరకు జిల్లా కలెక్టర్ పంపిన నివేదిక ఆధారంగా గతంలో రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా భద్రాచలంలో మూడు గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడానికి తీర్మానించిందని మంత్రి తెలిపారు. ఆ బిల్లును రాష్ట్ర గవర్నర్ తిప్పి పంపారని ఈ బిల్లును తిరిగి ఆమోదం కోసం సభ ఏకగ్రీవంగా తీర్మానించి నట్లు మంత్రి సభకు వివరించారు. అనంతరం ఆ బిల్లును సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా శాసన సభలో ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడారు. భద్రాచలం అటు మున్సిపాలిటీ, ఇటు గ్రామ పంచాయతీ కాకుండా అభివృద్ధికి నోచుకోకుండా ఉండాలనేది కొందరు ఆలోచన చేస్తున్నారని దుయ్యబట్టారు. మున్సిపాలిటీ చేద్దామంటే కేంద్ర చట్టాలు ..మిగతా 11లో

## బీఆర్ఎస్ అంటే భూములమ్మే రాష్ట్ర సమితి



ప్రభుత్వ భూముల వేలం పాటను ఆపివేయాలి

ప్రభుత్వ రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని మానుకోవాలి 2

మంత్రి కేటీఆర్‌పై షర్మిల విమర్శలు

## ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంది



అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలు వ్యంగంగా మాట్లాడడం తప్ప.. సమస్యలకు పరిష్కారం చూపారా?

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 2



## బట్ట కాల్చి మీద వేస్తున్నారన్నారు

గవర్నర్ లేని సమయంలో రాజకీయమా

అసెంబ్లీలో ప్రభుత్వం చిత్తశుద్ధిగా లేదు

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఈటెల

**హైదరాబాద్, ఆగస్టు 5 (మనం న్యూస్):** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడానికి బీజేపీ వ్యతిరేకం కాదని ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. ప్రభుత్వ ప్రచారాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ విలీనం బిల్లుపై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ స్పందించారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ... ..మిగతా 11లో

## బంధుల పేరుతో కేసీఆర్ డ్రామాలు



బీఆర్ఎస్ ప్రభుత్వం బంద్ అయ్యే రోజులు దగ్గర పడ్డాయి

కేసీఆర్ ఓటమి భయం ఎక్కువైంది

భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్గొండ, ఆగస్టు 5 (మనం న్యూస్):** బంధుల పేరుతో కేసీఆర్ డ్రామాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బంద్ అయ్యే రోజులు దగ్గర పడడంతోనే డ్రామాలు ఆడుతున్నారని ఓటమి భయం ఎక్కువైందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామ ..మిగతా 2లో



## మీకు చేతగాక కేంద్రాన్ని బదనాం చేస్తారా?

పంట నష్టంపై కేంద్ర బృందానికి వివరాలెందుకు ఇవ్వలేదు?

రూ.3 వేల కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులు ఎందుకు ఖర్చు చేయలేదు?

యాసంగి వరద సాయం ఏమైంది?

సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎందుకు ప్రవేశపెట్టలేదు?

బిఆర్ఎస్ ప్రభుత్వంపై బండి ప్రశ్నల వర్షం

వివరాలు.. 7లో

## మంచిమాట

నాలుగు విషయాలకు సిగ్గు పడకండి
పాత బట్టలు
పేద స్నేహితులు
ముసలి అమ్మానాన్న
సాధారణ జీవనం

శుభోదయం

## ఎప్పటికీ హిందీ భాషకు బానిసలం కాబోము

చెన్నై, ఆగస్టు 5 : ప్రధాన భాషగా హిందీని ఎంపిక చేసే విషయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్షా చేసిన వ్యాఖ్యలపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మండిపడ్డారు. మేం ఎప్పటికీ హిందీ భాషకు బానిసలం కాబోము అంటూ వ్యాఖ్యానించారు. ప్రధాన భాష ఎంపిక అంశంలో ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ 38వ సమావేశంలో శుక్రవారం అమిత్ షా కొన్ని కీలక వ్యాఖ్యలు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. విపక్షాలు అడ్డుపడుతున్నా.. హిందీని ప్రధాన భాషగా అంగీకరించాల్సిందేనని అన్నట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. హిందీకి ఇతర భాషలేవీ పోటీ కాదని, అన్ని భారతీయ భాషలను ప్రోత్సహించడం ద్వారా దేశం సాధికారత సాధిస్తుందని అమిత్షా కూడా సమావేశం అనంతరం వ్యాఖ్యానించారు. అమిత్ షా వ్యాఖ్యలపై స్టాలిన్ మండిపడ్డారు. అమిత్ షా వ్యాఖ్యలు హిందీయేతర భాషలు మాట్లాడేవారిని లొంగదీసుకునే ప్రయత్నమే అని చెప్పారు. హిందీ ఆధిపత్యాన్ని తమిళనాడు తిరస్కరిస్తుందన్నారు. ఈ విషయంలో కర్ణాటక, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో వ్యక్తమవుతున్న వ్యతిరేకతను కూడా పరిగణనలోకి తీసుకోవాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. తమిళనాడులో 1965 నాటి హిందీ వ్యతిరేక ఆందోళలను మళ్లీ తీసుకురావొద్దు అంటూ స్టాలిన్ వ్యాఖ్యానించారు. సెంట్రల్ యూనివర్సిటీలతో పాటు ఐఐటీ, ఐఐఎం వంటి విద్యాసంస్థల్లో హిందీని తప్పనిసరి చేయాలంటూ అమిత్ షా నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ సూచించిన విషయం తెలిసిందే.

## జాబిల్లి కక్ష్యలోకి 'చంద్రయాన్-3'

(మొదటిపేజీ తరువాయి)

తొలిసారి దీని కక్ష్యను పెంచారు. ఇలా 18 రోజుల వ్యవధిలో దశలవారీగా అయిదుసార్లు కక్ష్యను పెంచారు. అయిదో భూకక్ష్య పూర్తయిన అనంతరం.. జాబిల్లి దిశగా ప్రయాణానికిగానూ ఆగస్టు 1న 'ట్రాన్స్ లూనార్ కక్ష్య'లోకి ప్రవేశపెట్టారు. ఈ క్రమంలోనే శనివారం విజయవంతంగా చంద్రుడి కక్ష్యలోకి చేర్చారు. ఇక క్రమంగా కక్ష్యలను తగ్గిస్తూ.. 'చంద్రయాన్-3'ని జాబిల్లికి 100 కిలోమీటర్ల ఎత్తులోకి చేర్చనున్నారు. అంతా సజావుగా సాగితే ఆగస్టు 23న చంద్రుడిపై ల్యాండర్ అడుగుపెట్టనుంది.

## కేదార్‌నాథ్ యాత్రలో విషాదం..

ఉత్తరాఖండ్, ఆగస్టు 5 : కేదార్‌నాథ్ యాత్రలో విషాదం నెలకొంది. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి చెందారు. కేదార్ నాథ్ సమీపంలో గౌరీకుండ్ దగ్గర కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ముగ్గురు యాత్రికులు మరణించారు. మరో 17 మంది గల్లంతు అయ్యారు. భారీగా కొండచరియలు విరిగిపడినట్లు అధికారులు చెబుతున్నారు. శనివారం గౌరీకుండ్ వద్ద రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. పెద్ద ఎత్తున రాళ్లు, మట్టిపెల్లలు పడటంతో రోడ్డు పక్కన ఉన్న దుకాణాలు, దాబాలు కొట్టుకుపోయాయి. అయితే ఆ షాపులు, దాబాల్లో నలుగురు స్థానికులతోపాటు 16 మంది నేపాలీలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఉత్తరకాశీలో కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. హిమాచల్ ప్రదేశ్ లో ఉన్న సరిహద్దు జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. అరాకోట్-చిన్వా మార్గంలోఉన్న మోల్డీ దగ్గర భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఆ మార్గంలో వెళ్తున్న ప్రయాణికులు ఎక్కడికక్కడ నిలిచిపోయారు.

## 18 ఏళ్లు వస్తే చాలు.. ఎన్నికల్లో పోటీ చేయొచ్చు

న్యూఢిల్లీ, ఆగస్టు 5 : లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే వయస్సును 18 ఏళ్లకు తగ్గించాలని పార్లమెంటరీ ప్యానెల్ సూచించింది. ప్రస్తుతం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులకు 25 ఏళ్లు ఉండాలి. అలాగే రాజ్యసభ లేదా రాష్ట్ర శాసన మండలిలో సభ్యునిగా పోటీ చేయాలంటే మాత్రం 30 సంవత్సరాలు తప్పనిసరి. 18 ఏళ్లకే ఓటుహక్కు కల్పిస్తున్నందున పోటీకి వయో పరిమితిని 18 ఏళ్లకు తగ్గించాలంటూ పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేసింది. కెనడా, యునైటెడ్ కింగ్డమ్, ఆస్ట్రేలియా వంటి వివిధ దేశాల పద్ధతులను పరిశీలించిన తర్వాత జాతీయ ఎన్నికలలో అభ్యర్థిత్వానికి కనీస వయస్సు 18 సంవత్సరాలు ఉండాలని కమిటీ సూచించింది. దీంతో కేంద్రం కూడా ఈ ప్రతిపాదనను అంగీకరించి వయస్సు తగ్గించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో జరిగే ఎన్నికల ప్రక్రియలో యువత విశ్వసనీయమైన మరియు బాధ్యతాయుతమైన రాజకీయ భాగస్వాములు కాగలరని, కాబట్టి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే కనీస వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫారసు చేసింది. దీనిపై కేంద్రం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది.

## 'ఆర్టికల్ 370' రద్దుకు నాలుగేళ్లు..

శ్రీనగర్, ఆగస్టు 5 : జమ్మూ- కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తోన్న ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. అనంతరం జమ్మూ- కశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలు (జమ్మూ-కశ్మీర్, లద్ధాఖ్)గా ప్రకటించింది. 2019 ఆగస్టు 5న ఈ అధికరణను రద్దు చేయగా.. నేటికి నాలుగేళ్లు పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో జమ్మూ- కశ్మీర్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకొంది. శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలోనే తనతోపాటు పలువురు నేతలను గృహనిర్బంధం చేశారని మాజీ ముఖ్యమంత్రి, పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని కేంద్రం చేస్తోన్న తప్పుడు వాదనలు మరోసారి నిరూపితమయ్యాయని విమర్శించారు. ఆర్టికల్ 370పై విచారణ చేపడుతోన్న వేళ.. సుప్రీం కోర్టు ఈ పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. తమ ప్రధాన కార్యాలయానికీ తాళం వేశారని, ఎవరినీ అనుమతించడం లేదని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ తెలిపింది. ఆర్టికల్ 370 రద్దుకు 4 ఏళ్లు పూర్తయిన వేళ.. స్థానికంగా భారీ బందోబస్తు చేపట్టారు. ఈ క్రమంలోనే.. శనివారానికి జమ్మూ బేస్ క్యాంప్ నుంచి అమర్నాథ్ యాత్రను నిలిపివేశారు. ఇక్కడి నుంచి ఎవరినీ యాత్రకు అనుమతించలేదు. దీంతో వందలాది యాత్రికులు క్యాంపులకే పరిమితమయ్యారు. మరోవైపు.. ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానంలో ఇటీవలే వాదనలు మొదలయ్యాయి. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. ఒడిశా పర్యటనలో ఉన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌తో కలిసి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా ప్రసంగిస్తూ.. 'ఒడిశా మాదిరే గుజరాత్ ప్రజలు కూడా జగన్నాథుడిని పూజిస్తారు. నాలుగేళ్ల క్రితం ఇదే రోజు 'ఆర్టికల్ 370'ను రద్దు చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా.. దేశ ప్రజల తరపున నేను ప్రధానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను' అని పేర్కొన్నారు.

## తెలంగాణలో సంక్షేమమే తప్ప..
# సంక్షోభం లేదు

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెసోళ్లు. 1000 మందిని పొట్టన పెట్టుకున్న బలిదేవత సోనియా అని రేవంత్ రెడ్డి అన్నారన్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్ అంటే విపక్షాలకు జమ ఖర్చుల లెక్క మాత్రమే అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కు బడ్జెట్ అంటే రాష్ట్ర ప్రజల జీవనరేఖ అన్నారు. తెలంగాణ నమూనా.. అంటే సమగ్ర, సమ్మిళిత అభివృద్ధి. మౌలిక వసతుల కల్పనలో గ్రామాలు, పట్టణాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నాం. వ్యవసాయం, పారిశ్రామిక రంగం, సేవారంగం దూసుకుపోతున్నాయి. తెలంగాణలో సంక్షేమమే తప్ప.. సంక్షోభం లేదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో తెలంగాణలో పల్లె మురిసింది.. పట్టణం మెరిసింది. పల్లెల్లో హార్వెస్టర్లు, పట్టణంలో ఇన్వెస్టర్లు పరుగులు పెడుతున్నారు. 9 ఏండ్ల క్రితం రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ పరిస్థితి దారుణంగా ఉండేదని, కాంగ్రెస్ పాలన ఎంత చెత్తగా ఉండేదో ఆనాడే సభలో రేవంత్ రెడ్డి చెప్పిండని కేటీఆర్ గుర్తు చేశారు. నీళ్ల కోసం రోజుకొక ట్యాంకర్ తెచ్చుకుంటున్నామన్న భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవం అని కేటీఆర్ స్పష్టం చేశారు. 2022 జనవరి నుంచి భట్టి ఒక్క ట్యాంకర్ కూడా బుక్ చేయలేదు. భట్టి ఉంటున్న ఇంట్లో మంచినీటి మీటర్ చెడిపోయింది. మీటర్ చెడిపోవడం వల్లే రూ. 2.90 లక్షల నీటి బిల్లు చెల్లించాల్సి వచ్చింది. మీటర్ పని చేసి ఉంటే.. భట్టి ఇంటికి కూడా ఉచిత మంచినీటి పథకం వర్తించేది. నగరంలో ప్రతి ఒక్కరికి 20 వేల లీటర్ల వరకు మంచినీరు ఉచితంగా ఇస్తున్నాం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పోటీని చూస్తే తనకు పాకిస్తాన్ క్రికెట్ టీమ్ గుర్తొస్తుందని కేటీఆర్ సెటైర్లు వేశారు. క్రికెట్ టీమ్ లో 11 మంది ఆడతారు, అయితే వెనుకటికి పాకిస్తాన్ టీమ్ ఉండేది. అందులో కెప్టెన్ ఒకరు ఉంటారు, మిగతా వాళ్లంతా మాజీ కెప్టెన్లు అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో ఉండేది నలుగురు ఎమ్మెల్యేలు ఉంటారు. వీళ్ల నలుగురు కలిసి ఒకచోట కూర్చుని పనిచేయలేరు. కానీ వీళ్ల నాలుగు కోట్ల మందిని పాలిస్తామని గొప్పలు చెబుతారని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు మొత్తం 10 మంది సీఎం అభ్యర్థులం అంటూ ఒకరిపై ఒకరు నెగ్గే ప్రయత్నం చేస్తుంటారని.. ఈ క్రమంలో తమ పరపతి పెంచుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు, విమర్శలు చేస్తుంటారని ఏకిపారేశారు. వాళ్లంతా కలిసికట్టుగా ఉండి ప్రజల కోసం ఆలోచించడం మొదలుపెట్టాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని గుర్తించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయిందని, కాలం చెల్లిన మెడిసిన్ అని, చచ్చిపోయిన పాములాంటిదని మంత్రి కేటీఆర్ విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ ను పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు కాంగ్రెస్ కోరలు తీసేశారని, కానీ వాళ్లు ఏదో ఊహించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పక్కింట్లో పెళ్లిఅయితే ఇంట్లో హడావుడిలాగ.. కర్నాటక కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలను చూసి తెలంగాణలో ఆ పార్టీ నేతలు హంగామా చేస్తున్నారని చెప్పారు. కర్ణాటకలో ఏదో జరిగిందని చూసి, భట్టి, శ్రీధర్ బాబు, మరికొందరు నేతలు తమకు పదవులు అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. సీతక్క సీఎం అని ఒకాయన చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అయితే సీతక్క సీఎం ఏంది, ఇది పెద్ద జోక్ అన్నారని గుర్తుచేశారు. మూడు, నాలుగు నెలల్లో అధికారంలోకి వస్తారు కదా, ఆరోజు పదవులు తేల్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయత 2004లోనే పోయిందన్నారు. రాష్ట్రం ఇస్తామని చెప్పి మోసం చేశారు కనుక ఆరోజే వీళ్ల అడ్రస్ గల్లంతయింది.అందుకే ప్రజలు వీళ్లను తోమి తోమి పక్కన కూర్చోబెట్టారు. ఎందుకంటే ఎన్నో వందల ప్రాణాలు పోయాయి అందుకు ఆ పార్టీనే కారణమని ఆరోపించారు. వీళ్ల మరోసారి ప్రజల విశ్వసనీయత పొందే అవకాశమే లేదంటూ కాంగ్రెస్ నేతలపై వ్యాఖ్యలు చేశారు.

# కదం తొక్కిన కార్మికులు




(మొదటిపేజీ తరువాయి)

గవర్నర్ తమిళిసై కార్మిక నేతలను యర్చకు ఆహ్వానించారు. బిల్లు వల్ల కార్మికులకు లాభం చేకూరాలని ఆకాంక్షను వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్మిక నేతలతో మాట్లాడారు. బిల్లుపై కొన్ని అభ్యంతరాలను ప్రభుత్వం నుంచి వివరన కోరారని, అవి రాగానే వెంటనే పంపుతానని వారికి హామీ ఇచ్చారు. కార్మికుల పక్షాన ఎప్పుడూ ఉంటానని అన్నారు. అయితే గవర్నర్ సందేహాలను ప్రభుత్వం తీర్చిందని అంటున్నారు. మొత్తంగా రాజ్‌భవ్ వద్ద ఉదయం నుంచి హైడ్రామా నెలకొంది. చలో రాజ్‌భవన్ పిలుపుతో భారీగా పోలీసులు మొహరించారు. గవర్నర్ సమాధానం తో కార్మిక సంగాల నేతలు సృంతప్తి చెందారు. త్వరా బిల్లు చేరేలా చూడాలన్నారు. అంతకు ముందు చలో రాజ్‌భవన్ పిలుపుతో పెద్ద సంఖ్యలో ఆర్టీసీ కార్మకులు రాజ్‌భవన్ వద్ద ధర్నాకు దిగారు. ముందుగా నెక్లెస్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్దకు ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు భారీగా చేరుకున్నారు. హైదరాబాద్‌తోపాటు జిల్లాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో పెద్దఎత్తున తరలివచ్చారు. 11 గంటలకు రాజ్‌భవన్‌కు ర్యాలీగా వెళ్ళారు. ఆర్టీసీ బిల్లును వెంటనే ఆమోదించాలని కార్మికులు డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. గవర్నర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ప్రభుత్వం బిల్లును రూపొందించింది. బిల్లును ఆమోదం కోసం గవర్నర్ తమిళసైకి పంపించింది. అయితే వివిధ కారణాలతో గవర్నర్ తమిళిసై బిల్లును తొక్కిపెట్టారు. దీంతో ఆర్టీసీ కార్మికులు జంగ్ సైరన్ మోగించారు. గవర్నర్ వైఖరికి నిరసనగా ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు బస్సులను నిలిపివేశారు. డిపోల ముందు ధర్నాలు నిర్వహించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రెండు గంటలపాటు బస్సు సర్వీసులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం బిల్లును గవర్నర్ తమిళిసై అడ్డుకోవడంతో ఆర్టీసీ కార్మికులు కదంతొక్కారు. ఉదయం రెండు గంటలపాటు బస్సులు బంద్‌చేసి డిపోల ముందు నిరసన తెలిపిన కార్మికులు, ఉద్యోగులు.. రాజ్‌భవన్ ముట్టడికి బయల్దేరారు. తెలంగాణ మజ్దూర్ యూనియన్ పిలుపుమేరకు నల్లబ్యాడ్జీలు, ప్లకార్డులతో ర్యాలీగా గవర్నర్ అధికార నివాసానికి చేరుకున్నారు. రాజ్‌భవన్ గేటు ముందు కూర్చుని నిరసన తెలిపారు. గవర్నర్ తమిళిసైకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేసారు. వెంటనే బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేసారు. కాగా, ఆర్టీసీ బిల్లును వెంటనే గవర్నర్ వెంటనే ఆమోదించాలని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. బిల్లును కేబినెట్ ఆమోదించిందని, సభలో ప్రవేశపెట్టేందుకు గవర్నర్ చర్యలు చేపట్టాలన్నారు.

### ఎమ్మెల్యేలు ఆర్టీసీ ఉద్యోగులను బెదిరించి.. సమ్మె చేయించారు : తమిళిసై

తెలంగాణ గవర్నర్ తమిళిసై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల ఎలాంటి సమ్మెకు పిలుపు ఇవ్వలేదని, కొందరు ఎమ్మెల్యేలు వారిని బెదిరించి రాజ్‌భవన్ ముట్టడి చేపట్టేలా ఒత్తిడి తీసుకువచ్చారని ఆమె ట్వీట్ చేశారు. ఇది పూర్తిగా ప్రభుత్వ ప్రాయోజిత, బలవంతపు సమ్మె అని తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. ప్రజలకు అసౌకర్యం కలిగించడానికి ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారని గవర్నర్ తెలిపారు.

అయితే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ రూపొందించిన బిల్లులో అభ్యంతరాలు ఉన్నాయంటూ గవర్నర్ తమిళిసై బిల్లును అడ్డుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గవర్నర్ లేవనెత్తిన అభ్యంతరాలపై ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఈమేరకు కాపీని రాజ్‌భవన్‌కు పంపించింది. ఆర్టీసీ కార్మికులకు కార్పొరేషన్ కంటే మెరుగైన జీతాలు ఉంటాయని ప్రభుత్వం అందులో పేర్కొన్నది. విలీనమైన తర్వాత రూపొందించే గైడ్‌లైన్స్‌లో అన్ని అంశాలు ఉంటాయని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ వాటా, 9వ షెడ్యూల్ సమస్యలను ఆంధ్రప్రదేశ్ తీరుగానే పరిష్కరిస్తామని వెల్లడించింది. తెలంగాణలోని ఆర్టీసీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బిల్లు రూపొందించింది. ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆర్టీసీ విలీనం బిల్లు పాస్ చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది. కానీ ఆర్టీసీ విలీనం బిల్లుకు రాజ్‌భవన్ మోకాలడ్డుతోంది. సాంకేతికంగా మనీ బిల్లు కావడంతో గవర్నర్ కాన్సెంట్ కోసం రాష్ట్ర సర్కార్ పంపింది. అయితే బిల్లుపై గవర్నర్ పలు అభ్యంతరాలను వెలిబుచ్చారు. బిల్లు ఆమోదానికి తనకు కొంత సమయం కావాలని చెప్పారు. దీంతో సభలో ఆర్టీసీ బిల్లును ప్రవేశపెట్టడానికి అడ్డంకిగామారింది. ఈ నేపథ్యంలో గవర్నర్ వ్యవహారశైలికి నిరసనగా ఆర్టీసీ కార్మికులు జంగ్‌సైరన్ పూరించారు. శనివారం ఉదయం 2 గంటలపాటు బస్సులను నిలిపివేశారు. డిపోల ముందు ధర్నా నిర్వహించారు. గవర్నర్ బంగ్లాను ముట్టడించిన ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది.. రాజ్‌భవన్ ముందు బైఠాయించారు. దీంతో రాజ్‌భవన్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో గవర్నర్ లేవనెత్తిన అభ్యంతరలకు ప్రభుత్వం వివరణ ఇచ్చింది.

# నేను నా కుటుంబం అంటే కుదరదు

### రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తుంది
### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 5 (మనం న్యూస్): రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తుందన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. శనివారం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని, కేసీఆర్ కుటుంబం బంగారు కుటుంబంగా మారిందని మండిపడ్డారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వము బురద జల్లుతోందని, మరోసారి అధికారంలోకి వస్తే తెలంగాణ అధోగతి పాలు అవుతుందన్నారు. ఇది నిజాం రాజ్యాంగం కాదు నేను నా కుటుంబం అంటే కుదరదని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కుటుంబ పార్టీలకు పాతర వేసే రోజు ఎంతో దూరం లేదని, కుటుంబ పార్టీలది స్వార్థ రాజకీయ దేశాన్ని దోచుకోవడమన్నారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం డీఎన్ఏ ఒకటే అని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కి దగ్గర సంబంధం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కేసీఆర్ మంత్రిగా పని చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ నుండి గెలిచిన ఎమ్మెల్యేలు కేసీఆర్‌తో సంసారం చేస్తున్నారని, కల్వకుంట్ల కుటుంబంతో కాపురం చేస్తున్నారంటూ ఆయన విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా.. 'బీఆర్ఎస్ పార్టీ కేర్ ఆఫ్ అడ్రస్ సోనియా గాంధీ ఆఫీస్. కాంగ్రెస్‌కు ఓటు వేసిన బీఆర్ఎస్‌కి వేసినట్టే బీఆర్ఎస్‌కి వేసిన ఎంఐఎంకి వేసినట్టే. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమే. ప్రజలకి హామీ ఇచ్చి దగా చేస్తోంది, వెన్నుపోటు పొడుస్తుంది. కేంద్రాన్ని విమర్శించే నైతిక హక్కు ఈ కుటుంబ పార్టీకి లేదు.. కేసీఆర్ ఫ్యామిలీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి.. ఈ రాష్ట్రం లో కాషాయ జెండా ఎగుర వేస్తాం. ఆగస్ట్ 15న ప్రతి ఇంటి మీద జాతీయ జండా ఎగురాలి. ప్రతి ఇంటి నుండి మట్టిని స్వీకరించి ఢిల్లీ కర్తవ్య పథ్ లో నిర్మించే స్మారక స్థూపం కోసం పంపిద్దాము. ప్రతి గ్రామం నుండి బీజేపీలో చేరాలని స్వాగతం పలుకుతున్నాము. టీడీపీ, కాంగ్రెస్, కమ్యూనిస్టలను బీజేపీలో చేరాలని ఆహ్వానిస్తున్నాం.' అని ఆయన అన్నారు.

## బంధుల పేరుతో కేసీఆర్ డ్రామాలు

(మొదటిపేజీ తరువాయి)

పంచాయతీ సిబ్బంది ధర్నాకు ఎంపీ కోమటిరెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు కరోనా సమయంలో ఎంతో పోరాడారని కార్మికులు ధర్నా చేయబట్టి నెల రోజులు దాటుతున్నా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. కనీస వేతనం అమలు చేయాలని కోర్టులు చెప్పినా కేసీఆర్ పట్టించుకోవడం లేదన్నారు. గతంలో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో కలిపేది లేదన్న కేసీఆర్ ఇప్పుడు విలీనం చేశారన్నారు. ఇంకో మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని.. పంచాయతీ కార్మికుల జీతం పెంచుతామని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.

## బీఆర్ఎస్ అంటే భూములమ్మే రాష్ట్ర సమితి

హైదరాబాద్, ఆగస్టు 5 (మనం న్యూస్): మంత్రి కేటీఆర్‌పై వైఎస్ ఆర్టీపీ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. 'ప్రభుత్వ భూముల వేలం పాటను ఆపివేయాలి. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని మానుకోవాలి' అంటూ గతంలో కేటీఆర్ ప్లకార్డును ప్రదర్శించిన ఫోటోను ఆమె ట్వీట్ చేస్తూ చెప్పేవి శ్రీరంగనీతులు.. చేసేవి పనికి మాలిన పనులు అంటూ విమర్శలు గుప్పించారు. భూములు అమ్మొద్దని ఉద్యమంలో చెప్పిన ఊకదంపుడు మాటలకు.. స్వరాష్ట్రంలో సర్కారీ భూములపై చేస్తున్న దందాకు పొంతనే లేదన్నాంఽ. రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రభుత్వ పని కాకుంటే మీ 9 ఏళ్ల పాలనలో 38 వేల ఎకరాలు ఎందుకు అమ్మినట్లు అని ప్రశ్నించారు. భూములకు వెతికి మరీ ఫర్‌సేల్ బోర్డులు ఎందుకు పెడుతున్నట్లు? మరో 50వేల ఎకరాలు అమ్మేందుకు ఎందుకు కసరత్తు చేస్తున్నట్లు? అని షర్మిల ప్రశ్నించారు. అప్పులు కమీషన్ల కింద..రాష్ట్ర ఆమ్దానీ విలాసాల కింద ఖర్చు పెడుతున్న రాబందులకు, భూములు అమ్మకపోతే పొద్దు గడవదని షర్మిల ఆరోపించారు. అందుకే బీఆర్ఎస్ అంటే భూములమ్మే రాష్ట్ర సమితి.. సర్కారీ భూములు మింగేసే భూ భకాసుర రాష్ట్ర సమితి అని విమర్శించారు. భవిష్యత్ అవసరాలకు భూములు లేకుండా కొల్లగొట్టే బందిపోట్లకు బుద్ధి చెప్పకపోతే రేపు రాష్ట్రాన్ని సైతం వేలం వెయ్యక మానరని షర్మిల తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంది

హైదరాబాద్, ఆగస్టు 5 (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ జరిగిన తీరు చూస్తుంటే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని అనిపిస్తోందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 60 రోజులు జరగాల్సిన సభ 10 రోజులకు పడిపోయిందన్నారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన సమస్యలపై మంత్రి కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల వ్యంగంగా మాట్లాడటం చూస్తుంటే.. సభకు ఎందుకు వస్తున్నామా..? అని పిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు వ్యంగంగా మాట్లాడడం తప్ప సమస్యలకు పరిష్కరం చూపించలేరా అని ప్రశ్నించారు. హైదరాబాద్లో వర్షం వస్తే మునిగిపోతుంది అని చెప్పామని.. దానిని కూడా బీఆర్ఎస్ నేతలు తప్పన్నట్లుగా మాట్లాడుతున్నారని చెప్పారు. ఓఆర్ఆర్ అతితక్కువ ధరలకు ఎందుకు కట్టబెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాల సమస్యలు అంటే మంత్రి కేటీఆర్‌కు అంత చిన్న చూపు ఎందుకని నిలదీశారు. సభ నడిపే విధానం ఇది కాదని.. అసెంబ్లీ స్పీకర్‌ని రేపు కలుస్తామని చెప్పారు. సభను ఇలా వదిలేస్తే.. ప్రజాస్వామ్యం ఎటు పోతుందోనని భయమేస్తోందన్నారు. తాము ఆవేదనతో మాట్లాడుతున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండేది రెండు నెలలేనని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా.. మీ తప్పులు బయట పెడతామని హెచ్చరించారు. టిఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని తాము అడిగితే తలకాయ ఉన్నోడు ఆ పని చేయడని కేసీఆర్ అన్నారు. ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడ్డాయని ఈ ప్రకటన చేశారని చెప్పారు. పెండింగ్‌లో పడేట్టు చేసి.. తప్పించుకునే పనిలో కేసీఆర్ కుంటిసాకులు వెతుకుతున్నారని భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు.

## మణిపూర్‌లో ఆగని హింస..


ఇంఫాల్, ఆగస్టు 5 : జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతోన్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో హింసాత్మక ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా బిష్ణుపుర్ జిల్లాలో దుండగులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో శుక్రవారం అర్ధరాత్రి నుంచి మళ్లీ హింస చెలరేగింది. మృతిచెందిన వారు క్వాక్టా ప్రాంతంలోని మైతేయి వర్గానికి చెందిన వారని తెలుస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి వీరు తమ ఇళ్లకు కాపాలా కాస్తుండగా గుర్తుతెలియని దుండ గులు వీరిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తండ్రీకుమారుడితో పాటు మరో వ్యక్తి మరణించారు. నిందితులను మిలిటెంట్లుగా అనుమానిస్తున్నారు. కేంద్ర భద్రతా దళాల బఫర్జో న్ను దాటుకుని దుండగులు గ్రామంలోకి చొరబడి కాల్పులు జరపడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో క్వాక్టాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. ఈ ఘటన జరిగిన కాసేపటికే ఈ ప్రాంతంలో కుకీ వర్గానికి చెందిన ఇళ్లకు ఆందోళనకారులు నిప్పంటించారు. వెంటనే రంగంలోకి దిగిన భద్రతా సిబ్బంది వారిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో భీకర కాల్పులు చోటు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. క్వాక్టా ప్రాంతంలో భద్రతా బలగాలు, ఆందోళనకారుల మధ్య కాల్పులు కొనసాగుతు న్నాయని అధికారిక వర్గాల సమాచారం. ఈ కాల్పుల్లో మణిపుర్ కమాండో ఒకరు గాయపడినట్లు తెలుస్తోంది. దీంతో ఆయనను ఆసుపత్రికి తరలించారు. అటు పారామిలిటరీ బలగాలు భారీగా మోహరించాయి. ప్రస్తుతం బిష్ణుపుర్లో పరిస్థితులు క్లిష్టంగానే ఉన్నాయని అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదే బిష్ణుపుర్ గురువారం రాత్రి అల్లరిమూకలు రెచ్చిపోయి ఆయుధాలను లూటీ చేసిన విషయం తెలిసిందే. నారన్సీనా ప్రాంతంలో రెండో బారత రిజర్వు బెటాలియన్ (ఐఆర్బీ) ప్రధాన కార్యాలయంలోని పోలీసు ఆయుధాగారంపై దాడి చేసి భారీగా ఆయుధ సామగ్రిని ఎత్తుకెళ్లారు. అంతకుముందు రెండు రోజుల క్రితం భద్రతాబలగాలు, ఆందోళనకారుల మధ్య ఘర్షణలు చోటుచేసుకుని 17 మంది గాయపడ్డారు.

### చార్మినార్‌కు మల్టీకలర్ లైటింగ్.. ప్రారంభించిన కిషన్ రెడ్డి



హైదరాబాద్: భాగ్యనగరం పేరు చెప్పగానే గుర్తొచ్చేది చార్మినార్. ప్రముఖ పర్యాటక ప్రదేశమైన ఈ పురాతన కట్టడానికి నిత్యం వేలాది మంది సందర్శకులు తరలివస్తుంటారు. రాత్రి సమయాల్లో చార్మినార్ మరింత సుందరంగా కనిపించేందుకు కేంద్ర పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా చార్మినార్‌కు మల్టీకలర్ లైటింగ్ ఏర్పాట్లను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక భాగ్యలక్ష్మి అమ్మవారిని కేంద్ర మంత్రి దర్శించుకున్నారు.

# స్వచ్ఛ పరుగు



- తొలిసారిగా సిద్దిపేటలో హాఫ్ మారథాన్ ఫస్ట్ ఎడిషన్
- ఆరోగ్య సిద్దిపేటే లక్ష్యంగా హాఫ్ మారథాన్
- పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు
- ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేసిన సిపి
- మారథాన్‌లో పాల్గొనే రన్నర్స్‌కు మంత్రి శుభాకాంక్షలు




సిద్దిపేట, ఆగస్టు 05, మనం న్యూస్ ప్రతినిధి : సిద్దిపేట రాష్ట్రానికే ఒక బ్రాండ్. అది ఏ కార్యక్రమమైనా ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల చొరవ, మంత్రి హరీష్‌రావు పట్టుదలతో ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తుంది. స్వచ్ఛ, పచ్చదనం, ఆరోగ్య సిద్దిపేట లక్ష్యంగా జిల్లా వడివడిగా అడుగులు వేస్తుంది. ఆరోగ్య సిద్దిపేట లక్ష్యంగా పోలీస్ శాఖ,సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు హాఫ్ మారథాన్ పండుగలా జరగనుంది. తొలిసారిగా సిద్దిపేట జిల్లాలో నిర్వహించనున్న హాఫ్ మారథాన్‌కు మంచి స్పందన లభించింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి కాంచిట్ చౌరస్తా, విక్టరీ టాకీస్ చౌరస్తా, పాత బస్టాండ్ చౌరస్తా, నర్సాపూర్ చౌరస్తా, వేములవాడ కమాన్ చౌరస్తా, ఎల్లమ్మ టెంపుల్ చౌరస్తా, లింగారెడ్డిపల్లి గ్రామం, మెట్టుబండలపల్లి చౌరస్తా, రంనాయక సాగర్ వరకు ఈ మారథాన్ సాగనుంది. ఇప్పటికే మంత్రి హరీష్‌రావుతోపాటు జిల్లాలోని ప్రముఖులు ఈ మారథాన్‌లో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి వ్యాయామం, యోగ, నడక ఎంతో మేలని పలుమార్లు ప్రస్తావించిన మంత్రి హరీష్‌రావు హాఫ్ మారథాన్ కార్యక్రమంతో ప్రజలకు మరింత ఆరోగ్యాన్ని అందివ్వనున్నారన్నారు. దైనందిన జీవితంలో నడక ఒక అలవాటు కావాలని, నడకతోని ఎలాంటి అనారోగ్యాలు లేకుండా సంపూర్ణ ఆరోగ్యవంతులవుతామని ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ హాఫ్ మారథాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అభివృద్ధి చెందిన పట్టణాలలో కొనసాగే ఈ హాఫ్ మారథాన్ కార్యక్రమం సిద్దిపేట జిల్లాలో ప్రారంభించడంతో రాష్ట్రంలోని జిల్లాలన్నీ సిద్దిపేట వైపే చూస్తున్నాయి. ప్రతి అడుగు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నడుస్తున్న సిద్దిపేట నియోజకవర్గంలో హాఫ్ మారథాన్ ఒక మంచి వేదిక కానుంది. 5కె, 10కె, 21కె పరుగు పందెంలో చిన్నాపెద్ద అనే తేడా లేకుండా ఎవ్వరైనా రిజిస్ట్రేషన్ చేసుకోవాలనే అవకాశం కల్పించారు. హాఫ్ మారథాన్‌కు మొదటి బహుమతిగా రూ. 50 వేలు, రెండవ బహుమతిగా రూ.25 వేలు, మూడవ బహుమతిగా రూ.10 వేలు, 10కె విభాగంలో మొదటి బహుమతి రూ.25 వేలు, రెండవ బహుమతి రూ.15 వేలు, మూడవ బహుమతి, రూ.10 వేలు, 5కె విభాగంలో మొదటి బహుమతి రూ.15 వేలు, రెండవ బహుమతి రూ.10 వేలు, 3వ బహుమతి రూ.5 వేలుగా ప్రకటించారు. మగవారికి, ఆడవారికి బహుమతులను వేరువేరుగా అందివ్వనున్నారు. విదేశీ వ్యక్తులకు ఎలాంటి బహుమతులు ఉండవని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరికీ ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో టీ షర్టులను, రన్నింగ్ కిట్‌లను సిపి శ్వేత అందజేశారు.

### - బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీకాంత్

ఎన్నో హాఫ్ మారథాన్‌లో పాల్గొన్న సిద్దిపేట జిల్లావాసి తాడూరి శ్రీకాంత్ నేడు జరిగే హాఫ్ మారథాన్‌కు హైదరాబాద్ నుండి సిద్దిపేటకు 100కె రన్ చేస్తూ స్ఫూర్తిని అందివ్వను న్నారు. హాఫ్ మారథాన్‌లో పాల్గొనడానికి, ఉత్సాహాన్ని నింపడానికి శ్రీకాంత్ చేస్తున్న సాహసాన్ని మెచ్చుకొని మంత్రి హరీష్‌రావు హాఫ్ మారథాన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించారు.

### - ఆదర్శం నింపిన సైక్లిస్ట్

సిద్దిపేటలో జరుగుతున్న హాఫ్ మారథాన్‌కు హైదరాబాద్ నేచర్‌క్యూర్ ఆసుపత్రిలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. పి. నాగలక్ష్మి హైదరాబాద్ నుండి రంగనాయక సాగర్ ప్రాజెక్టు వరకు 100కె సైక్లింగ్ చేస్తూ శనివారం సిద్దిపేటకు చేరుకున్నారు. ఆరోగ్యంగా ఉంటే ఆనందంగా జీవించవచ్చని, ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. యువతీ యువకులను పోరత్సాహించడానికి తనవంతు కృషిగా హాఫ్‌మారథాన్‌కు సంఘీభావం తెలపడానికి సిద్ది పేటకు రావడం జరిగిందన్నారు. హాఫ్‌మారథాన్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. రోజుకు 2 గంటల వ్యాయామం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రకృతి ప్రసాదించిన ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు. హైదరాబాద్‌లో రూ.10 కోట్లతో నేచర్ క్యూర్ ఆసుపత్రి ఆధునీకరించడం జరిగిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ప్రజల ఆరోగ్యమే రక్షణగా సిద్దిపేట హాఫ్ మారథాన్ ఫస్ట్ ఎడిషన్ నేడు జరగనుందని సిపి శ్వేత తెలిపారు. నెల రోజుల నుండి హాఫ్ మరథాన్ని సన్నాహక కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణ ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. హాఫ్ మారథాన్‌లో పాల్గొనే వారందరూ ఉదయం 5 గంటలకు డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో హాజరు కావాలని తెలిపారు. హరిత, స్వచ్ఛ సిద్దిపేట కార్యక్రమాన్ని మరో అడుగు ముందుకు తీసువెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రన్‌లో పాల్గొనే వారు బిబ్ నెంబర్ చూసుకోవాలని తెలిపారు. బిబ్ టైమింగ్ చిప్ చినిగిపోకుండా, పడిపోకుండా జాగ్రత్తగా రన్ పూర్తయ్యేంత వరకు చూసుకోవాల్సిన బాధ్యత రన్నర్‌దే అన్నారు. ఎవరికి కేటాయించిన రూట్‌లో వారు మాత్రమే రన్ చేయాలన్నారు. పెంపుడు కుక్కలతో రన్‌లో పాల్గొనవద్దని సూచించారు. ఉదయం 6:15 లోపు వచ్చిన రన్నర్స్‌కు మాత్రమే రన్‌కు అనుమతించబడుతుందన్నారు. 6:15 గంటల తర్వాత వచ్చిన వారికి అనుమతి ఇవ్వబడదన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణగా ఈ హాఫ్ మారథాన్‌లో పాల్గొనాలని సూచించారు.

### - శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



సిద్దిపేటలో తొలిసారిగా జరగనున్న హాఫ్ మారథాన్ ఫస్ట్ ఎడిషన్‌లో పాల్గొనే వారందరికీ మంత్రి హరీష్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యంగా ఉండడానికి ప్రతి రోజు ఒక గంట సమయాన్ని నడకకు కేటాయిస్తే ఆరోగ్య సిద్దిపేటగా మారుతుందన్నారు. ప్రజల సహకారంతో మరిన్ని కార్యక్రమాలతో సిద్దిపేటను రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. పట్టణాన్ని ప్లాస్టిక్ ఫ్రీ పట్టణంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

### -ట్రాఫిక్ ఆంక్షలు

హాఫ్ మారథాన్ కోసం పట్టణంలో ఆదివారం ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉదయం 5 గంటల నుండి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. రంగీలా దాబా చౌరస్తా నుండి సిద్దిపేట పట్టణానికి వచ్చే వాహనాలు రాజీవ్ రహదారి హైదరాబాద్ రోడ్డు వైపు వెళ్లాలని, సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ అంబేద్కర్ చౌరస్తా నుండి టౌన్‌లోకి వచ్చే వాహనాలు ఎన్సాన్‌పల్లి బైపాస్ మీదుగా వెళ్లాలి. సిరిసిల్ల నుండి వచ్చే వాహనాలు సిద్దిపేట పెద్దమ్మ దేవాలయం పక్కన ఉన్న బైపాస్ రోడ్డు నుండి వెళ్లాలి. రోడ్డుకు కుడి వైపు రన్నర్స్ రన్ చేయడం జరుగుతుంది. ప్రతి చౌరస్తా వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది. రంగనాయక సాగర్ పైకి ఉదయం 5 గంటల నుండి 11 గంటల వరకు ఇతరులకు అనుమతి లేదు.

### నడక ఎంతో మేలు



ప్రతి రోజు ఒక గంట సేపు నడవడం, పరుగెత్తడం ద్వారా ఆరోగ్యంగా ఉంటాం. సిద్దిపేటలో తొలిసారి హాఫ్ మారథాన్ నిర్వహించుకోవడం అభినందనీయం. యువత ప్రతి రోజు ఒక గంట సేపు వ్యాయామానికి కేటాయిస్తే భవిష్యత్తు ఆనందమయంగా ఉంటుంది. స్వచ్ఛ సిద్దిపేటకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

- నాయిని మధుసూదన్‌రెడ్డి

## రాహుల్‌గాంధీకి సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం



బెజ్జంకి, ఆగస్టు 05, మనం న్యూస్: భావిభారత ప్రధాని రాహుల్ గాంధీపై విధించిన అనర్హత వేటు, జైలుశిక్షపై స్టే విధిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బాణా సంచాలు కాల్చారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ జైలు శిక్షణపై సుప్రీం కోర్టు స్టే విధించడం హర్షనీయమన్నారు. ఈ తీర్పు విద్వేషంపై ప్రేమ సాధించిన విజయమని, ఈ తీర్పుతో న్యాయవ్యవస్థ మీద, ప్రజాస్వామ్య విలువల పిరక్షణ మీద దేశ ప్రజలకు మరింత విశ్వాసం పెరిగిందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, మండల అధికార ప్రతినిధి జనగాం శంకర్, నాయకులు బుర్ర తిరుపతి గౌడ్, శీలం నర్సయ్య, కొరివి లక్ష్మణ రాజు, మహేందర్, కొమ్ము కోటయ్య, బుర్ర అంజయ్య, పిట్టల అరుణ్, కొరివి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అనర్హత వేటుపై సత్యమే గెలిచింది

- వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



హసన్‌పర్తి, ఆగస్టు 05, మనం న్యూస్ : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ అనర్హత వేటుపై సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించడంతో బిజెపి చేసిన అసత్య ప్రచారంతో సత్యమే గెలిచిందని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాహుల్ గాంధీపై బిజెపి మొదటి నుండి అసత్య ప్రచారాన్ని నిర్వహిస్తూ ఆయన చేయనటువంటి ప్రసంగాన్ని చేసినట్లుగా చూపించి ఆగమేఘాలమీద కోర్టుల ద్వారా జైలు శిక్షలు వేయిస్తూ కోర్టులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని పార్లమెంట్ సెక్రటరీకి అందించి పార్లమెంటు సభ్యత్వాన్ని కూడా రద్దు చేయించడం బిజెపి ప్రభుత్వానికి చెల్లిందని ప్రశ్నించారు. ప్రధానమంత్రి మోడీ పార్లమెంట్లో ప్రశ్నించే వాళ్ళు ఉండకూడదని ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయించారని తెలిపారు. దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు రాహుల్ గాంధీ అనర్హత వేటుపై స్టే ఇవ్వడం అన్యాయంపై న్యాయమే గెలిచిందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బానసంచాలు పేల్చి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ మేయర్ ఎంబాడి రవీందర్, ఎస్సీ సెల్ పిసిసి ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య (వర్ధన్నపేట నియోజక వర్గం) కాంగ్రెస్ పార్టీ నాయకులు కరాటే ప్రభాకర్, భూపాల్ రెడ్డి, జన్ను రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు చేపట్టిన సిపి



వరంగల్, ఆగస్టు 05, మ నం న్యూస్ : ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు చేపట్టే వాహన తనిఖీల తీరును వరంగల్ పోలీ స్ కమిషనర్ ఏవి రంగనాథ్ గత రాత్రి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మట్టెవాడ పోలీస్ స్టేషన్ వద్ద స్థానిక పోలీసులు చెపట్టిన వాహన తనిఖీ వేళ పోలీస్ కమిషనర్ స్వయంగా వాహన తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా వాహన రిజిస్ట్రేషన్ నంబర్, చాసెస్ నంబర్ ఆధారంగా తెలంగాణ పోలీస్ యాప్ వినియో గించుకొని వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వాహన తనిఖీ సమయాల్లో కేవలం ట్రాఫిక్ చాలాన్లపై కాకుండా పోలీస్ తనిఖీలు మరింత లోతుగా నిర్వహించాల్సి ఉంటుందని, తద్వారా చోరీ గురైన వాహనాలను గుర్తించడం చాలా సులభమవుతుందని సిపి తెలిపారు.

### ఆటో కన్సల్టెన్సీ తనిఖీ చేసిన సిపి ..

హనుకొండలోని అలంకార్ టాకీస్ జంక్షన్ లోని ఆటో కన్సల్టెన్సీని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఆకస్మిక తనిఖీ చేశారు. కన్సల్టెన్సీలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాలకు సంబంధించిన పత్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ముఖ్యంగా సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు, విక్రయాల సమయాల్లో ఆటో కన్సల్టెన్సీ యాజమాన్యం ఏ విధమైన జాగ్రత్తలు తీసుకుంటారు అనే దానిపై పోలీస్ కమిషనర్ కన్సల్టెన్సీ యజమానిని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో వరంగల్ ట్రాఫిక్ ఏసిపిలు బోనాల కిషన్, భోగరాజు, మాట్టెవాడ, హనుమకొండ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, కరుణాకర్, హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి, వరంగల్ ట్రాఫిక్ ఎస్ఐ శ్రావణ్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పాఠశాల మరమ్మతుకు విరాళం

నర్మెట్ట, ఆగస్టు 05, మనం న్యూస్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మండలంలోని అమ్మాపురం ఉన్నత పాఠశాల తరగతి గదుల పైకప్పులు కూలిపోయింది పూర్వ విద్యార్థుల ద్వారా విషయం తెలుసుకున్న ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్ శనివారం పాఠశాలను సందర్శించి రూపాయలు ఐదువేలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తుందని రానున్న రోజుల్లో పేద మధ్యతరగతి వారికి విద్య అందకుండా పోతుందని అన్నారు. ఉపాధి ఉద్యోగాలు కరువై యువత రోడ్డు పాలవుతున్నారని ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం వినోద్, కంటి వినోద్, కరుణాకర్, రాజు, బన్నీ, అజయ్, జీవన్, ప్రేమ్, హరి, జాన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# రైతుబాంధవుడు సీఎం కేసీఆర్

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి



బెజ్జంకి, ఆగస్టు 05, మనం న్యూస్: నిత్యం రైతుల శ్రేయస్సు కోసం పాటుపడుతూ ఏకకాలంలో రైతు రుణమాఫీ చేస్తున్న సీఎం కేసీఆర్ రైతుబాంధవుడని బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి అన్నారు. రైతులకు రైతు రుణమాఫీ పట్ల శుక్రవారం రోజున సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాకాల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎంపిపి లింగాల నిర్మల లక్ష్మణ జెడ్పిటిసి కనగండ్ల కవిత తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గర్వించేలా అన్నదాతలకు సీఎం కేసీఆర్ తీపి కబురు అందించార న్నారు. రైతు రుణమాఫీని నెలన్నర రోజుల్లో సంపూర్ణంగా అమలు చేయనున్నారని, ఇందుకు 19 వేల కోట్లు రుణాలు మాఫీ చేస్తున్నట్లు తెలిపారు. రైతు రుణమాఫీపై సీఎం కేసీఆర్ ప్రకటన పట్ల రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మణ్ కచ్చు చంద్రకళ, రాజయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు ఆయా సంఘాల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

### విద్యార్థి సంఘాలు, మీడియాను అనుమతించొద్దన్న

# సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలి

- ఏఐపిఎస్‌యు జిల్లా కన్వీనర్ ఒగ్గు రమేష్

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 05, మనం న్యూస్: ప్రభుత్వ విద్యా సంస్థల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియాను అనుమతించరాదని తీసుకువచ్చిన సర్క్యులర్‌ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిల భారత ప్రగతిశాల విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ ఒగ్గు రమేష్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉద్యమాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విద్యార్థి సంఘాలపై స్కూల్ ఆఫ్ డైరెక్టర్ నిషేధం విధించడం సిగ్గుచేటన్నారు. డైరెక్టర్ దేవసేనకు ప్రభుత్వ విద్యా సంస్థలపై చిత్తశుద్ధి ఉంటే శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా మెజార్టీ పాఠశాలల్లో విద్యార్థులకు ఇంకా పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్‌లు అందని పరిస్థితి ఉందని గుర్తు చేశారు. బాత్‌రూమ్‌లు, టాయిలెట్లు సరిగా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున స్కూల్ ఆఫ్ డైరెక్టర్ వెంటనే తమ సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ఏఐపిఎస్‌యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

## తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 05, మనం న్యూస్: నవజాత శిశువులకు తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సిడిపిఓ రమాదేవి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామ పంచాయతీ పరిధిలో గల గాంధీనగర్ అంగన్‌వాడి కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. కొంతమంది తల్లులు పిల్లలకు డబ్బా పాలు పట్టిస్తున్నారని, అవి శిశువుకు ఏమాత్రం శ్రేయస్కరం కాదని, కేవలం తల్లిపాలలోమాత్రమే రోగనిరోధక శక్తిని పెంచి సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగించే లక్షణాలుంటాయన్నారు. గర్భవతులు, బాలింతలు తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తన్నీరు రేణుక శ్రీనివాస్, ఎంపిటిసి మమత యాదగిరి, సిద్దిపేట పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ వార్డు సభ్యులు సృజన సంపత్ యాదవ్ , అంగన్‌వాడి టీచర్‌లు విజయ, లత, సరోజన, లావణ్య, హెల్పర్ పూజ పాల్గొన్నారు.

## పెనుగోలులో వైద్య శిబిరం



వాజేడు, ఆగస్టు 05, మనం న్యూస్ : వాజేడు మండల పరిధిలో సుమారు 30 కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో నివసిస్తున్న పెనుగోలు గ్రామంలో శనివారం మొదటి దశ దోమల మందు పిచికారి, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం కొరకు శుక్రవారం కాలినడకన బయలుదేరిన హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు ఆ రాత్రి పెనుగోలులో బస చేసి శనివారం ఉదయం దోమల మందు పిచికారి నిర్వహించారు. అనంతరం అక్కడ నివసిస్తున్న ప్రజల రక్త నమూనాలు సేకరించి తగిన మందులను పంపిణీ చేశారు. ప్రజా శ్రేయస్సు కొరకు కాలినడకన గుట్టలెక్కి సేవ చేసిన హెల్త్ అసిస్టెంట్ ను వాజేడు పిహెచ్‌సీ వైద్యులు అభినందించారు.

## తల్లిపాలే బిడ్డకు ఎంతో శ్రేయస్కరం



కాటారం, ఆగస్టు 05, మనం న్యూస్ : కాటారం మండలంలోని గంగారం గ్రామంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడీ సూపర్వైజర్ వీణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిది నెలల గర్భవతులను, రెండు సంవత్సరాలలోపు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. బిడ్డ పుట్టిన మొదటి గంట లోపే తల్లి పాలు ఇవ్వడం ఎంతో శ్రేయస్కరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ సిహెచ్ సులోచన, ఎస్ రమాదేవి, పుష్పలత, సునీత తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డిఓ



వాజేడు, ఆగస్టు 05, మనం న్యూస్ : భద్రాచలం నియోజక వర్గం పరిధిలోగల వాజేడు మండలం ఎన్నికల పోలింగ్ కేంద్రాలను భద్రాచలం ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె మాధవి శనివారం తనిఖీ నిర్వహించారు. మండలంలో గల 17 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలను దర్శించి అక్కడ పరిసరాలను పరిశీలించారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించుటకు పోలింగ్ కేంద్రాల వద్ద అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలని మండల రెవెన్యూ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండల తహసిల్దార్ ఎస్ శ్రీనివాస్, నాయబ్ తాసిల్దార్ బిఆర్ చంద్ర, గిర్దావర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సాటి మానవులుగా మానవత్వం చాటుకోవాలి

- మోరంచ గ్రామ ప్రజలకు అండగా నిలవాలి
- జయశంకర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణ బాబు హితవు



భూపాలపల్లి, ఆగస్టు 05, మనం ప్రతినిధి : కొద్ది రోజుల క్రితం వర్షాలు, వరద సష్టించిన విలయ తాండవానికి బలి అయినటువంటి మోరంచ గ్రామాన్ని కర్ణాటక రాష్ట్ర హైకోర్ట్ రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి వై భాస్కర్ రావు తో కలిసి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణ బాబు సందర్శించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మోరంచ గ్రామ పంచాయితీ ఆవరణంలో ప్రజలకు భరోసానివ్వడం కోసం న్యాయ అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వరదల్లో సర్వం కోల్పోయిన గ్రామ మహిళలకు కర్ణాటక రాష్ట్ర హైకోర్ట్ రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా చీరల పంపిణి చేశారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్ర హైకోర్ట్ రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి వై భాస్కర్ రావు మాట్లాడుతూ వరదల్లో మునిగిన మోరంచ గ్రామ ప్రజల దీన పరిస్థిని టీవీల్లో చూసి ప్రజలకు మనో ధైర్యాన్ని నింపడం కోసం సతీ సమేతంగా రావడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణ బాబు సతీ సమేతంగా హాజరయ్యి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అండగా నిలవడం కోసం యావత్తు న్యాయవ్యవస్థ ప్రజల వద్దకు రావడం జరిగింది అన్నారు. సమాజంలోని స్వచ్ఛంధ సంస్థలు, అన్ని వర్గాల ప్రజలు సాటి మనుషులుగా కదిలి వచ్చి మోరంచ గ్రామ ప్రజలకు అండగా నిలవాలని, మానవత్వం చాటుకోవాలని హితవు పలికారు. గ్రామ ప్రజలు పెద్ద విపత్తును ధైర్యంగా ఎదుర్కొన్నారని అవే ధైర్య సాహసాలను కొనసాగించి ముందుకు సాగాలని, జీవించాలని అన్నారు. జయశంకర్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ మోరంచ గ్రామ ప్రజలకు, జిల్లా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. తమ గ్రామాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని, వరదల్లో పంటలు కూడా పూర్తిగా కోల్పోయాము కాబట్టి బ్యాంకు రుణాలను అన్నిటిని మాఫీ చేయాలని, తమకు ప్రభుత్వ ఇండ్లను మంజూరి చేపించాలని ప్రజలు న్యాయమూర్తులకు విన్నపం చేశారు. వరదల్లో కుటుంబ సభ్యులను కోల్పోయి దుక్కరిల్లుతున్న వద్దులను జడ్జి ఓదార్చారు, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే జయరాం రెడ్డి, జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రాంచందర్ రావు, భూపాలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహా రెడ్డి, మోరంచ గ్రామ సర్పంచ్ లాకిడే కమల, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, కోర్ట్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్స్, పాత్రికేయులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అసెంబ్లీలో పలు అంశాలపై ప్రస్తావించిన ఎమ్మెల్యే చల్లా




వరంగల్, ఆగస్టు 05, మనం న్యూస్ : అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు మూడోరోజైన శనివారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అసెంబ్లీలో పలు అంశాలపై మాట్లాడారు. గ్రామాలలో వీఓఏలు ఎంతో కషి చేస్తున్నారు వారి గౌరవ వేతనం రూ.10000/- ఇవ్వాలని, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేసినట్లుగానే ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న రెగార్డులు, సెకండ్ ఏఎన్ఎమ్ లను పర్మినెంట్ చేయాలని ప్రస్తావించడం జరిగింది. అలాగే గ్రామాలలో ఆశా వర్కర్ల కషి ఎంతో ఉందని వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సంబంధిత మంత్రి వర్యులు ముఖ్యమంత్రి దష్టికి తప్పకుండా తీసుకెళ్ళి వారి సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు.

## రోహిణి హాస్పిటల్‌లో తల్లిపాల వారోత్సవం



హన్మకొండ, ఆగస్ట్ 05, మనం న్యూస్ : తల్లిపాల వారోత్సవాన్ని హనుమకొండ పట్టణంలోని రోహిణి హాస్పిటల్ లో శనివారం ఘనంగా జరిపారు. సీనియర్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఏపి ప్రెసిడెంట్ డాక్టర్ కె అశోక్ రెడ్డి, సెక్రటరీ డాక్టర్ కరుణాకర్ లు మాట్లాడుతూ తల్లి బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రిపాలను తాగించాలని, ఆరు నెలల వరకు తప్పనిసరిగా బిడ్డలకు తల్లిపాలు త్రాగించడం శ్రేష్ఠకరమని వారు తెలిపారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, దాని వలన భవిష్యత్తులో పిల్లల ఆరోగ్యం బాగుంటుందని వారు తెలిపారు. బిడ్డకు ప్రతి రెండు గంటలకు ఒకసారి పాలు ఇవ్వవలెనని, రాత్రి పూట కూడా బిడ్డకు పాలు పట్టాలని వారు తల్లులను కోరారు. అంతేకాకుండా తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లి ఆరోగ్యం బాగుంటుందని వారు తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వలన తల్లులకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండదని, తల్లులు ఎలాంటి సంకోచం లేకుండా బిడ్డలకు పాలు ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోహిణి హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ బోస్, కన్సల్టెన్సీ ఫిజీషియన్ డాక్టర్ కె కరుణాకర్, నర్సింగ్ సూపరింటెండెంట్ వి శ్వేత, ఫ్యాకల్టీ ఆఫ్ రోహిణి ఎడ్యుకేషన్ సొసైటీ మిసెస్ స్టెల్లా, శ్రీలేఖ, ఉషశ్రీ పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఎస్పీ నాయకులు



కాటారం, ఆగస్టు 05, మనం న్యూస్ : కాటారం నూతన తహసీల్దారుగా ఏ నాగరాజు బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో బిఎస్పీ నాయకులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో తహసీల్దార్ ను శనివారం ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఎస్పీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్, కాటారం మండల బిఎస్పీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్‌కు అడుగులు వేస్తే

- పోలీస్ సబ్ కంట్రోల్ రూమ్
- ట్రాఫిక్ పోలీసులను నియమించండి
- ఘన్పూర్ పట్టణ ప్రజల మొర...




స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 5, మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్, శివునిపల్లి, చాగల్లు గ్రామాలను కలుపుతూ స్టేషన్ ఘన్పూర్ ను మున్సిపాలిటీగా మార్చే ప్రయత్నంలో ఉన్న ప్రభుత్వం స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో పోలీస్ సబ్ కంట్రోల్ రూమును అదే విధంగా ట్రాఫిక్ పోలీసులను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్టేషన్ ఘన్పూర్ పట్టణ ప్రజలు జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రులను స్థానిక ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. నిత్యం స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలో రద్దీగా వాహనాలు తిరుగుతుంటాయి వివిధ గ్రామాలలో వచ్చే ప్రజలు ఉదయం నుండి సాయంత్రం వరకు పట్టణ కేంద్రంలో అటు ఇటు తిరుగుతుంటారు ఇక ఉదయం పూట విద్యార్థులు వివిధ మండలాలకు జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు గజబిజిగా తిరుగుతుంటారు కొన్ని ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు ట్రాఫిక్ అంతా అయోమయంలో ఉంటాయి ఎటుపడితే అటు వాహనాలు వెళుతూ ఉంటాయి బ్రిడ్జి నిర్మాణం చేయడంతో ఇక సర్వీసు రోడ్లన్నీ బిజీగా మారాయి రాత్రి వేళల్లో సర్వీసు రోడ్లకు విద్యుత్ దీపాలు లేకపోవడంతో ఈ మధ్యకాలంలో వాహనాలు ఢీకొంటున్నాయి.

అయితే మూడు గ్రామాలను కలుపుతూ మున్సిపల్ ఏర్పాటు చేయడమంటే పట్టణ రూపురేఖలు మారుతాయి ఇటు పోలీసు వ్యవస్థ అటు కంట్రోల్ రూమ్, ట్రాఫిక్ పోలీసుల అవసరం కూడా ఉంటాయి ఎందుకంటే చాగల్లు నుండి శివునిపల్లి వరకు నిత్యం పోలీసులు నిఘా పెట్టవలసింది ఇక రాత్రి వేళలో అయితే దొంగతనాలు జరగకుండా నిత్యం వాహనాలు తిరగాల్సిందే అందుకోసమే స్టేషన్ ఘన్పూర్ బస్టాండ్ ఆవరణలో పోలీస్ సబ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తే నేషనల్ హైవే వాహనదారులకు, బస్టాండ్ ప్రాంతవాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తారని పట్టణ ప్రజల ఆశ మున్సిపాలిటీ ఏర్పడుతుంది కనుక ఈ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసుల అవసరం ఎంతో ఉంటుందని నిత్యం వాహనాల విచ్చలవిడిగా వెళ్లకుండా చూస్తారని అప్పుడు తమ షాపుల ముందు కూడా ఎటువంటి వాహనాలు ఉండవని దీనివలన పోలీసుల వేధింపులు మాకు తగ్గుతాయని వారు అంటున్నారు. అయితే గతంలో స్టేషన్ ఘనపురం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద పోలీస్ సబ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు రూము ఏర్పాటుకు అన్ని రూపురేఖలు కూడా చేశారు దానిని ప్రస్తుతం బస్టాండ్ ఆవరణలో నిరుపయోగంగా మనకు కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తుంది ఇప్పటికైనా దానిని మళ్లీ ఒక స్థలంలో ఉపయోగిస్తే ఆ ప్రాంతంలో బాగుంటుందని పట్టణ వ్యాపారస్తులు కోరుతున్నారు ఇక రాత్రి వేళల్లో హైదరాబాదు వరంగల్ నర్సంపేట జనగామ ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు కూడా ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని వారి అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. జనగామ జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు ఈ విషయమై ఆలోచిస్తే తప్ప ఇక్కడ పోలీస్ సబ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు కాదని ట్రాఫిక్ పోలీసులు రారని దీనికి ప్రజా ప్రతినిధుల పాత్ర అవసరమని వారు తమ అభిప్రాయాలను తెలుపుచున్నారు. ఇప్పుడు ఏర్పాటు చేస్తారా ...లేక మున్సిపల్ ఎన్నికల తర్వాత కొత్త చైర్మన్ కొత్త బాడీ వచ్చిన తర్వాత ఏర్పాటు చేస్తారా వేచి చూడాల్సిందే మరి...

# స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో హామీలే తప్ప అభివద్ధి శూన్యం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొలిపాక సతీష్



స్టేషన్ఘన్పూర్, ఆగస్టు 05, మనం న్యూస్ : నియోజక వర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫైర్ స్టేషన్ లెదర్ పార్కు స్టేడియం మంజూరీ చేశామని కేసిఆర్ కి పాలాభిషేకం ర్యాలీలు కోలాటాలు తప్ప ఆ హామీలు ఇప్పటి వరకు ఆ హామీలు నెరవేర్చలేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొలిపాక సతీష్ తీవ్రంగా విమర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడేమో కొత్తగా 100 పడకల ఆసుపత్రి మంజూరీ చేశామని మళ్ళీ పాలాభిషేకం చేయడం సిగ్గుచేటు స్థానిక ఎమ్మెల్యే రాజయ్య మరియు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఇద్దరు ఘనపూర్ నియోజక వర్గ ప్రజలను మరొకసారి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఒరగ బెట్టింది ఏమి లేదు అని తీవ్రంగా విమర్శించారు.

రెవిన్యూ డివిజన్ పరిధిలో కనీసం ప్రభుత్వ ఆర్డీఓ, ఏసిపి కార్యాలయాలు లేవు ఒక ఎక్స్‌ప్రెస్ బస్ ఆగడం లేదు ఈ మధ్య కాలంలో కనీసం పల్లె వెలుగు బస్ కూడా బస్టాండ్ లోపలికి రావడం లేదు ఇక ప్రభుత్వ హాస్పిటల్లో డాక్టర్ అందుబాటులో కూడ ఉండటం లేదు ఇప్పుడేమో కొత్తగా మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరం దళిత నియోజక వర్గం ఐనా కనీసం దళితుల కోసం లెదర్ పార్కు ఏర్పాటు చేస్తామని దళితులకు న్యాయం చేయలేదు ఎమ్మెల్సీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 9 సంవత్సారాలు మంత్రిగా తెలంగాణలో 4సంవత్సారాలు మంత్రిగా ఉన్న నియోజక వర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేదు ఎమ్మెల్యే రాజయ్య డిప్యూటీ సీఎం గా ఆరోగ్య శాఖ మంత్రి గా 6 నెలలు పనిచేసి డిగ్రీ కళాశాల మరియు 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని చేయలేదు ఇప్పుడు ఎన్నికల సమయం కాబట్టి అందులో భాగంగానే తప్ప విరు ఇద్దరు చేసింది ఏమి లేదు కాంగ్రెస్ పార్టీ పోరాటాల ఫలితంగా తప్ప ఎమ్మెల్యే రాజయ్య ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చేసింది ఏమీ లేదు వీరికి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే 627 సర్వే నంబరు లో సై దా వారి కుంటలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాను స్టేషన్ఘన్పూర్ లో అతిపెద్ద చెరువు ఉన్నదని పర్యాటక కేంద్రంగా చేయాల్సిన నాయకులు ప్రతిసారి ఆ చెరువు ను పర్యటన కేంద్రంగా చేస్తాము నిధులు కేటాయిస్తాము ముఖ్యమంత్రిని కలుస్తాము అని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. పక్కనే ఉన్న చెరువుకు కోటి రూపాయలు ఖర్చు చేసి బతుకమ్మ కుంటగా మారుస్తామని చెప్పిన నాయకులు అక్కడికి వెళ్లి చూడండి బతుకమ్మ కుంట కాదు వారి బతుకులకుంట అని విడ్డూరంగా మాట్లాడారు. ఎన్నికలు వచ్చాయంటే చాలు కెసిఆర్ ప్రభుత్వానికి వరాలు కురిపించడమే తప్ప వాటిని మళ్లీ తీర్చడం లేదని ఉదాహరణ తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణలో దళిత ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసిఆర్ కు దళితుల పట్ల ఎంత సవతి తల్లి ప్రేమ ఉందో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గాన్ని చూస్తేనే తెలుస్తున్నదని వారన్నారు రానున్న ఎన్నికలలో తప్పకుండా ప్రభుత్వం కూడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని అప్పుడే ప్రజలకు రైతులకు విద్యార్థులకు యువతకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మేకల మల్లేశం.బీసీ జిల్లా జాయింట్ కొ ఆర్డినేటర్ కోలా శ్రీనివాస్ గౌడ్.పోలేపల్లి సంపత్ రెడ్డి. నిలా రాము. పొన్న శేఖర్. కుంభం ఉపేందర్. జంపాల శ్రీనివాస్.కలకోళ రఘు. గుర్రం సోమయ్య. శ్రీనివాస్ రెడ్డి. సమ్మయ్య.గట్టయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఎమ్మెల్యే ల జోక్యం ఎందుకు?


- దళిత బంధు, బీసీ కులాలకు లక్ష ఆర్థిక సహాయం, గహలక్ష్మి పథకాలకు బిఆర్ఎస్ కార్యకర్తలనే ఎంపిక చేసే అవకాశం.
- అర్హులకు మొండి చెయ్యి చూపించే అవకాశం...



టేకుమట్ల, ఆగస్టు 05, మనం న్యూస్ : ప్రభుత్వ సంక్షేమపథకాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఎందుకు అని తెలంగాణ జనసమితి మండల అధ్యక్షులు అంబాల రమేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు, బీసీ కులాలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం, గహలక్ష్మి వంటి పథకాలను ఎంపిక చేసే బాధ్యత ఎమ్మెల్యే కి ఇవ్వడం సమంజసం కాదని, గత ప్రభుత్వాలు ఎస్సీ, బీసీ కార్పొరేషన్ లకు నిధులు కేటాయించి, ప్రతి సంవత్సరం యాక్షన్ ప్లాన్ విడుదల చేసి లబ్ధిదారులను అధికారుల ద్వారా ఎంపిక చేసి వారి ఆర్థిక స్వావలంబన కోసం ఆర్థిక సహాయం చేసేదని, కాని ప్రస్తుత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా కార్పొరేషన్ లకు మంగళం పాడే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. గత 7 సంవత్సరాల నుండి ఎస్సీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఒక్క లబ్ధి దారున్ని కూడా ఎంపిక చేయలేదని, అదేవిధంగా నిరుపేదలందరికి డబు ల్ బెడ్ రూమ్‌లు కట్టిస్తానని ప్రగల్బాలు పలికి సుమారు 9 సంవత్సరాలనుండి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కేవలం ఎన్నికల కోసమే దళిత బంధు, బీసీలకు మైనార్టీలకు ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం, గహలక్ష్మి వంటి పథకాలను పథకాలు ప్రకటించి వారి ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నం చేస్తుందని, ఈ పథకాలకు బిఆర్ఎస్ కార్యకర్తలను ఎంపిక చేయడం కోసమే ఎమ్మెల్యే లకు ఎంపిక బాధ్యతలను అప్పగించారని అందువల్ల అర్హులకు అన్యాయం చేసే అవకాశం ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించి ఎమ్మెల్యేల ప్రమేయం లేకుండా ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలుగూరి సదానందం, బొల్లు మహిపాల్ రెడ్డి, శ్రీరాం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల రక్షణ చట్టంలో మరో రెండు హక్కులను చేర్చాలి

- దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డా పల్లెపాడు దామోదర్




వరంగల్, ఆగస్టు 05, మనం న్యూస్ : వినియోగదారుల రక్షణ చట్టంలో మరొక రెండు హక్కులను చేర్చాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం లోని డాబా గార్డెన్ లో జరిగిన వినియోగదారుల చైతన్య సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం అమలులో ఉన్న వినియోగదారుల రక్షణ చట్టం 2019 ఆరు హక్కులు 1) రక్షణ పొందే హక్కు 2) సమాచారం పొందే హక్కు 3) ఎన్నిక చేసుకునే హక్కు 4) నష్టపరిహారం పొందే హక్కు 5) ప్రాతినిధ్యం వహించే హక్కు 6) వినియోగదారుల విద్య ను పొందే హక్కు లతో పాటు ఇతర దేశాల్లో అమలులో ఉన్న 7) సరియైన వాతావరణంలో జీవించే హక్కు 8) కనీస అవసరాలు పొందే హక్కు లను చట్టంలో జోడించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ ప్రతిపాదించడం జరిగింది. పుట్టిన ప్రతీ వ్యక్తి మరణించేంత వరకు అందరూ వినియోగదారులేనని, వినియోగదారులుగా (8) హక్కులు అమలులో ఉంటే దేశంలో ఎటువంటి మోసాలకు అవకాశం లేదని పల్లెపాడు దామోదర్ అన్నారు. అనంతరం కన్స్యూమర్ కో-ఆర్డినేషన్ కౌన్సిల్ (సిసిఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు అడుపరెడ్డి గోవింద రావు, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్ లు మిగతా రెండవ హక్కుల ఆవశ్యకత ను తెలి య జేస్తూ, సంభందిత వివరాలతో కూడిన పోస్టర్ ను విడుదల చేసారు.

## బిడ్డకు తల్లిపాలు ఆరోగ్యకరం



టేకుమట్ల, ఆగస్టు 05, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా గ్రామ సర్పంచ్ చింతలపల్లి విజయ స్వామి రావు అధ్యక్షతన తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ హాజరై తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టకరము, తల్లిపాలు ద్వారా బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తల్లిపాలు ప్రాముఖ్యత గురించి సవివరంగా వివరించారు అనంతరం కిశోర బాలికలకు కిషోర్ అమతం ద్వారా కిశోర బాలికలకు అనేక రకమైన పోషకాలు అందుతా యని వివరించి గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా కిషోర్ అమతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు స్త్రీలు బాలింతలు, కిషోర్ బాలికలు మహిళా సంఘ సభ్యులు గ్రామ దీపిక ఎల్లంకి సుమతి, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు ఉమాదేవి, సునీత, ఝాన్సీ, ఆయా లు లక్ష్మి, స్వప్న, రూపవతి తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారుల గురించి ప్రస్తావించినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

- టిఆర్ఎస్ నాయకులు సీతంపేట ఉద్యమకారుడు బండారి చేరాలు



హసన్‌పర్తి, ఆగస్టు 05, మనం న్యూస్ : తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సాధకబా. దకాలను శనివారం అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించినందుకు ఉద్యమకారులకు ప్రత్యేకమైన నిధి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరినందుకు హర్షం వ్యక్తం చేస్తూ నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి ఉద్యమకారుడు హసన్‌పర్తి మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన బండారి చేరాలు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగా ణ ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం చురుకుగా పాల్గొని కేసులపాలయ్యామని తెలిపారు. ప్రభుత్వము ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలని అన్నారు

## రెండవ రోజు పోలీసుల అదుపులోనే



నర్మెట్ట, ఆగస్టు 05, మనం న్యూస్ : తమ డిమాండ్ల సాధన కోసం గ్రామపంచాయతీ సిబ్బంది తలపెట్టిన నిరవధిక దీక్ష శనివారం 30 వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం స్పందించకపోవడంతో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడికి సిబ్బంది పిలుపునివ్వడంతో ముందస్తు చర్యగా రెండవ రోజు శనివారం సైతం వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



పరిగి ఆగస్ట్ 5 మనం న్యూస్ : పరిగి మండలం మిట్ట కోడూరు గ్రామానికి చెందిన బ్యాగరి రాములమ్మ మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ బాబు తాను అందుబాటులో లేక తన అనుచరుల ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయాం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అనెం నర్సింలు సాయిలు కృష్ణ బాలరాజు గోపాల్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన పీడీ కిరణ్‌కుమార్



పెన్‌పహాడ్, ఆగస్టు 5(మనం న్యూస్)ః మండల పరిధిలోని గాజుల మాల్కపురం గ్రామంలో శనివారం జిల్లా డీఆర్‌ఓపీడి కిరణ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలో ఉన్న మెగా పల్లె పకృతి వనం క్రీడా ప్రాంగణం, మన ఊరు మన బడి ద్వారా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఆనంతరం గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి అంగన్‌వాడీ కార్యకర్తల పనితీరును పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మెను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి బోజనం చేశారు. గ్రామంలో చేపడుతున్న అభివృ ద్ధి కార్యక్రమాలను త్వరలో పూర్తి చేయాలని కోరారు. ఈకార్యక్ర మంలో సర్పంచ్ ధనమ్మరామకృష్ణరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో నరేష్, ఏపీవో రవి, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయ్య మృతి బాధాకరం



నడిగూడెం, ఆగస్టు 5(మనం న్యూస్)ః బీఆర్‌ఎస్ నాయకులు శశిధర్‌రెడ్డి మండల పరిధిలోని వల్లాభపురం గ్రామ వాస్తవ్యులు వట్టికూటి లక్ష్మీనారాయణ తండ్రి వట్టికూటి చంద్రయ్య మృతి బాదాకరమని కోదాడ బీఆర్‌ఎస్ నియోజకవర్గ మాజీ ఇంఛార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం చంద్రయ్య దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో మండల జడ్పీటీసీ బాణాల కవితనాగరాజు, అనంతగిరి మండల జడ్పీటీసీ కొనతం ఉమాశ్రీనివాస్‌రెడ్డి, తవణం వెంకట్‌రెడ్డి, వట్టికూటి వీరబాబు, ప్రదీప్, జానిమియా, మాజీ ఎంపీటీసీ రామనర్సయ్య, వెంకన్న, సైదులు, వెంకటేశ్వర్లు, వెంకన్న, విజయ రామారావు, బాస్కర్, సుజితరెడ్డి, దున్న ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలతోనే జీవరాశుల మనుగడ : ఏజీఎం సతీష్



ఎల్బీనగర్ ఆగస్టు 5 (మనం న్యూస్) మొక్కలతోనే జీవరాశుల, మానవ మనుగడని శ్రీ చైతన్య పాఠశాల దిల్‌సుఖ్‌నగర్ ఏజిఎం సతీష్ అన్నారు.గాయత్రి నగర్ శ్రీ చైతన్యలో హరితహారం గాయత్రీ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం హరిత భారత్‌లో భాగంగా పిల్లల చేత మొక్కలు నాటించి వాటి ఉపయో గాలను వాటిలో ఉండే ఔషధ గుణాల గురించి ప్రిన్సిపల్ ఫణి మాధవి వివరించారు. దిల్‌సుఖ్‌నగర్ ఏజీఎం సతీష్ మాట్లాడుతూ మొక్క లు నాటడమే కాదు వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో దిల్షుక్నగర్ అకాడమిక్ కోఆర్డినేటర్ రఘువంశి, ఆర్ఐ రవీందర్ రెడ్డి, గాయత్రీ నగర్ డీన్ వెంకట్, ఏవో భాస్కర్, సి బ్యాచ్ ఇంచార్జ్ శరత్ రెడ్డి, ప్రైమరీ ఇన్చార్జి ఆత్యా, సిసిఏ ఇన్చార్జి స్వప్న, పదవ తరగతి ఇన్చార్జి హరి ప్రసాద్, పి ఈ టి కర్ణాకర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రొ.జయశంకర్ సార్ జయంతి వేడుకలు

- ఆయన ఒక సిలబస్‌ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారాం
- ఆయన ఆశ, శ్వాస, ధ్యాస తెలంగాణేపాలమూరు యూనివర్సిటీ ప్రొ‘భూమయ్య





కోడంగల్ ఆగస్టు 5 మనం న్యూస్ ;తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ జాతిపిత ప్రొ‘జయశంకర్ సార్ జయంతి వేడుకలు కోడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా‘రాజారాం మాట్లాడుతూ, జయశంకర్ జీవితం కళాశాల విద్యార్థులకు ఒక సిలబస్ వంటిదని గుర్తు చేశారు. ప్రతి కళాశాల, పాఠశాల, లైబ్రరీలలో ఆయన జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆయన వేసిన ప్రతి అడుగు విద్యార్థినీ, విద్యార్థులకు, మార్గనిర్దేశం అని సూచించారు. యువత జయశంకర్ సార్ ను ఆదర్శంగా తీసుకోవాలని, జయశంకర్ చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొ‘భూమయ్య మాట్లాడుతూ, జయశంకర్ సార్ జీవితం తెలుసుకోవడమంటే, తెలంగాణ సామాజిక అంశాలను పునఃపరిశీలన చేసుకోవడమే అన్నారు. ఆయన ఆశ, శ్వాస, ధ్యాస, నీడ జాడ మొత్తం తెలంగాణ యనీ, ప్రత్యేక తెలంగాణ సాధించుకోవడమే ఆయన అంతిమ లక్ష్యమని, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు ముందుగానే ఆయన చనిపోవడం బాధాకరం అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భావజాల వ్యాప్తి, ఆందోళన కార్యక్రమాలు, రాజకీయ ప్రక్షాళన వంటి మూడు అంశాలపై తెలంగాణ యావత్ ప్రజానీకాన్నీ చైతన్య పరచిన స్ఫూర్తి కెరటం అన్నారు.నాన్ ముల్కీ గోబ్యాక్, ఇడ్లీ సాంబర్ గోబ్యాక్ వంటి పోరాటాలు ఆయన జీవితంలో ప్రముఖ ఘట్టాలని కొనియాడారు. తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమాలలో ఆయన పాత్ర క్రియాశీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఎల్ హెచ్ పియస్ జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్, అంబేడ్కర్ సంఘం నాయకులు దస్తప్ప,ఎరన్ పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### స్వామి కృపతో సర్వం సుభిక్షం శ్రీ సీతారామచంద్రస్వామి

## పుణ్యక్షేత్రం మహా మహిమాన్వితం



యాలాల్ 5 ఆగస్టు మనం న్యూస్శ్రీ సీతారామచంద్రస్వామి కృపతో తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు తాండూరు నియోజకవర్గ ప్రజలు సర్వ సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థించానని తాండూర్ మండల్ ఎంపీపీ అనిత రవి గౌడ్ అన్నారు. శనివారం యాలాల మండలం జుంటుపల్లి గ్రామంలోని మహా మహిమాన్విత పుణ్యక్షేత్రమైన శ్రీ సీత రామచంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో కుటుంబ సమేతంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వాప్రాంగణంలో వ్రతాన్ని ఆచరించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమవుతుందన్నారు. దేవాలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. భక్తులు జుంటుపల్లి క్షేత్రాన్ని దర్శించుకుని తమ కష్టాలను దూరం చేసుకోవాలని అన్నారు. అలాగే మాజీ గుడి చైర్మన్ రాఘవేందర్ వీరికి ఘనంగా సన్మానం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ పిఎస్ఎస్ చైర్మన్ నారాయణ గౌడ్ సంగం సర్పంచ్ మేఘనాథ్ గౌడ్ సుధాకర్ రెడ్డి నర్సిరెడ్డి అగనూరి అగ్గనూర్ హైస్కూల్ చైర్మన్ ఉప్పరి వెంకటయ్య గుర్రాజ్ పంతులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన కిసాన్ బంధు




కోడంగల్ ఆగష్టు 5 మనం న్యూస్ : కుటుంబ పెద్దను కోల్పోయిన బొంరాస్ పేట్ మండలానికి చెందిన భాగ్యలక్ష్మి కి కిసాన్ బంధు సేవా సంస్థ మరియు తెలంగాణ విద్యావంతుల వేదిక వారి సౌజన్యంతో పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కిసాన్ బంద్ సేవాసంస్థ వారి సౌజన్యంతో నియోజకవర్గ స్థాయిలో రైతు ఆత్మహత్యల కుటుంబాలకు మరియు అనాధ కుటుంబాలకు సేవ చేయడం, ఆర్థిక చేయూతనీయడం ఎంతో ఆనందదాయకం అని అన్నారు. అనాధలుగా మారిన బాలబాలికలు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో తమవంతు సహకారాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక నాయకులు మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు గౌరారం గోపాల్, అనిల్ కుమార్, అనిత ఠాకూర్, శ్రీ ప్రియ, లక్ష్మి, విజయలక్ష్మి, ఎంఆర్‌సి సిబ్బంది సిఆర్‌పిల బృందం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



కోటపల్లి ఆగస్టు 5 (మనం న్యూస్) : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని మర్వల్లి ఐసీడిఎస్ సిడిపిఓ కాంతారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ శిశువులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టగానే మురుపాలు తాగించడం బిడ్డకు శ్రేయస్కరమని, తల్లిపాలతో శిశువుకు సరైన పోషకాహారం లభిస్తుందని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని, సులువుగా జీర్ణవ్యవస్థ పనిచేస్తుందని అన్నారు. అంతే కాకుండా 6 నెలల వరకు తల్లి పాలు తాగించాలన్నారు. ఆ తర్వాత అదనపు ఆహారంతో పాటు 2 సంవత్సరాల వరకు తల్లి పాలు తాగించాలని వివరించారు. తల్లి పాలతో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు. తల్లి పాలు తాగిన వారిలో జ్ఞాపకశక్తి అదనంగా ఉండటంతో పాటు, శరీర ఎదుగుదల బాగా ఉంటుందని చెప్పారు. అలాగే తల్లిపాలు తాగని వారు తరుచు వ్యాధుల బారినపడే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కల విజయలక్ష్మి, సూపర్వైజర్ ధనలక్ష్మి, వైద్యాధికారి గీతిక, గర్భిణీలు, బాలింతాలు, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ పగలగొట్టిన దుండగులు



యాలాల్ 5 ఆగస్టు మనం న్యూస్ : యాలల మండలంలోని కాగ్న నది కొడంగల్ కు వెళ్లే వాటర్ సప్లై ట్రాన్స్పారం దుండగులు దానిని పగలగొట్టి దాంట్లో ఉన్న సామాగ్రిని దొంగతనం చేయడం జరిగింది దీనిని శ్రీనివాస్ రెడ్డి అనే రైతు ఇంతకుముందు మా బోర్లు ఇలాగే ఎనిమిది మందితో దొంగతనం చేయడం జరిగింది కానీ పట్టించుకునే నాథుడు లేడు ఇప్పుడుఈ గవర్నమెంట్ ట్రాన్స్పారం న్ పగలగొట్టిన దాన్ని సామాగ్రిని తీసుకున్న దీనిని వెంట వారు తెలిసిన వారే ఈ పనులు చేస్తున్న అని మాకు ఆరోపణ వస్తుంది ఇప్పటికైనా మాకు కొంచెం ధైర్యం ఇవ్వగలరని ఆయన కురవడం దీని విలువ సుమారు 20 నుంచి 30 వేల వరకు దుండగులు దొంగతనం చేయడం జరుగుతుందని ఆరోపించారు. ఎందుకంటే మేము రాత్రిపూట ఇక్కడ ఉండము మా మోటర్లు బోర్లకు చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి. మీరు దయచేసి మాపైన దయ చూపరని కొనడం జరుగుతుంది.

## కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కోడంగల్ ఆగస్టు 5 మనం న్యూస్ : కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో బిఆర్ ఎస్ నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు ఋణమాఫీకి శ్రీకారం చుట్టిన సందర్భంగా వారు ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. రైతులకు ఋణమాఫీ చేసిన సందర్భంగా వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వడ్ల నాగమణి నర్సింహులు, ఉపసర్పంచ్ తలారి నవిత వెంకట్, వడ్ల సురేంద్ర చారి, పి.రాజశేఖర్ రెడ్డి, రాయకోటి నర్సిరెడ్డి, వార్డుమెంబర్ చాకలి నర్సమ్మ, బోయిని మాణెమ్మ, తలారి కిష్టప్ప, కురువ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపాల వారోత్సవాలు



తిరుమలగిరి, ఆగస్టు05(మనం న్యూస్)ః తిరుమలగిరి మున్సిపాలిటిలోని ఆదర్శనగర్ అంగన్‌వాడీ కేంద్రం 5వ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మచ్చ శిరీష మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు త్రాగించాలన్నారు. ముర్రుపాలలో అధిక పౌష్టికాహారం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బి. తబిత, ఆశకార్యకర్తలు కె. విజయ, జి. విజయ, అంగన్‌వాడీ సిబ్బంది రాములమ్మ, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభ పొలిటికల్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్



ఎల్బీనగర్ ఆగస్టు 5 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ వైస్ చైర్మన్‌గా మొరిశెట్టి శ్రీనివాస్ నియామకం అయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మహాసభ నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేస్తారని తెలిపారు. సంగమ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## సరూర్‌నగర్ ఇన్స్పెక్టర్‌గా కె.శ్రీనివాస్



ఎల్బీనగర్, ఆగస్టు 5 (మనం న్యూస్) : రాచకొండ కమిషనరేట్ పరిధిలోని సరూర్ నగర్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా కె.శ్రీనివాస్ శనివారం బాధ్యతలు చేపట్టారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడకుండా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

## పోలీసుల వాహన తనిఖీ



వాజేడు, ఆగస్టు 05, మనం న్యూస్ : వాజేడు మండల పరిధిలో గల చీకుపల్లి గ్రామ శివారులలో 163 వ జాతీయ రహదారిపై శనివారం స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వాహన తనిఖీ చేపట్టారు. వరంగల్ నుండి చత్తీస్గడ్ వైపు వెళ్తున్న వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి వాహన పత్రాలు లైసెన్సులను, ప్రయాణికుల చిరునామా అడిగి తెలుసుకున్నారు. అనుమానితులను ప్రశ్నించి వదిలేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

# వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం... నవజాత శిశువు మృతి...!

- సరైన సమయంలో చికిత్స అందిస్తే పాప దక్కేదంటున్న బాధితులు
- సాధారణ కాన్పుల సాకుతో చిన్నారులను చిదేమేస్తున్నారంటు విమర్శలు
- శిశువు మరణంతో తల్లిదండ్రులు, బంధువుల అరణ్యరోధన
- భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు స్పందించాలి
- తాము చెబుతున్నది పోలీసులు సైతం వినడం లేదని ఆవేదన
- ఆలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలంటు డిమాండ్






సూర్యాపేట టౌన్, ఆగస్టు 05, మనం న్యూస్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుప్రతిలోని మాత శిశు కేంద్రంలో శనివారం వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా నవజాత శిశువు మృతి చెందింది...... విషయంలోకి వెళితే...... మృతి చెందిన చిన్నారి తల్లి దండ్రులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.... పట్టణంలోని మామిళ్ల గడ్డకు చెందిన బొమ్మిశెట్టి మౌనాకు మొదటి కాన్పుకావడంతో గురువారం సాయంత్రం పురిటి నొప్పులతో పాటు బ్లీడింగ్ అవుతుండటంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి భర్త బొమ్మిశెట్టి మధు డెలివరీ కోసం ఆసుపత్రిలోకి తీసుకోచ్చామని పేర్కొన్నారు. అయితే వైద్యులు, సిబ్బంది తన భార్యను పరీక్షించి ఇవి పురిటి నొప్పులు కావని చెప్పడం జరిగిందని, మరుసటి రోజు శుక్రవారం ఉదయం 07:00 గం. డాక్టర్ వచ్చి నార్మల్ డెలివరీ చేశారని అప్పుడే పుట్టిన పాప ఉమ్మనీరు, మట్టు ఎక్కువగా తాగ్రడంతో హుటాహుటిన ఆసుపత్రిలోని చిన్నారుల కేంద్రానికి తీసుకెళ్లారని అక్కడ వైద్యులు చిన్నారిని పరీక్షించి 24 గంటలు గడిస్తేగాని ఏమి చెప్పలేమని అన్నారని బాధితుడు ఆవేధన వ్యక్తం చేశాడు.

ఆ రోజు(శుక్రవారం) రాత్రి వరకు కూడా పాప బాగానే ఉందని పాలు పట్టించడం కూడా జరిగిందని, ఇంతలో మరుసటి రోజు శనివారం ఉదయం వైద్యులు మరోసారి పరిశీలించి మృతి చెందింద తెలిపారు. దీంతో ఒక్కసారిగా మృతి చెందిన పాప తండ్రి, బంధువులు రోదిస్తు కన్నీటి పర్యంతమ య్యామని, పాలు పట్టించిన పాప ఇంతలోనే మరణించడంఏమిటా అని మిడియా ముందు వాపోయారు. ఇదంతా కేవలం సాధారణ ప్రసవం చేయాలని, టార్గెట్ల కోసం తమ బిడ్డను బలి చేశారని విమర్శించారు. అదే(గురువారం) రోజు తాము ఎంత బతిమాలాడిన సిబ్బంది డెలివరీ చేయకపోవడంతోనే ఈ ఘటన జరిగిందని మిడీయా ముందు తండ్రి బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సర్కార్ సరైనా వైద్యం అందిస్తుందని చెబుతుంటే క్షేత్రస్థాయిలో మాత్రం కొంతమంది సిబ్బందిపై వైద్యుల నిర్లక్ష్యం మూలాన ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని, వైద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవ డంతో ఇందులోని సిబ్బంది ఎంతో నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించి బాధి తులపైన బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇదేంటని ప్రశ్నిస్తే తమ కోసం కంటున్నారా, ఎవరి చెప్పుకుంటారో చెప్పుకోండంటు బదులి స్తున్నారని పేర్కొన్నారు. అయితే ఇలాంటి సమయంలో ఎంతో బాధ్య తగా ఉండాల్సిన సిబ్బంది విధినిర్వహణలో ఇలా చేయడం ఎంతవరకు సబబని వాదిస్తున్నారు. ఇదిలా ఉండగా నిరసన తెలుతున్న సమయంలో అక్కడికి చేరుకున్న పోలీసులు తాము చెప్పేది వినకుండానే వైద్యసిబ్బందికి వత్తాసు పలుకుతున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైన క్షేత్రస్థాయిలో సంబంధిత వైద్యాధికారులు మాత శిశు కేంద్రంలో జరిగిన సంఘటన పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిర్లక్ష్యానికి కారణమైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని బాధిత బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం పట్టు వీడాలి



హుజూర్‌నగర్, ఆగస్టు 5, మనం న్యూస్: గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని జీపీ కార్మికుల సమస్యపై ప్రభుత్వం పట్టువీడి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ ఉపాధ్యక్షులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు శనివారంకు 31వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో వేపల సింగారం గ్రామ పంచాయితీకి చెందిన కార్మికురాలు తీవ్ర అస్వస్థతకు గురి కాగా దీక్ష శిభిరంలోనే ఆమెకు వైద్యసేవలందించారు. సీఐటీయూ నాయకులు జీపీ కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికై కలెక్టర్ కార్యాలయం ముట్టడిని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లిలో.... గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు



తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే. యాకూబ్‌పాషా, నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ మహిళ అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి అన్నారు. గత 31రోజులుగా ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిలే దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జీవో 60 ప్రకారం తక్షణమే వేతన చట్టం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు వెంకటమ్మ, ధనలక్ష్మీ, వెంకన్న, సైదులు, జానయ్య, గోపి, శ్రీను, ముత్తయ్య, రమేష్‌లు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జేవీఆర్



హుజూర్‌నగర్, ఆగస్టు 5, మనం న్యూస్: మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మేళ్ళచెర్వు గ్రామానికి చెందిన జల్లేపల్లి వెంకటేశ్వర్లును నియమిస్తూ శనివారం రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్యపటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరిశంకర్ పటేల్ లు నియామక ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రానికి వారి చేతుల మీదుగా జేవీఆర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జేవీఆర్ మాట్లాడుతూ... మున్నూరు కాపు కులస్తుల సమస్యల పరిష్కారానికి, ఐక్యతకు పనిచేస్తానని తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మి మహేందర్, ఆకుల బాలకృష్ణ, తెల్లారి కృష్ణ, వెంకటేశ్వర్లు, రవీందర్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నెల నుంచి సమ్మె చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం





- రోజుకో రకంగా నిరసన వ్యక్తం చేస్తున్న జిపి కార్మికులు
- దుర్గంధం వెదజల్లుతున్న గ్రామపంచాయతీలు

నల్గొండ, ఆగస్టు 5, (మనం ప్రతినిధి): తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు గత నెల నుండి సమ్మె ప్రారంభించారు. పాలకులు మారారు ప్రభుత్వాలు మారాయి, గాని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తూ గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. నల్గొండ జిల్లాలో 32 మండలాలు ఉండగా అందులో అందులో 844 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 2,640 మంది గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు. వీరంతా ఆయా గ్రామపంచాయతీలో ఏళ్ల తరబడి పనిచేస్తూ వస్తున్నారు. అయితే 2019 ముందు వరకు గ్రామ పంచాయతీ కార్మికులకు జనాభా ఆధారంగా కేవలం 1500 రూపాయల నుండి 2000 రూపాయల వరకు మాత్రమే చెల్లించేవారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2019లో తీసుకువచ్చిన నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులను మల్టీ పర్పస్ వర్కులుగా గుర్తించారు. అనంతరం కార్మికుల వేతనాలను 8500 రూపాయల వరకు పెంచారు.

### జిపి కార్మికుల ప్రధానమైన డిమాండ్స్

నల్గొండ జిల్లాలో కూడా అన్ని జిల్లాల లాగానే 32 మండలాల్లోని 2640 మంది జిపి కార్మికులు సమ్మె చేస్తూ వస్తున్నారు. వీరి ప్రధానమైన డిమాండ్స్ ఏమిటంటే గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. పి ఆర్ సి జి ఓ 60 ప్రకారం 19వేల రూపాయల వరకు ప్రతినెల ఇవ్వాలి. ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి. కారోబార్, బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హోదా కల్పించాలి. జిపి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ సమ్మె విరమింప చేయాలి. ప్రధానమైన డిమాండ్స్ గ్రామపంచాయతీ కార్మికులవి..కంపు కొడుతున్న గ్రామపంచాయతీలు నెలరోజుల నుండి గ్రామపంచాయతీ సమ్మె చేస్తూ ఉండడంతో గ్రామ పంచాయతీలో కంపు కొడు తున్నది. జిపి కార్మికులు దాదాపు నెల రోజుల నుండి సమ్మె బాట పట్టడంతో గ్రామాలన్నీ దుర్గంధం వెదజల్లుతున్నాయి. అసలే వర్షాకాలం పైగా అంటువ్యాధుల సీజన్ కావడంతో ప్రజలు భయంతో వణికి పోతున్నారు. ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీ కో ట్రాక్టర్ను ఇచ్చి రోజు చెత్తను తరలించేలా ఏర్పాటు చేసింది. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె లేనప్పుడు ప్రజలు తమకు ఇచ్చిన ప్లాస్టిక్ కవర్లు, చెత్తబుటల్లో చెత్త వేసి ఒక మూలన ఉంచేవారు... గ్రామపంచాయతీ ట్రాక్టర్ రాగానే చెత్త అంతా అందులో వేసేవారు. గత నెల రోజుల నుండి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో ఉండడం ఇళ్లలోని చెత్త పేరుకుపోవడం, కొంతమంది చెత్త నువ్వు తీసుకెళ్లి సమీపంలోని కాలనీలలో వేస్తూ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతుంది. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో ఉండడంతో కొన్ని గ్రామాల్లోని సర్పంచులు ఉప సర్పంచ్ ఎంపిటిసి లు చెత్తను ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లి దూరంగా పడేసి వస్తున్నారు.

జిపి కార్మికుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

నెల రోజుల నుండి కార్మికుల సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన ఇంతవరకు రాలేదు. దీనితో వారు మనస్థాపానికి గురవుతున్నారు. వలిగొండ మండలం గ్రామపంచాయతీ కార్మికుడు కొండ నరసింహ తమ సమస్యలు పరిష్కరించాలని, అధికారులు చెత్తను తొలగించవద్దని కోరిన అధికారులు వినకపోవడంతో ఆత్మహత్య చేయడానికి పాల్పడ్డాడు. ఇది తెలుసుకుని తోటి కార్మికుల అతన్ని సముదాయించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటు పలువురు అభిప్రాయపడుతున్నారు.




## అభివృద్ధికి ఆమడ దూరంలో నూతన తండాల పంచాయతీలు



- గ్రామాలలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్య
- గ్రామాలలో రోడ్లు డ్రైనేజీలు అస్తవ్యస్తం: డాక్టర్ అంజి యాదవ్

కోదాడ, ఆగస్టు 05, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోతాది అనే ఉద్దేశంతో యువత తెలంగాణ ఉద్యమంలో ఉవ్వెత్తున పాల్గొని ఎంతోమంది ఆత్మ బలిదనాలు చేసుకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది. కానీ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలో ఊహించిన విధంగా అభివృద్ధి జరగలేదు అని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. శనివారం మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమం చిలుకూరు మండల పరిధిలోని జానకి నగర్ తండ, దూదియా తండ, శీతలతండ, నారాయణపురం, సీతారాంపురం, చిలుకూరు గ్రామాలలో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన తండాలను అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఇంటి కొక ఉద్యోగం వస్తదని ఎంతో ఆశతో ఉన్న యువతకు ఉద్యోగాలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరిం చిందని అందువలన గ్రామాలలో నిరుద్యోగ సమస్య పెరుగుతుందని అన్నారు. గ్రామాలలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకుండా వెళ్తున్నారని ప్రజలు వాపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని, మట్టయ్య యాదవ్, రవి, కోటయ్య, రాముడు, శివ, తోట కమలాకర్, వెంకటేష్ బాబు, నవీన్, కతిమాల వెంకన్న, చంద్రకళ, గౌతమి, కళావతి మాలోవత్ బాలు, అయ్యప్ప, అప్పారావు, ఎలుగూరి సైదులు గౌడ్ బాణావత్ రాజా, సాయి, సంతోష్, గోపి, చిన్న బుజ్జి, స్రవంతి, బాలి లక్ష్మి, సునీ త, రమణి, నవీన్, అభినవ్, పవన్, నందు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## సన్ రైస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

బీబీనగర్: ఆగస్టు5, (మనం న్యూస్) : మండలంలోని పడమటి సోమారం గ్రామానికి చెందిన బొంత మల్లేష్ గతంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందాడు. దీంతో మల్లేష్ కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో తమ వంతు సహాయంగా ఆల్వ వీరారెడ్డి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. అదే విధంగా సన్ రైస్ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 10వేల విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వై.సుందరరావు, డి.ఐలయ్య, ఎ.వీరారెడ్డి, జి.బంగారు బాబు, ఎస్.కృష్ణ కుమార్, ఎం.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు



మునుగోడు, ఆగస్టు 05, (మనం న్యూస్): బిడ్డకు తల్లిపాలే ఆరోగ్యకరమని సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు అన్నారు శనివారం మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు పుట్టిన శిశువుకు తల్లిపాలే శ్రేష్టమైనవి అని డబ్బా పాలు పట్టించడం వల్ల శిశువు ఎదుగుదల తగ్గుతుంది అన్నారు పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించి వారి భవిష్యత్తును ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలని కోరారు డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అంటూ నినాదాలు తీస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి ఐసిడిఎస్ కార్యాలయం వరకు అంగన్వాడి టీచర్లు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిడిపివో కవిత సూపర్వైజర్ రంగమ్మ సరస్వతి అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



బీబీనగర్, ఆగస్టు 5, (మనం న్యూస్): మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన తిరుమని అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో శనివారం బీఆర్‌ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు సహాయంగా 50 కిలోల బియ్యం బ్యాగును అందజేశారు. అదే విధంగా బీఆర్ఎస్ నాయకుడు రాగి జగదీష్ రూ. 15 వందలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుంటిమీది అండాలు అశోక్, మాజీ సర్పంచ్ బిజిలి వసంత రాములు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుయ్య కిషోర్ గౌడ్, నాయకులు సుర్వి బసవ రాజ్ గౌడ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు జక్కి వెంకటేష్, వార్డు సభ్యులు కొర్రీ బిక్షపతి, మాజీ వార్డు సభ్యులు జక్కి సంతోష్, గ్రామ యూత్ అధ్యక్షులు జక్కి నరసింహ, పబ్బతి లక్ష్మయ్య, చింతల స్వామి. తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కొండేటి మల్లయ్య



కేతేపల్లి, ఆగస్టు 5, (మనం న్యూస్) : కేతేపల్లి మండలంలోని గుడివాడ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య ఆర్థిక సహాయం అందించారు. ఈ నెల 7వ తేదీన గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిత్తలూరి లక్ష్మయ్య హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఈ విషయం తెలుసుకుని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎస్కే లతీఫ్ ద్వారా పది వేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించగా,బాధిత కుటుంబీకులకు శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు రాచకొండ లింగయ్య, నాయకులు ఏపూరి జగన్నాథం,వై నరేష్,చిత్తలూరి నర్సింహ,చిత్తలూరి వెంకన్న, ఎన్నమల్ల నారాయణ, రాచకొండ నాగభూషణం, చిత్తలూరి వెంకన్న, ఆలకుంట్ల నర్సింహ, ఆలకుంట్ల నర్సింహ, ఆలకుంట్ల సైదులు, చిత్తలూరి రవి, చిత్తలూరి నాగరాజు, చిత్తలూరి చిన్న జానయ్య, రాచకొండ చంద్రశేఖర్, ఖిఓ. దస్తగిరి, వేముల కొండ సైదులు, చిత్తలూరి అంజయ్య గాజుల కిష్టయ్య, ఎన్నమల కిరణ్, రొడ్డు ఎల్లయ్య,కదిరే శ్రావణ్, చిత్తలూరి సైదులు,చిత్తలూరి సైదులు, చిత్తలూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలి



మర్రిగూడ, ఆగస్టు 05, మనం న్యూస్: దళిత బంధు పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని,విధి విధానాలు లేకుండా కేవలం వాళ్ళ కార్యకర్తలకే ఇవ్వడం జరుగుతుందని,పార్టీలకు అతీతంగా అర్హులైన దళితులందరికి దళిత బంధు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గ్యార గోపాల్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శుక్రవారం రోజు మర్రిగూడ మండల ప్రజా పరిషత్ లో ఎంపీడీవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో దళిత మోర్చా మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ గ్యార యాదగిరి, దళిత మోర్చా నాయకులు గొట్టుముక్కల దేవేందర్, ఈద మధు ,బీర శంకర్, మహేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మీకు చేతగాక కేంద్రాన్ని బదనాం చేస్తారా?

- పంట నష్టంపై కేంద్ర బృందానికి వివరాలెందుకు ఇవ్వలేదు?
- రూ.3 వేల కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులు ఎందుకు ఖర్చు చేయలేదు?
- యాసంగి వరద సాయం ఏమైంది?
- సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎందుకు ప్రవేశపెట్టలేదు?
- బిఆర్ఎస్ ప్రభుత్వంపై బండి ప్రశ్నల వర్షం



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 5, (మనం న్యూస్): భారీ వర్షాలు, వరదలతో తొమ్మిదేళ్లుగా తెలంగాణ రైతాంగం నష్టపోతుంటే పైసా సాయం చేయని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రాన్ని బదనాం చేయడమేంటని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. గత ఎనిమిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఎన్డీఆర్ఎఫ్ కింద దాదాపు 3 వేల కోట్ల నిధులు విడుదల చేస్తే ఇప్పటి వరకు సగానికిపైగా ఖర్చు చేయకుండా దారి మళ్లించారని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఆ నిధులతో ఎంత మంది రైతులకు సాయం చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డితోపాటు స్థానిక నాయకులతో కలిసి కరీంనగర్ జిల్లా కేశవపట్నంలో గండిపడ్డ కల్వల ప్రాజెక్టుతోపాటును వీణవంక మండలంలోని కనపర్తి గ్రామ శివారులో పూర్తిగా కోతకు గురైన రోడ్డు, దెబ్బతిన్న పంట పొలాలను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఫసల్ బీమా పథకంపై వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన విమర్శలనూ బండి సంజయ్ తిప్పికొట్టారు. ఫసల్ బీమా పథకం బాగా లేకుంటే తొమ్మిదేళ్లుగా సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎందుకు ప్రవేశపెట్టలేకపోయారని నిలదీశారు. ఫసల్ బీమా స్కీం కోసం ఇన్సూరెన్స్ సంస్థలకు కేటాయించిన నిధులకంటే రైతులకు చేసిన సాయం తక్కువని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, రైతు బీమా పథకం విషయంలో చేసిందేమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దమ్ముంటే రైతు బీమా అమలు కోసం ఇప్పటి వరకు బీమా కంపెనీలకు కేటాయించిన నిధులెన్ని? ఆ పథకం ద్వారా చనిపోయిన రైతు కుటుంబాలకు ఎంత సాయం అందించారనే వివరాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రతిపాదనను బిజెపి స్వాగతిస్తోందని, ఈ విషయంలో గవర్నర్ భుజాలపై తుపాకీ పెట్టి బిజెపిని బదనాం చేసే నీచమైన కుట్రలకు మానుకోవాలని సూచించారు. ''ఆగమేఘాలపై బిల్లును పంపి సంతకం చేయమంటే ఎలా? ఆ బిల్లులో ఏమైనా లోపాలున్నాయా? న్యాయపరమైన ఇబ్బందులున్నాయా? కార్మికులకు పూర్తిగా న్యాయం జరగాలంటే ఏం చేయాలి?''అనే దానిపై గవర్నర్ పరిశీలించే సమయం ఇవ్వకుండా రబ్బర్ స్టాంప్ లా సంతకం పెట్టమంటే ఎలా? అని ప్రశ్నించారు. గత ఎనిమిదేళ్లుగా వరదలు, అకాల వర్షాలు, భారీ వానల కారణంగా నష్టపోయిన రైతులకు ఇంత వరకు పరిహారం అందించడంలో కెసిఆర్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కింస్తోందన్నారు. వాస్తవంగా జరిగిన నష్టాలకు అధికారులు వేసిన అంచనాలకు చాలా వ్యత్యాసం ఉందని, జరిగిన నష్టానికి 50 శాతం తగ్గించి ప్రభుత్వానికి నివేదించారని తెలిపారు. ఇప్పటికే ఆత్మహత్యల్లో తెలంగాణలో అగ్రస్థానంలో ఉందని, కెసిఆర్ దరిద్రపు పాలన వల్ల గత నాలుగేళ్లలోనే 70 వేల మందికిపైగా రైతులు చనిపోయారని బండి విమర్శించారు. జాతీయ విపత్తుల కింద కేంద్రం ప్రభుత్వం నిధులిస్తే కూడా రైతులకు సాయం చేయకుండా దారి మళ్లించిన నీచుడు కేసీఆర్ అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ కింద గత 8 ఏళ్లలో కేంద్రం రాష్ట్రానికి దాదాపు 3 వేల కోట్లు సాయం చేస్తే, అందులో సగం కూడా ఖర్చు చేయకుండా దారి మళ్లించారని, ఇంకా 1555 కోట్ల 31 లక్షల రూపాయల జాతీయ విపత్తు నిధులు రాష్ట్రం వద్దే ఉన్నాయని, వాటికి లెక్కలే చూపడం లేదని స్వాక్షాత్తు కాగ్ నివేదికిచ్చిందని, వీటికి సమాధానం చెప్పకుండా కేంద్రంపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ సంపదనంతా దోచుకోవడం మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదని, కొడుకు, బిడ్డ దోచుకున్న సొమ్ములో ఒక్క శాతం ఖర్చు పెట్టినా రైతులకు ఈ కష్టం ఉండేది కాదని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఇప్పటికైనా స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి రైతులను ఆదుకోవాలని, పంట నష్టపోయిన ప్రతి రైతులకు ఎకరాకు 20 వేల చొప్పున సాయం చేయడంతో పాటు యుద్ధ ప్రాతిపదికన సమగ్ర పంటల బీమా పథకాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా మన్నెంపల్లి సర్పంచ్ జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్, ఆగస్టు 5, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ మేడి అంజయ్య జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నెంపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్, ముదిరాజ్ సంఘంతో పాటు అభిమానుల ఆధ్వర్యంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేసి, అంజయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను పిల్లల మధ్య జరుపుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నార్ల అశోక్, బీనపల్లి మాధవి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి, నాయకులు గొల్ల గణేష్, బూడిద శ్రీనివాస్, వేముల అనిల్, బాణాల శ్రీకాంత్, పారునంది చంద్రయ్య, కమేర బొందయ్య, సిర్ర సంపత్, శ్రీనివాస్, సిర్ర లస్మయ్య, కొలకాని మల్లేష్, సిర్ర లచ్చయ్య, బీనపెల్లి రాజయ్య, పాచ మల్లు, భూమయ్య, రాయమల్లు, కొలగాని సాగర్, కొలగాని శేఖర్, సేనాపతి సుభద్ర, గుంటి అర్చన, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వొడితల ప్రణవ్



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 5, (మనం న్యూస్): హుజురాబాద్ మండలంలోని మృతి చెందిన పలువురి కుటుంబాలను బిఆర్ఎస్ యువనాయకులు వొడితల ప్రణవ్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన మండలంలోని ధర్మరాజుపల్లి మాజీ వార్డు సభ్యులు మారెపల్లి వీరస్వామి, మంద శివప్రసాద్‌ల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాకాల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ సాంబయ్య, మాజీ సర్పంచ్ చిలుముల సత్తయ్య, నిమ్మ రాజయ్య, యూత్ నాయకులు అనిల్ రెడ్డి, శ్రీకాంత్, నాగరాజు, అశోక్, రాజ్ కుమార్, సాయి క్రిష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



కోరుట్ల, ఆగస్టు 5 (మనం న్యూస్): కోరుట్ల మండలం తిమ్మాయపల్లి అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసి డిఎస్ సూపర్‌వైజర్ షైనీ మాట్లాడుతూ ముర్రుపాల ప్రాధాన్యతను గురించి వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ఒక గంట లోపే ముర్రుపాలు తాగించినట్లయితే చిన్నారి జీవితంలో అనేక రకాలైన రుగ్మతలు రాకుండా ఉండేందుకు దోహదపడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత, ఆయా, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెప్పడం సిగ్గు చేటు

- తక్షణమే రసమయి ప్రజలకు క్షమాపణలు చెప్పాలి
- డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్, ఆగస్టు 5, (మనం న్యూస్): మానకొండూరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అసెంబ్లీ సమావేశాల సాక్షిగా అబద్ధాలు చెప్పడం సిగ్గు చేటని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో విమర్శించారు. చేసి న పనులకు బిల్లులు రాక సోమారం పేట గ్రామ సర్పంచ్ ఆనందరెడ్డి ఆత్మహత్య చేసుకోగా, అనారోగ్యంతో మరణించారని పేర్కొనడం సరైంది కాదని పేర్కొన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో ఆరు గురుకుల పాఠశాలలను నెలకొల్పినట్లు ఆయన చెప్పుకున్న గొప్పలు అంతా సత్యదూరమని తెలిపారు. నియోజకవర్గంలో కేవలం ఐదు గురుకుల పాఠశాలలు మాత్రమే ఉండగా అందులో ఒకటి హుస్నాబాద్ నియోజకవర్గానికి తరలిపోయినప్పటికీ చూస్తూ మౌనంగా ఉన్న ఆయన గణాంకాలతో అవాస్తవాలు మాట్లాడారని పేర్కొన్నారు. సర్పంచ్ ఆనంద రెడ్డి అభివృద్ధి పనుల కోసం చేసిన అప్పులు తీర్చలేక ప్రభుత్వ నుండి సమయానికి బిల్లులు రాకపోవడంతో ఆత్మహత్య చేసుకోగా, తన కుటుంబ సభ్యులు సైతం అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నాడని వాపోతుంటే, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాత్రం అనారోగ్యంతో మరణించినాడని తనకు 5 లక్షల ఎల్.ఓ.సి ఇప్పించానని అబద్ధాలు చెప్పారని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులకు ఎప్పుడు, ఎక్కడ ఐదు లక్షల రూపాయలు అందించారో ప్రజలకు తెలియపరచాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే రసమయి చేసిన ఈ వ్యాఖ్యల్లో వాస్తవం లేదని సోషల్ మీడియా వేదిక ద్వారా సర్పంచ్ కుటుంబ సభ్యులు చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని పేర్కొన్నారు. సర్పంచ్ మరణాన్ని తప్పుదోవ పట్టించిన విషయమై ఎమ్మెల్యే రసమయి చేసిన వ్యాఖ్యల పట్ల సర్పంచ్ కుటుంబ సభ్యులకు, అసెంబ్లీ సాక్షిగా అబద్ధాల ప్రసంగంతో అటు శాసనసభను, ఇటు నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన రసమయి బాలకిషన్ తక్షణమే భేషరతుగా క్షమాపణలు చెప్పాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు. వాస్తవాలను వక్రీకరించి అవాస్తవాలతో రాజ్యమేలాలని చూస్తున్న ఎమ్మెల్యే రసమయిని నియోజకవర్గంలో ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.

## కార్మికులను దగా చేసిన కెసిఆర్ మూల్యం చెల్లించక తప్పదు

- టిపిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్




మందమర్రి, ఆగస్టు 5, (మనం న్యూస్): కాంట్రాక్టు కార్మికులను దగా చేసిన కెసిఆర్ మూల్యం చెల్లించక తప్పదని, రాబోయే ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గం నుండి సుమన్‌ను కూడా సాగదోలే రోజులు దగ్గర పడ్డాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్ వ్యాఖ్యానించారు. శనివారం మందమర్రి మండల కేంద్రంలో గత 30 రోజులుగా డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కాంట్రాక్ట్ కార్మికుల శిబిరాన్ని సందర్శించిన ఆయన వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణలో బిఆర్ఎస్ అధికారం లోకి రాకముందు రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని కెసిఆర్ విస్మరించి, కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50వేల కు పైగా పంచాయతీ కార్మికులు 31 రోజులకు పైగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మెలో ఉంటే బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం సమస్యలను పట్టించుకోకుండా ఇతర రాష్ట్రాలకు వెళ్లి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చెన్నూరు నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ చిన్నకొడుకు గా చెప్పుకునే బాల్క సుమన్ కు వినతి పత్రం ఇవ్వడానికి కూడా అవకాశం లేకుండా పోయిందన్నారు. మహారాష్ట్రలో రాజకీయాలు చేయడం కాదనీ దమ్ముంటే చెన్నూరు నియోజకవర్గ ప్రజల సమస్యలు తీర్చాలని లేదంటే రాబోవు రోజుల్లో ఈ నియోజకవర్గ ప్రజలు సుమన్‌ను సాగనంపడం ఖాయమని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, వేతనాలు పెంచాలని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పోరాటాలకు భయపడి కెసిఆర్ రైతు రుణమాఫీ చేశారని, కానీ అందులో కూడా కెసిఆర్ రైతులను మోసం చేస్తున్నారని,వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రైతులు తీసుకున్న రుణాలు అన్నీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

**రాహుల్ గాంధీకి స్టే పై హర్షం:**

2019 సంవత్సరం లో రాహుల్ గాంధీపై నమోదైన పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు విదించిన శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించడం పట్ల భారత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఇదిపూర్తిగా ప్రజాస్వామ్య రాజ్యాంగ పరమైన విజయమని భాస్కర్ అన్నారు. ఈ విజయాన్ని హర్షిస్తూ కార్మికులు, ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు ఇబ్రహీం, ప్రవీణ్, సల్మాన్ పాష,జుమ్మిడి గోపాల్,శివ,తరుణ్,దుర్గం మల్లేష్, శ్రీనివాస్, అభిరామ్, రాహుల్, రాజకుమార్, మురారి, అన్వర్‌లు పాల్గొన్నారు.

## జిల్లా బిసి సంక్షేమ సంఘ మహిళ కమిటీ నియామకం



కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 5, (మనం న్యూస్): బిసి సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా కమిటీని బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్య క్షులు ఆది మల్లేశం శనివారం ప్రకటించారు. ఈ మేరకు ప్రెస్ భవన్‌లో కమిటీ సభ్యులకు నియామక ఉత్తర్వులు అందించారు. ఈ కమిటీలో జిల్లా వర్కిం గ్ ప్రెసిడెంట్ గా గున్నాల కన్నాంబ, జిల్లా ఉపాధ్యక్షురాలిగా పాక శ్రీలత, కార్యదర్శిగా మండల కృష్ణవేణి, అధికార ప్రతినిధిగా పోరండ్ల పద్మ, నగర అ ధ్యక్షురాలిగా కూరపాటి సింధూలను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ బిసిల హక్కులతో పాటు మహిళల హక్కుల సాధన కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో బిసిల అభివృద్ధి కొరకు పాటుపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చి గురుల శ్రీనివాస్, బిసి యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, నగర అధ్యక్షులు అనుమాస నితిన్, బిసి సంఘం నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు




రామకృష్ణాపూర్, ఆగస్టు 05 (మనం న్యూస్) :రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకటేశం అధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలలో భాగంగా శనివారం సింగరేణి డిస్పెన్సరిలో గర్భిణి స్త్రీలకు, బాలింతలకు తల్లి పాలపై అవగాహ న సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్య అధికారిణి డాక్టర్ మానస హాజరై గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు తల్లి పాల గురించి అవగాహన కల్పించారు.అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులు బాలింతలకు,గర్భిణీలకు బ్రెడ్లు, పండ్లు అందజేశారు .అనంతరం డాక్టర్ మానసను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ తిరుపతి,కేబినెట్ సెక్రటరీ సంపత్, కోశాధికారి దేవేందర్ రెడ్డి,సత్యం,శ్రీనివాస్,అంజి,శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ,రాజు, రెండవ వార్డు కౌన్సిలర్ పుల్లురి సుధాకర్,అశా వర్కర్లు సునీత, వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నీడ ఆరోగ్యమస్తు పెన్షన్ అభినందనీయం

- ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్



గోదావరిఖని, ఆగస్టు 5, (మనం న్యూస్): డయాలసిస్ పేషెంట్లకు నీడ ఆరోగ్యమస్తు పెన్షన్ ద్వారా ప్రతి నెల ఆర్థిక సహాయాన్ని అందించడం అభినందనీయమని రామగుండం ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం గోదావరిఖనిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రామగుండం ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా డయాలసిస్ పేషెంట్లకు 521 రూపాయల పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నీడ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను చూస్తుంటే సంతోషంగా ఉందని, పేషెంట్లకు ప్రతినెల ఆర్థిక సహాయాన్ని దాతల ద్వారా అందించడం గొప్ప విషయమన్నారు. నీడ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో నీడ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పల్లెర్ల రమేష్‌తోపాటు డయాలసిస్ పేషెంట్లు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలి

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, ఆగస్టు 5, (మనం న్యూస్): గుజరాత్ రాష్ట్రంలో మాదిరిగా లిగ్నమెంట్ మైన్స్ ను అక్కడి రాష్ట్ర ప్రభు త్వం నిర్వహిస్తుందని, అదే మాదిరిగా తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను సిం గరేణి సంస్థకు లేదా రాష్ట్ర ప్రభుత్వానికి కేటా యించాలని అ సెంబ్లీ సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే కో రుకంటి చం దర్ కోరారు. శనివారం జరిగిన అసెంబ్లీ సమావే శంలో ఎ మ్మెల్యే చందర్ మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో జ రిగిన అవినీతితో. కేంద్ర ప్రభుత్వం ఎంఎంటీఆర్ యాక్ట్- 2015 ను తీసుకువచ్చిదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బ తీసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రకు యోచిస్తుందని, ఈ యాక్ట్‌తో తెలంగాణలోని వనరులన్ని కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి పోవడం జరుగుతుందని అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించారు.

## వసంత్ వ్యాలీలో షీ టీం అవగాహన సదస్సు



కరీంనగర్, ఆగస్టు 05, (మనంన్యూస్): స్థానిక హనుమాన్ నగర్ లోని వసంత్ వ్యాలీ పాఠశాలలో పోలీస్ కళాబృందం షూటింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సును శనివారం పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులకు కళ్లకు కట్టినట్టుగా సైబర్ క్రైమ్, ర్యాగింగ్, సైబర్ సెక్యూరిటీ, ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి వారి నడవడికలను గమనించి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ కళాబృందం వారి కళా జానపద నృత్యాలతో అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏ స్వరూప బుచ్చిరెడ్డి మాటాడుతూ విద్యార్థులు జలసాలకు అలవాటు పడకూడదని తగిన జాగ్రత్తలు తీసుకొని చదువుపై ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బీచ్‌రాజ్‌పల్లి అవెన్యూ ప్లాంటేషన్ భేష్

- అసెంబ్లీ సాక్షిగా మంత్రి కేటీఆర్ కితాబు
- బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే హరిత సొబగులు

మరిపెడ, ఆగస్టు 05(మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బీచ్ రాజ్ పల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరు వైపులా అవెన్యూ ప్లాంటేషన్ లో నాటిన మొక్కలు పెరిగి ఆహ్లాదకరంగా ఉన్నాయని, పల్లెలకు హరిత సొబగులు తెచ్చిన ప్రభుత్వం బీఆర్ఎస్ అని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అసెంబ్లీ సాక్షిగా కితాబిచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదన్న ప్రతి పక్ష పార్టీల ఆరోపణలపై స్పందిస్తూ.. ప్లాంటేషన్, హరితహారంలో రాష్ట్రం సాధించిన పురోగతిని ఆయన వివరించారు. అందుకు బీచ్ రాజ్ పల్లి ప్లాంటేషన్ వాటి నిర్వహణను మెచ్చుకుంటూ ఫోటోలను అంసెబ్లీలో ప్రదర్శించారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృషితో నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో క్రమం తప్పకుండా నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, అవెన్యూ ప్లాంటేషన్, కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగు తున్నాయని, వాటి ఫలితంగానే నేడు రహదారులు, గ్రామాల వెంట నాటిన మొక్కలు చెట్లుగా ఎదిగి ఆహ్లదభరితంగా మారాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటారని అందు



వల్లే నేడు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మౌలికవసతులు అందించగలిగామన్నారు.

## పార్టీ నిర్ణయం మేరకు

- ఇల్లందు బరిలో ఉంటా
- మూడ్ కృష్ణ ప్రసాద్ నాయక్



గార్ల ఆగస్టు 5 (మనం న్యూస్): రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ అదిష్టానం నిర్ణయం మేరకు ఇల్లందు నియోజకవర్గ బరిలో శాసనసభ అభ్యర్థిగా పోటీలో నిలుస్తానని ఆ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మూడ్ కృష్ణ ప్రసాద్ నాయక్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను నియోజకవర్గ పరిధిలో క్షేత్రస్థాయి వరకు ఇంటింటా విస్తృతంగా శ్రేణులతో పర్యటించి ప్రజానీకానికి చేరవేస్తాన న్నారు. భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో పెరిగిపోతున్న సంక్షోభాన్ని నివారించేం దుకు అప్పుల ఊబిలో చిక్కుకోకుండా రైతులను రక్షించేందుకు ప్రభుత్వం 'రైతు బంధు' పథకాన్ని కొనసాగిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎకరానికి రూ.ఎనిమిది వేల పంట పెట్టుబడి సహాయం చేస్తుందన్నారు. లక్ష రూపాయల లోపు పంట రుణాలు మాఫీ చేస్తూ రైతు సంక్షేమ ప్రభుత్వంగా నిబద్ధతను బి ఆర్ ఎస్ ప్రభుత్వం చాటుకుందన్నారు. తన అనుభవాలను వివరిస్తూ ఉన్నత స్థాయి విద్యను అర్జించి, ఉపాధ్యాయ శిక్షణను పూర్తి చేశానని తెలిపారు. 1994లో ఖమ్మం జిల్లాలో వామపక్ష విద్యార్థి సంఘానికి నాయకత్వం వహించి విద్యారంగ సంక్షేమానికి కృషి చేశానని, 1998లో వీఆర్వోగా, 1999లో గుండాల మండలంలో టీచర్ గా పని చేశానని తెలిపారు, 2001లో వీఆర్వో పదవికి రాజీనామా చేసి రాజకీయ ప్రవేశం చేసి పండితాపురం ( కొమ్మనపల్లి) ప్రజాభిమానం చూరగొని సర్పంచ్ పదవి చేపట్టి అభివృద్ధి విషయంలో అహర్నిశలు కృషి చేశానని కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. 2006లో జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేశానని, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులుగా, క్రమంగా ఒదుగుతూ, ఎదిగి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తన సేవలను విస్తృత పరిచానని మూడ్ కృష్ణ ప్రసాద్ నాయక్ వివరించారు. రెండు పర్యాయాలు నియోజకవర్గ అభ్యర్థిగా యత్నించానని, 2014లో తెలంగాణ రాష్ట్ర సమితిలో అరంగేట్రం చేశానని ఆయన పేర్కొన్నారు. గెలుపొందే వారికే టికెట్లు, ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలు, వ్యూహ రచనలపై అడిగిన ప్రశ్నలకు ఆయన విశ్లేషణతో వివరించారు. బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తానని. అధిష్టానం ఆదేశాల మేరకు పని చేస్తానని ఆయన వెల్లడించారు.

## బీసీలకు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి




తిరుమలగిరి, ఆగస్టు 05, మనం న్యూస్: రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గాలలో 4 అసెంబ్లీ స్థానాలను బిసిలకు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు తన్నీరు రాంప్రభు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపూలే విగ్రహం వద్ద అఖిల భారత జాతీయ ఓబిసి మహసభ గోడ పత్రికను ఆ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ఓబిసి ప్రతినిధులతో జాతీయ మహసభను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో త్వరలో రెండు రాష్ట్రాలలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిసిల పాత్ర, రాజకీయ భవిష్యత్‌ను నిర్ణయించడం జరుగుతుందన్నారు. జనాభా దమాష ప్రకారం బిసీలకు 60 సీట్లను కేటాయించే విధంగా అన్ని కులాలు ఆయా రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కొత్తగట్టు మల్లయ్య, మహేష్ గౌడ్, బ్రహ్మం, శ్యామ్ యాదవ్, మల్లయ్య, లింగయ్య, ప్రకాశ్, చారి, రాంముర్తి, సోమరాజు, ఉపేందర్‌గౌడ్, శివ, గణేష్, యాదగిరి, మహేష్, రమేష్, సోమచారి, కిరణ్, శ్రీనివాస్, రవి, శేఖర్, సత్యనారాయణ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బిల్లును గవర్నర్ వెంటనే ఆమోదించాలి

సూర్యాపేట టౌన్ ఆగస్టు 05 మనం న్యూస్ః ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ సౌందర్యరాజన్‌కు పంపిన బిల్లును వెంటనే ఆమోదించాలని ఆర్టీసి యూనియన్ నాయకులు లచ్చయ్య, నర్సయ్యలు కోరారు. శనివారం బిల్లును ఆమోదించకపోవడం నిరసిస్తు జిల్లా కేంద్రంలో డిపో ముందు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకలు శ్రీనివాస్, రమేష్,డిపి నాయక్, నరసయ్య, సుధాకర్, రాంబాబు, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ పాఠశాలలో టీచింగ్ పోస్ట్‌కు మహిళలు దరఖాస్తు చేసుకోవాలి

- కలెక్టర్ శశాంక



మహబూబాబాద్, ఆగస్టు 5, (మనం ప్రతినిధి): తెలంగాణ మైనారిటీస్ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఒక టీచింగ్ పోస్ట్‌కు ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నందున అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక శనివారంనాడు ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ బాలికల పాఠశాలలు ఖాళీగా ఉన్న ఒక టీచర్ పోస్టు భర్తీ చేయనున్నందున పిజిటి బయోసైన్స్ బోధించేందుకు మహిళల నుండి మాత్రమే దరఖాస్తును కోరుతున్నామన్నారు. ఎమ్మెస్సీ బయోసైన్స్ అర్హతతో పాటు బీ.ఈడీ అదనపు అర్హతలతో పాటు మూడు సంవత్సరములు ఉపాధ్యాయు నిగా అను భవం పొంది ఉండాలన్నారు. అర్హత కలిగిన అభ్య ర్థులు ఈనెల ఏడవ తేదీ నుండి 11వ తేదీలోగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ మహబూబాబాద్ నందు బయోడేటా తో పాటు విద్యార్హత నకల్ కాపీలను ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల లోగా దరఖాస్తుకు జాతపరచి సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు మహబూబాబాద్ జిల్లాలోని ఐ. డి.ఓ.సి. కొత్త కలెక్టరేట్ భవనం మొదటి అంతస్తు ఎఫ్-17, లో ఉన్న కార్యాలయంలో సంప్రదించాలని సెల్ నెంబర్లు 7396691373, 9885983942 లకు ఫోను చేసి పూర్తి సమాచారం పొందవచ్చునని వివరించారు.

## నవజాత శిశువుకు ముర్రుపాలు శ్రేయస్కరం



మరిపెడ, ఆగస్టు 05, (మనం న్యూస్): పుట్టిన బిడ్డలకు తల్లి పాలు తప్పంకుండా తగించాలని, నవజాత శిశువులకు ముర్రుపాలు బలమైన ఆహారంగా పని చేస్తాయని అంగన్ వాడీ సూపర్ వైజర్ బీ. పద్మ అన్నారు. శనివారం ఆమె మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి అంగన్ వాడీ కేంద్రలో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా ముర్రుపాలు ప్రాధాన్యత, తల్లి, కుటుంబసభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహార విలుల గురించి గర్భిణీలకు, బాలింతలకు, పిల్లల తల్లులకు వివరించారు. ప్రతి ఏటా ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు సీహెచ్ లక్ష్మి, బి.కాంతమ్మ, పి. శ్రీలత, మహిళా సమైక్య సిసి మద్దోజు గీత, ఆయాలు రుక్కమ్మ విజయలక్ష్మి, జ్యోతి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాజశేఖర్, కుటుంబసభ్యులు, గ్రామస్తులు, తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలి
- మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



మణుగూరు, ఆగస్టు 5 (మనం న్యూస్): పినపాక నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో ప్రజల సమస్యల పట్ల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పేర్కొన్నారు. అదే విధంగా అత్యవసర పరిస్థితులలోనే మణుగూరు పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ప్రజాప్రతినిధులు, నాయకులు రావాలని, మిగతా సమయాన్ని ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడాలని వారు పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని వారు గుర్తు చేశారు. వెనుకబడిన తరగతులకు వారి వేడుకలకు సైతం నూతన దుస్తుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా దళిత బంధు పథకం ప్రవేశపెట్టడం జరిగింది అన్నారు. గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీకి అహర్నిశలుగా కష్టపడి అండగా నిలిచారని గుర్తు చేశారు. అనేక కుటుంబాలు నిరుపేదలుగా ఉండడంతో ఆడబిడ్డలు తల్లిదండ్రులకు భారం కాకుండా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సంక్షేమ పథకాలతో 1 లక్ష 1,016ల అందిస్తూ ఆ కుటుంబానికి పెద్దన్నగా నిలిచారని తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు సైతం 3116ల నుండి 4116లుగా పెంచుతూ ఆసరా పింఛన్లను పంపిణీ చేస్తున్నారని అన్నారు. రైతులకు సైతం 24 గంటలు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి రైతులకు భారాన్ని తొలగించిన ఘనత సీఎం కేసీఆర్ దేనన్నారు. అందుకే ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీకార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ,నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు సైతం అనునిత్యం ప్రజల మధ్యనే ఉండి బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రతి పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాల్సిన అవసరం మనందరిపై ఉందని వారు సూచించారు.

## ఎమ్మెల్యే సుమన్ అనుచరులతో
# నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారు

- ఫ్లెక్సీలు చించి రాక్షసానందం పొందుతారా..?
- బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు పన్నినా.. కాంగ్రెస్ ప్రజల గుండెల్లోనే ఉంటుంది
- కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్‌బాబు

మందమర్రి, ఆగస్టు 5 (మనం న్యూస్): ప్రత్యర్థి పార్టీల ఫ్లెక్సీలను చించివేయిస్తూ ఎమ్మెల్యే బాల్క సుమన్ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజా రమేష్ మండిపడ్డారు. ఎన్ని కుట్రలు పన్నినా, ఎంత దిగజారుడు రాజకీయాలు పాల్ప డినా, కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. శనివారం చెన్నూరు నియోజకవర్గంలోని మందమర్రి పట్టణంలో డాక్టర్ రాజా రమేష్ యువసేన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బిఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచరులు తొలగించారని పేర్కొంటూ కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లా డుతూ ఓటమి భయంతోనే సుమన్ అనుచరులు కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగిస్తున్నారని వ్యాఖ్యానించారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ చెన్నూరు నియో జకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రాజా రమేష్ బాబు బలపడుతున్న క్రమంలో రానున్న ఎన్నికల్లో ఓటమి భయం తో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు ఫ్రేమ్స్ తో సహా ఎత్తుకుపోవడం సుమన్ అనుచరుల దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. రమేష్‌బాబుకు ప్రజల్లో పెరుగుతోన్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఘటనకు పాల్పడ్డ నిందితులపై పోలీసులు బాధ్యతాయుతంగా విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మండల ప్రెసిడెంట్ కడారి జీవన్, సేవాదళ్ ఉపాధ్యక్షులు పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మెంగని రామస్వామి,ముల్కల సుధీర్, హరీష్, రంగనాథ్, రాజేష్, పాసికంటి హరి, జమ్మలపురి సత్తన్న, ప్రకాష్, ఉప్పలపు సురేష్, కిరణ్ కుమార్,రమేష్, శ్రీకాంత్, చిన్న, శేకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## వర్షాకాలంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- సర్పంచ్ అజ్మీర బన్సీలాల్



గార్ల, ఆగస్టు 05, (మనం న్యూస్): వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ కోరారు. శనివారం నాడు జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల లీడర్ అశ్వినీ ఆద్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో పరిసరాల పరిశుభ్రతపై కళాకారులు పాటలు పాడుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రవీందర్, ఎంపిఒ రజనీ,ఈఓ కుమారస్వామి కళాకారులు బండ వెంకన్న, రాజమౌళి, మిమిక్రీ సురేష్, కొమెరే వెంకన్న, జిన్నా, భరత్, కవిత, సింధు, డప్పు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని అప్పగించిన పోలీసులు



మహబూబాబాద్, ఆగస్టు 05 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్ లో తప్పిపోయిన బాలుడిని తన తండ్రికి అప్పగించారు. టౌన్ ఎస్ఐ దీపిక తెలిపిన వివరాల ప్రకారం.. గత మూడు నెలల క్రితం మహబూబాబాద్ పట్టణానికి చెందిన చిట్యాల గోపాల్ నగర్ కాలనీకి చెందిన ఎస్ కె గౌస్ తన కుమారుడు మానసిక పరిస్థితి బాగోలేక తప్పిపోయాడని ఫిర్యాదు చేశాడని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా చతిస్ గడ్ రాష్ట్రంలోని భస్తర్ జిల్లా జగల్దర్ పూర్ లో తిరుగుతున్నట్లు సమాచారం అందడంతో టౌన్ సిఐ సతీష్ కుమార్ అక్కడ పోలీసులకు ఇన్ఫర్మేషన్ చేసి బాలుడిని తీసుకురావడానికి మహబూ బాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సుదీర్‌ను పంపించారు. సుధీర్ మహబూబాబాద్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి సిఐ సతీష్ కుమార్ ఎస్సు దీపిక ఆధ్వర్యంలో శనివారం తండ్రి గౌస్‌కు అప్పగించారు.

## ట్రాక్టర్ బోల్తా పడి యజమాని మృతి

- దిక్కుతోచని పరిస్థితిలో కుటుంబ సభ్యులు
- రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి
- ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు



పెద్దవంగర, ఆగస్టు 5 (మనం న్యూస్): ఒక వ్యక్తి కూలి పని చేస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడింది ఇంటి యజమాని మరణించగా కుటుంబానికి పెద్దదిక్కు కరువైన సంఘటన వడ్డెకొత్తపల్లిలో చోటు చేసుకుంది, గత మూడు రోజులకు క్రితం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి సొంమల్లు(45) తన భార్య, ఇద్దరు పిల్లలతో కూలి పనుల నిమిత్తం మహబూబాబాద్ లో నివాసం ఉంటున్న సందర్భంలో బుధవారం రోజున కూలి పని చేస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడి మరణించడం జరిగింది, ఇంటి యజమాని మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో అరణ్య రోదనలతో వారి యొక్క ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు, రేక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితులలో ఇంటి యజమాని చనిపోవడం ఎంతో దురదృష్టకరమని, మాకు ఎవరైనా సహాయం చేసి మమ్మల్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## గుండెపోటుతో యువకుడి మృతి



పెద్దవంగర, ఆగస్టు 5, (మనం న్యూస్): మండలంలోని బొమ్మకల్లు గ్రామపంచాయతీ పరిధిలోని కండియా తండాకు చెందిన ధరావత్ సురేష్(29) శనివారం రోజున ఉదయం 8 గంటలకు గుండె పోటుతో మరణించారు. మరణ వార్త విన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చార్చి, ఆర్థిక సాయం అందించారు,. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, సర్పంచ్ జగ్గు నాయక్,వార్డు సభ్యులు ధరావత్ శంకర్, బద్రు నాయక్, బీసు హరికృష్ణ, అనపురం శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, పొడిశెట్టి సైదులు, దుంపల శ్యామ్, వేణుగోపాల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో వట్టిపోతున్న ఉపాధి రంగం

- యువతను విస్మరిస్తున్న పాలకులు




ఖమ్మం, ఆగష్టు 5 (మనం న్యూస్) : దేశంలో పాలకులనిర్లక్ష్యం, ముందు చూపుతనం లేని కారణంగా ఉపాధి కల్పన రంగాలు వట్టిపోయాయని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ధర్మేంద్ర ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధి రంగాలకు సంబంధించి పాలకులు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చ లేకపోయారని దీనితో నిరుద్యోగం గణనీయంగా పెరిగిందన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఖమ్మంజిల్లా కౌన్సిల్ సమావేశం శనివారం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ గౌస్పషా అధ్యక్ష తన గిరిప్రసాద్ భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ధర్మేంద్ర మాట్లాడుతూ దేశ జనాభాలో 80 శాతం ఉన్న యువతను మోడీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. ఒక పక్క ప్రభుత్వ సెక్టారులో ఉద్యోగాల సంఖ్యను కుదిస్తూ ప్రైవేటీకరణ చేస్తున్న క్రమంలో ఉద్యోగాలు కోల్పోతున్నారని మరో పక్క ప్రైవేటున ఉద్యోగాల కల్పన జరగడం లేదన్నారు. రిటైర్మెంట్లే కానీ రిక్రూట్మెంట్లు లేని పాలనలో గడచిన తొమ్మిదేళ్లలో నిరుద్యోగం రెండు రేట్లు పెరిగిందని ధర్మేంద్ర తెలిపారు. ఉపాధి లేకపోవడంతో యువత నైరాశ్యంలోకి వెళ్తుందని ఇది భవిష్యత్ భారతానికి మరింత ప్రమాదమని ఆయన హెచ్చరించారు. కేంద్రం పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వ తీరు భిన్నంగా లేదని కేసీఆర్ కూడా యువతను మోసం చేస్తున్నారని ఆరోపించారు. 2018 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ ఇప్పటి వరకు నెరవేర లేదన్నారు. సాఫ్ట్వేర్ రంగంలో జరుగుతున్న రిక్రూట్మెంట్లను చూసి కేటిఆర్ సంకలు గుద్దుకుంటున్నారని ధర్మేంద్ర తెలిపారు. యువతను విస్మరించిన ఏ పాలకులను దేశ ప్రజలు క్షమించ లేదని ఇప్పుడు కూడా క్షమించబోరని ఆయన తెలిపారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం జిల్లా ఇంచార్జి సిద్ధినేని కర్ణకుమార్ ప్రసంగించగా జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు మద్దోజు శ్రావణ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గనాపారపు ఉపేందర్, భూక్యా రవీందర్, మల్లెబోయిన ఉపేందర్, ఎం. యుగంధర్, జిల్లా సహాయ కార్యదర్శి మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి, కోటేశ్వరరావు, కోశాధికారి కొల్లి రవి తదితరులు పాల్గొన్నారు.


## ఇక ఏజెన్సీ ప్రాంత రైతులకు తనఖా రుణాలు



దమ్మపేట, ఆగష్టు 5 (మనం న్యూస్) : అశ్వారావుపేట నియోజకవర్గంలోని గత మూడు యేళ్లుగా ఏజెన్సీ ప్రాంతంలోని రైతులకు వ్యవసాయ, విద్యా ఋణాలు అందక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు ఆ అవకాశం కలిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు తెలిపారు. రైతుల ఇబ్బందులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్‌కు, వ్యవసాయ సహకార శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి, రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర రెడ్డికి, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మేచ్చా నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లినట్లు వారు తెలిపారు. ఈ ఇబ్బందులను గుర్తించి దీనిపై ధరణి పోర్టల్ లో బ్యాంక్ తనఖా ఆప్షన్ కల్పించారని తెలిపారు. ఇక నుండి ఏజెన్సీ ప్రాంతంలోని వ్యవసాయ భూములకు తనఖా ద్వారా ఆ యా రైతులకు వ్యవసాయ ,విద్యా ఋణాలు పొందడానికి అవకాశం కలిగినదని తెలిపారు. ఇప్పటి నుండి అధిక వడ్డీతో ప్రైవేటు ఋణాలు తీసుకోవలసిన ఇబ్బందులు రైతులకు తొలగిపోయాయని, రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. .దరణిలో తనఖా ఆప్షన్( ఇచ్చికం ) కల్పించడానికి సహకరించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ కు, వ్యవసాయ సహకార శాఖ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి, రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర రెడ్డి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రైల్వే స్టేషన్ల అభివృద్ధికి నిధులు

- ఖమ్మం, కొత్తగూడెం, మధిర రైల్వే స్టేషన్లకు రూ.25 కోట్లు చొప్పున మంజూరు
- ఎంపీ నామ నాగేశ్వరరావు వెల్లడి



ఖమ్మం, ఆగస్ట్ 05 (మనం బ్యూరో): ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు రైల్వే స్టేషన్ల అభివృద్ధికి, కనీస సదుపాయాల కల్పనకు సత్వరమే నిధులు విడుదల చేయాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు పలు విడతలుగా రాసిన లేఖకు స్పందనగా, రైల్వే శాఖ నిధులు విడుదల చేసిందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ స భ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం, మధిర, కొత్తగూడెం రైల్వే స్టేషన్ల అభివృద్ధికి ఈ నిధులు విడుదలయ్యాయని చెప్పారు. ఒక్కో రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.25 కోట్లు చొప్పున నిధులు కేటా యించారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ని మిగతా రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కూడా ఒక్కో దానికి రూ.10 కోట్లు చొప్పున మంజూరుకు రైల్వే మంత్రి హామీ ఇచ్చారని నామ పేర్కొ న్నారు. రైల్వే జెడ్ ఆర్యూసీసీ సభ్యునిగా రెండోసారి భాద్యతలు తీసుకోగానే పలు విడతలుగా రైల్వే మంత్రితో భేటీ అయి, సమ స్యలు నివేదించి, లేఖలు అందించానని చెప్పారు. కోరగానే ఖమ్మం జిల్లాలోని రైల్వే స్టేషన్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన రైల్వే మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నామ నాగేశ్వరరావు చెప్పారు.

# సమస్యలతో కునారిల్లుతున్న సంక్షేమ వసతి గృహాలు

- ఎనిమిది నెలలుగా డైట్ బిల్లు లేక వార్డెన్ల అవస్థలు
- చాలీచాలని మెస్ చార్జీలతో విద్యార్థుల అర్ధాకలి
- దోమలకు కేరాఫ్ అడ్డాగా వసతి నిలయాలు
- కేవీపీఎస్ సర్వేలో వెల్లడైన హాస్టల్లో దుస్థితి





ఖమ్మం, ఆగష్టు 05 (మనం బ్యూరో) : సమస్యలతో సహవాసం చేస్తూ సంక్షేమ వసతి గృహాలు కునారిల్లుతున్నాయని, గత ఎనిమిది నెలలుగా డైట్ బిల్లులు రాకపోవడంతో వార్డెన్లు అప్పులు తెచ్చి హాస్టళ్లనున డుపుతున్నారని, చాలీచాలని మెస్ చార్జిలతో విద్యార్థులు అలమటిస్తున్నారని, దోమల నివారణ చర్యలు చేపట్టకపోవడంతో దోమలకు కేరాఫ్ అడ్డాగా వసతి నిలయాలు ఉన్నాయని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. శుక్ర, శనివారాల్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్పి క్యాంపులోని ప్రీ మెట్రిక్ బాల, బాలికల వసతి గృహాలను, ఆనంద నిలయాలను కెవిపిఎస్ జిల్లా ప్రతినిధి బృందం స్వయంగా వెళ్లి విద్యార్థులను, అధికారులను ప్రత్యక్షంగా కలిసి సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో వచ్చిన సమస్యలపై మనోహర్ మాట్లాడుతూ స్థానిక జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంపులో ఎస్సీ బీ హాస్టల్ యొక్క పురాతన ప్రహరీ గోడ కూలిపోయి సంవత్సరాలు గడుస్తున్న నేటికీ గోడ నిర్మాణం చేపట్టడంతో పందులు, కుక్కలు, విషపురుగులు వస్తున్నాయని దీంతో భయబ్రాంతులకు గురవుతున్నామని మా సర్వే వద్ద విద్యార్థులు వాపోయారని, తక్షణమే ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు చేపట్టాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. దోమల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రస్తుత వర్షాకాల సీజన్ కాలంలో విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని, తక్షణమే ప్రతి హాస్టళ్ళకు దోమల జాలీలు పెట్టాలని, దోమతెరలు, జెట్ కాయిల్స్ ఇవ్వాలని, పరిసరాల శుభ్రతకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. గతంలో ఇచ్చిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ లు ఏ హాస్టల్లో కూడా కనిపించడం లేదని అవి రిపేర్లు వచ్చాయని స్టోర్ రూమ్‌లో పడేసామని సిబ్బంది చెప్తున్నారు. పర్మినెంట్ హెచ్ డబ్ల్యూ ఓలు, సిబ్బంది లేకపోవడంతో ఇంచార్జిలతో, జూనియర్ అసిస్టెంట్లతో, ఔట్సోర్సింగ్ సిబ్బందితో హాస్టల్స్ నడవడంతో విద్యార్థుల రక్షణ, సంక్షేమం కరువైందని వారు విమర్శించారు. పెండింగ్ లో ఉన్న కాస్మొటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని, ప్రస్తుతం కేవలం బాలురకు 62, బాలికలకు 55, 75 రూపాయలు ఏ మాత్రం సరిపోవడం లేదని తక్షణమే కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్ మెయింటెనెన్స్‌కి నిధులను పెంచి ఇవ్వాలని, విద్యార్థుల భాగోగులకు అధికారులు అండ ఇవ్వాలని, సరైన పౌష్టికాహారం అందించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేనియెడల జిల్లా మొత్తం హాస్టల్లో సర్వే చేసి వచ్చిన సమస్యలపై కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టనున్నట్లు వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు బొట్ల సాగర్ , నగరికంటి చిరంజీవి, పట్టణ నాయకులు గుమ్మడి బిక్షం, జగ్రిపోతుల కిరణ్, గొర్రెముచ్చు శాంతయ్య, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంల శ్రమను త్యాగాన్ని గుర్తించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా
- 16 ఏండ్లుగా సేవలందిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
- ఉద్యోగ ప్రకటనను రద్దు చేయాలి
- ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 5 (మనం ప్రతినిధి) : పదహారేండ్లుగా ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంల శ్రమను, త్యాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం ఎదుట బైటాయించి పెద్ద ఎత్తున ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందించి తమ డిమాండ్లు వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తూ ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యమవుతున్నారన్నారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవలందించారని, అనేక మంది సిబ్బంది కరోనా భారిన పడి మత్యువాతపడ్డారన్నారు. రెండో ఎన్ఎంలు తమను క్రమబద్దీకరించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని దశాబ్దాలుగా పోరాడుతున్నా ప్రభుత్వం పెడచెవినపెడుతోందన్నారు. తమను క్రమబద్ధీకరించి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఇటీవల చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపడితే రాష్ట్ర ప్రభుత్వం వారికి సరైన సమాధానం చెప్పకుండా అరెస్టులకు పాల్పడిందని, న్యాయ పోరాటం చేస్తున్న మహిళలను నిర్బంధాలకు గురిచేయడం తగదన్నారు. ప్రభుత్వం టిపిపిఎస్సి ద్వారా విడుదల చేస్తున్న ఉద్యోగ ప్రకటనలో రెండో ఏఎన్ఎంలకు వెయిటేజ్ తగ్గిస్తూ అన్యాయం చేస్తున్నారని, వీరికి వ్యతిరేకంగా విడుదల చేసిన ఉద్యోగ ప్రకటనను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు జిపి కార్యదర్శులను క్రమబద్ధీకరించి, మిడ్డేమీల్స్, అంగన్వాడీ తదితర స్కీమ్ వర్కర్లకు వేతనాలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంల పట్ల ఎందుకు వివక్షత చూపుతుందని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య, రెండో ఏఎన్ఎంలు ప్రియాంక, వీరమ్మ, అరుణ, కోశల్య జీజా బాయి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులకు నేడు శంకుస్థాపన




భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 5 (మనంప్రతినిధి) : నేడు ప్రధాని నరేంద్ర మోడి వర్చువల్ పద్దతిలో భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) రైల్వే స్టేషన్లో 24.40 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సిహెచ్ రాకేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతీయ రైల్వేల ఆధునీకరణ దిశలో భారత ప్రభుత్వ యొక్క నూతన భారతదేశం దిశగా ప్రభుత్వ దృక్పథాన్ని సాకారం చేయడంలో వేగంగా ముందుకు సాగుతున్నాయని ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సిహెచ్ రాకేష్ తెలిపారు. భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) రైల్వేస్టేషన్‌కు సంబంధించి ఇప్పటికే ఆధునీకరణ పనులు జరిగాయని, అందులో భాగంగా 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, ప్లాట్ ఫామ్ మీద అదనపు కవరేజీ, టాయిలెట్ల ఆధునీకరణ, నూతన టాయిలెట్ల నిర్మాణం, వెయిటింగ్ హాల్ ఆధు నీకరణ, స్టేషన్ ఆవరణ సుందరీకరణ, ప్రయాణికులకు అనుకూలంగా సూచికలు, లిఫ్టులు ఎస్కలేటర్, టెలికాం సేవలు తదితర అంశాలలో భద్రాచలం రోడ్డు స్టేషన్లో ఆధునీకరణ పనులు జరగనున్నాయని ఆయన తెలిపారు. రైల్వేస్టేషన్లను ప్రపంచ స్థాయి స్థాపనలుగా తీర్చిదిద్దే పనులు దేశవ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్నాయని, ఈ ప్రయత్నాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్తూ, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆగస్టు 6న దేశవ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 508 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 50 రైల్వే స్టేషన్లు ఉన్నాయని, సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే 4 రాష్ట్రాలలో విస్తరించిందని, అమృత్ భారత్ స్టేషన్ పథకం ( ఎబి ఎస్ ఎస్ ) యొక్క ఈ మొదటి దశలో, తెలంగాణలో 21 స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్లో 15 స్టేషన్లు, మహారాష్ట్రలో 13 స్టేషన్లు మరియు కర్ణాటకలో 1 స్టేషన్కు కలిపి దాదాపు రూ. 2.079.29 కోట్లు రైల్వే మంత్రిత్వ శాఖ రూపొందించిన ఎబిఎస్ఎస్ విధానంలో భాగంగా రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని సాధించాలనే లక్ష్యంగా పెట్టుకుందని రాకేష్ తెలిపారు. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు మరియు రైల్వే స్టేషన్లలో మాస్టర్‌ప్లాన్ ప్రకారం పెంచే విదంగా వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడిందని ఆయన తెలిపారు. భారత ప్రభుత్వం ప్రారంభించిన అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద, దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లు అత్యాధునిక సౌకర్యాలతో పునర్నిర్మించబడుతున్నాయని, భారతీయ వైవిధ్యం యొక్క గొప్పతనాన్ని ప్రదర్శిస్తూ, ఈ పునఃఅభివృద్ధి చేయబడిన స్టేషన్లు నూతన అత్యాధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో పాటు ప్రస్తుత సౌకర్యాలను మెరుగుపరచడం మరియు పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# పూర్వవైభవంతో రాజకీయ చదరంగం

- ప్రారంభించిన 'మడత వెంకట్‌గౌడ్
- ప్రజలతో మమేకం
- తనదైన శైలిలో పావులు కదుపుతున్న వైనం
- ఇల్లందు రాజకీయాల్లో ఇక ఫెనుమార్పులే



ఇల్లందు, ఆగస్టు 05 (మనం న్యూస్) : ఇల్లందు రాజకీయ చదరంగంలో పావులు కదుపుతూ తనదైన శైలిలో ఎన్నికల వ్యూహాలను తలకిందులు చేయడానికి ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మర్తా వెంకట్ గౌడ్ పావులు కదుపుతున్నారు. వెంకట్ గౌడ్ అభిమాని కుమార్ శనివారం తెలిపిన వివరాల ప్రకారం. కొన్ని రోజులుగా స్థబ్దతగా వున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ మళ్ళీ రాజకీయాల్లో వేగం పెంచారు. పట్టణంలో అంబజార్, నెహ్రూ చౌక్ వరకు వ్యాపారులను కలిసారు. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ



మంచి, చెడు మాట్లాడుకున్నారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా ఎప్పటిలాగే కలిసిమెలసి ఉంటున్న వెంకట్ గౌడ్ రాకను చూసి వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వెంకట్ గౌడ్ వెనుక ఆయన అనుచరులు 300 మందితో కలిసి ఆంబజార్ మొత్తం కలియ తిరిగారు. కాగా కొద్దీ మంది వ్యాపారులు తమ అభిమానాన్ని ఎల్లప్పుడూ చాటుకునే విధంగా శాలువలు కప్పి సన్మానించారు. అంబజార్ అభివృద్ధికి వెంకట్ గౌడ్ హయాంలో చేసిన పనులను గుర్తు చేసుకున్నారు. కొంతమంది మరో అడుగు ముందుకు వేసి ఆయన ధీరత్వాన్ని కొనియాడారు. నమ్ముకున్న వారికోసం కడదాకా కలబడి నిలబడ్డ నాయకుడని ప్రశంసించారు. దీంతో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడతపై ప్రజలు చూపిస్తున్న అభిమానంతో వచ్చే ఎన్నికల్లో వెంకట్ గౌడ్ పేరు రాజకీయాల్లో ముఖ్య కేంద్ర బిందువుగా మారే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటు న్నారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు, కార్యకర్తలు కోడి రాజేందర్, మామిడి శివకుమార్ మేకల నగేష్, బొల్లి రాజు, జేమ్స్ విక్కీ ,కోటగిరి రాజేందర్, భరత్, స్వామి, మునాఫ్, శేషు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## కఠోర శ్రమ మాత్రమే న్యాయవాది విజయానికి మార్గం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 5 (మనం ప్రతినిధి) : న్యాయవాది విజయానికి, ప్రగతికి, కఠోరమైన శ్రమ చేయటం ఒక్కటే మార్గమని, దీనికి ప్రత్యామ్నాయం లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ అన్నారు. ఐ.ఎం.ఏ. హాలులో శనివారం జరిగిన న్యాయవాద కార్యశాల ప్రారంభ సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయి కార్యశాలను ప్రారంభించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో జిల్లా జడ్జి ప్రసంగిస్తూ, న్యాయవాదులు వృత్తిలో మెళుకువలు మెరుగుపర్చుకోటానికి ఈ కార్యశాల ఉపయోగపడుతుందని ఆశించారు. జిల్లాలోని న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిత్యం మారుతున్న సమాజంలో మారుతున్న చట్టాలకు అనుగుణంగా న్యాయవాదులు తమ జ్ఞానాన్ని ఎప్పటికప్పుడు తాజా పర్చుకోవాలని ఆయన ఉపదేశించారు. ఈ సభలో ఐ.ఎల్.పి.ఎ. బాధ్యులు శాంసన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.రాధాకృష్ణ, ఇల్లెందు బార్ అసోసిమేషన్ అధ్యక్షులు మామిడి సత్యప్రకాష్, మణుగూరు ఉపాధ్యక్షురాలు సి.హెచ్.సరస్వతి, భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు బండారు అరుణ్ చంద్, తదితరులు ప్రసంగించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి సాహు సంతోష్ లాల్, క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శి యాసా యుగంధర్, మహిళా ప్రతినిధి ఎ.మనోరమ, కార్యక్రమ నిర్వాహకురాలు ఎస్. భానుప్రియ తదితరులు పాల్గొన్నారు. సభా ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్గీయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. నాగరాజు చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.తొలుత న్యాయవాది పి.పి. విఠల్ స్వాగతం పలుకగా, కాసాని రమేష్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యశాల శనివారం, ఆదివారం రెండు రోజులు నిర్వహించబడుతున్నదని తెలిపారు.

## మరో మారు రైతులను మోసపోకండి

- రైతు కూలీలతో కలిసి నాటు వేసిన మాజీ ఎమ్మెల్యే పాయం



మణుగూరు, ఆగష్టు 5 (మనం న్యూస్): మణుగూరు మండల పరిధిలోగల కూనవరం గ్రామంలో మాజీ ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు పర్యటించి రైతు యాజమాన్యంతో వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ రైతు కూలీలతో కలిసి నాటు వేశారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత వ్యవసాయదారులకు కష్టాలు వచ్చాయని, కనీసం రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేని ప్రభుత్వం మనకు వద్దంటూ ఎనిమిది సంవత్సరాలుగా గుర్తుకురాని రైతుల రుణమాఫీ ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఆర్ ఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్ప గుర్తుకురాలేదన్నారు. మరో మారు రైతులను మోసం చేయడానికి లక్ష అప్పు ఉన్న రైతులందరికీ రుణమాఫీ అంటూ మాయ మాటలు చెబుతూ రైతుల ఓట్ల కోసం మరో మారు మారువేషంలో వస్తున్నాడంటూ కేసీఆర్‌పై మండిపడ్డారు. రాబోయే రోజుల్లో రైతులను కాపాడే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, ఉప సర్పంచులు పుచ్చకాయల శంక ర్, గోరంట్ల కనకయ్య, ఎస్కే బాజీ, వెంకట్రావు గౌడ్, తరుణ్ రెడ్డి, నాయకులు టివి సుబ్బారెడ్డి,నిట్ట జీవరత్నం,పాల్వంచ రాములు, మాదాడి రాజేష్, బల్లెం సురేష్, ఎస్కే మైబూబ్ పాష, కటుకురి శ్రీనివాసరావు, చింతల కృష్ణ, సుర రాజు, బత్తుల నవీన్, కారం నాగేంద్రబాబు, కోడి అశోక్, బడిష నాగేశ్వరరావు, కుర్రి కృష్ణ, కుర్రి నారాయణ, నిరుడు మోహన్, తదితరులు పాల్గొన్నారు.


# కదం తొక్కిన గ్రామ పంచాయతీ కార్మికులు

బోధన్, ఆగస్టు 5, (మనం న్యూస్): గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం తీరుకు నిరసనగా శనివారం బోధన్ డివిజన్ పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం, రైల్వే గేట్, అంబేద్కర్ చౌరస్తా, మున్సిపల్ కార్యాలయం మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘాల జేపీసీ నాయకులు నూర్జహాన్ బేగం, బి మల్లేష్,ఖాజా మైనొద్దీన్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయడం లేదని, రాష్ట్రంలో ఇతర రంగాలలోని కార్మికులకు, ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం ఇస్తున్న మాదిరిగా గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలను పెంచి ఇవ్వటానికి ప్రభుత్వానికీ ఉన్న ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు గురించి వారి ఉద్యోగ భద్రత గురించి కార్మికుల డిమాండ్లపై చర్చించి ఒక ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామపంచాయతీ కార్మికుల ఉద్యమాన్ని ఇంకా తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల జేపీసీ నాయకులు జంగం గంగాధర్, జే. శంకర్ గౌడ్, నన్నెసాబ్, సాగర్, జే పీ గంగాధర్, డి. పోశెట్టి, శ్రీను, సాయులు, గంగాధర్, డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన




కారోబార్లు, బిల్ కలెక్టర్లు, కార్మికులు సిబ్బంది ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్ఓసీ అందించిన మంత్రి వేముల



వేల్పూర్, ఆగస్టు 5 (మనం న్యూస్): వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన కె.మల్లారెడ్డి పక్షవాతానికి గురై నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కోసం చేరారు. ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా మంత్రి దృష్టికి తీసుకు రాగా మెరుగైన చికిత్స కొరకు రెండు లక్షల రూపాయల విలువ చేసే ఎల్ఓసి కాపీని బాధితుని కుటుంబ సభ్యులకు హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో శనివారం అందజేశారు.

## ఆర్టీసీ కార్మికుల నిరసన



బోధన్, ఆగస్టు 05 (మనం న్యూస్): ఆర్టీసీ కార్మికులను విలీనం చేయాలనే నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును గవర్నర్ తమిళ సై ఆమోదించకలేదని నిరసిస్తూ ఆర్టిసి కార్మికులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటల వరకు డిపో ఎదుట కార్మికులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు రవిశంకర్ గౌడ్, కార్మిక సంఘం నాయకులు సంజీవరెడ్డి,సుదర్శన్,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన తహసీల్దార్



ఆర్మూర్ రూరల్, ఆగస్టు 5 (మనం న్యూస్): రాబోయే శాసనసభ ఎన్నికల కోసం మండలంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ శ్రీకాంత్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణంతో పాటు మండలంలోని ఇస్సాపల్లి, రాంపూర్, చేపూరు గ్రామాల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఆయన అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అశోక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

బీంగల్, ఆగస్టు 5 (మనం న్యూస్): వివిధ రకాల వ్యాధులతో బాధ పడుతూ హైదరాబాద్, నిజామాబాద్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం తీసుకున్న పలువురికి మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బడా భీంగల్ గ్రామానికి చెందిన పోసానికి లక్షా 25 వేల రూపాయలు, కుప్కల్ గ్రామానికి చెందిన పావని కి 25 వేల రూపా యలు, లింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్ రాజుకు 19,500, పిప్రి గ్రామానికి చెందిన ఎం.అంజయ్యకు లక్షా 50వేలు, ఎస్.సుధీర్‌కు 30వేల500, నడిపి గంగా రాంకు 30 వేలు, పురాని పెట్ గ్రామానికి చెందిన గిరిజాబాయి కి 60 వేలు, ముచ్కూర్ గ్రామానికి చెందిన పి.గంగ వ్వకు 38 వేలు, సుజాతకు 32వేల500, నర్సయ్యకు 35 వేలు, మెండోరా గ్రామానికి చెందిన తులసీదాస్‌కు లక్ష రూపాయలు, ముత్యంకు 24 వేల రూపాయలు, ఎండి.ముంతాజ్ తబస్సుమ్‌కు 31వేలు, పల్లికొండ గ్రామానికి చెందిన ఎస్.సంజనకు 53వేలు, శ్రావణి కి 22వేల500, కారేపల్లి గ్రామానికి చెందిన బిక్యా నాయక్ కి లక్షా 60వేలు, కిషన్‌కు 24 వేలు, ఎన్.జ్యోతి కి 53 వేలు, జాగిర్యాల్ గ్రామానికి చెందిన జి.శ్రావణి కి 16 వేలు, రహత్ నగర్ గ్రామానికి చెందిన బి.అనసూయకు 20వేల500, చేంగల్ గ్రామానికి చెందిన ఎం.గంగమల్లుకు 27వేల500 రూపాయల విలువ చేసే



చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆర్ మహేష్, జెడ్పిటిసి సభ్యులు చౌటుపల్లి రవి, బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షులు దొనకంటి నర్సయ్య, జడ్పి కో–ఆప్షన్ సభ్యులు ఎం.ఎ.మోయిజ్, రైతు బంధు మండల అధ్యక్షులు శర్మ నాయక్, ఏఎంసీ చైర్మన్ గునవీర్ రెడ్డి, భీంగల్ సొసైటీ చైర్మన్ శివసారి నర్సయ్య, ముచ్కూర్ సొసైటీ చైర్మన్ మాలవత్ వెంకటేష్ సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే షకీల్



బోధన్, ఆగస్ట్ 5 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు ఋణమాఫీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన సందర్భంగా బోధన్ శాసనసభ్యులు షకీల్ అమేర్ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం జిల్లా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో కలిసి కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన షకీల్, పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్మూర్ పట్టణాభివృద్ధి రూ.30 కోట్ల నిధులు మంజూరు

- కేటీఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



ఆర్మూర్, ఆగస్టు 5 (మనం న్యూస్): ఆర్మూర్ పట్టణా భివృద్ధికి ముప్పై కోట్ల రూపాయల నిధులను జారీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లో కెటిఆర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. కాగా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పలు సంద ర్భాల్లో మంత్రి కేటీఆర్ ను కలిసి ఆర్మూర్ మునిసిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని పలు మార్లు విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా నిధులను మంజూరు చేస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు రూ.30కోట్లను మంజూరు చేసిన కేటీఆర్ మాట నిలుపుకున్నారు. ఇదిలా వుండగా ఈ నిధులతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు కూడా సిద్ధమయ్యాయి. ముఖ్యంగా ఆర్మూర్ పట్టణంలోని గుండ్ల చెరువు, మల్లారెడ్డి చెరువు, పెర్కిట్ చెరువులను మినీ ట్యాంక్ బండ్ లుగా అభివృద్ధి చేయనున్నారు. అలాగే ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. నిధుల మంజూరుపై ఎమ్మెల్యే జీవన్ రెడ్డి స్పందిస్తూ మంత్రి కేటీఆర్ చొరవతోనే 30 కోట్ల నిధులు వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు.ఈ నిధులతో ఆర్మూర్ పట్టణాన్ని తీర్చిదిద్దుతామన్నారు.

## ఎస్సారెస్పీలో పడి ఇద్దరు బీటెక్ విద్యార్థుల మృతి

- మంత్రి వేముల విచారం



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 5 (మనం న్యూస్): ఎస్సారెస్పీ పర్యటన కోసం వచ్చి ప్రమాదవ శాత్తు కాకతీయ కాలువలో పడి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బిటెక్ విద్యార్థులు ప్రణవ్ రావు, వేణు యాదవ్‌లు మృత్యు వాతపడ్డారు. ఈ ఘటన పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. సంఘటనకు సంబం ధించిన వివరాలను ఎస్సారెస్పీ అధికారులతో ఫోన్లో మాట్లాడి తెలుసు కున్నారు. ఎస్సారెస్పీ నుంచి కాలువల్లో దిగువకు విడిచే నీటి ప్రవాహ ఉధృతి ఎక్కువగా ఉంటుందని అలాంటి ప్రాంతాలకు ప్రజలెవరూ వెళ్లొద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. సరదా కోసం నీటిలో దిగే సాహసం చేయొద్దని కోరారు. కెనాల్ వద్ద ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆర్డీఓ, తహసీల్దార్‌లకు సన్మానం



ఆర్మూర్, ఆగస్టు 5 (మనం న్యూస్): ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆర్డీఓ వినోద్ కుమార్, తహసిల్దార్ శ్రీకాంత్ లను నవనాథపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు సాత్ పుతె శ్రీనివాస్, అధ్యక్షుడు డాక్టర్ సుంకరి గంగా మోహన్, ఉపాధ్యక్షుడు పార్థెం సంజీవ్, మాజీ అధ్యక్షుడు మంచిర్యాల నరేందర్ లు ఆర్మూర్ ఆర్డీఓ, తహసిల్దార్ కార్యాలయాలలో శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇట్టడి మోహన్ రెడ్డి, విన్సెంట్, నరేందర్. శ్రావణ్, మిరియాల వెంకటేష్ గుప్తా, వంశీ, గోజూరు మహిపాల్, షికారి శ్రీనివాస్, రాంపూర్ శ్రావణ్, బారడ్ గణేష్, వినోద్ కుమార్, లిక్కి శ్రావణ్ కుమార్, సురేష్ బాబు, దినేష్, మహేష్, గటడి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## 12న ఉద్యోగులు, ఉపాధ్యాయులు చలో హైదరాబాద్

కోదాడ, ఆగష్టు 05, మనం న్యూస్: సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ టిఎస్ సిపిఎస్ఇయూ కోదాడ డివిజన్ శాఖ సారధ్యంలో ఈ నెల 12 న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు జిల్ల ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు,డివిజన్ అధ్యక్షులు పిడమర్తి అంకులయ్య తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలో సిసి రెడ్డి స్కూల్ కేంద్రంలో ఎఫ్ ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం లోమట్లడుతూ ఉద్యోగులు,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.రానున్న సాధారణ ఎన్నికలకు ముందే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ,సామాజిక భద్రత,గ్యారంటీ లేని సిపిఎస్ ను రద్దు చేసి 2 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలకు మేలు చేసే విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇట్టి కార్యక్రమాల్లో ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కేంద్రం డైరెక్టర్ ఎం రామారావు, ఇన్చార్జులు వసంత, శ్రీనివాస రావు రిసోర్స్ పర్సన్స్ హమీద్, రవీంద్రరావు, సైదయ్య, శ్రీనివాసరావు సిపిఎస్ యూనియన్ కోదాడ మండల డివిజన్ బాధ్యులు




ముక్తార్, శేఖర్, సైదిరెడ్డి, సరిత, స్రవంతి, రమాదేవి, జాన్సి, ధనలక్ష్మి, సత్యవతి, అనంతగిరి, కోదాడ మండలం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బజారు మృతి బాధాకరం

- 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి ఆగస్టు 5(మనం న్యూస్): చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన ఆలంపల్లి బజారు అకాల మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం పొలెపల్లి రాంనగర్ గ్రామంలో బజారు మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్దం జోగయ్య, ఉప సర్పంచ్ ఈరటి పద్మ శేఖర్, బాదేపల్లి నిరంజన్, కొడిదూటి ముత్యాలు, వెంకటంపేట వెంకటేష్, పిట్టల శాయిలు, ఈరటి చిన్న శేఖర్, పడకంటి బాలరాజు, కొప్పుల యాదయ్య, ఈద రాములు ఎనిమిది అబ్బయ్య, పొలె చంద్రయ్య, ఆరెకంటి చంద్రయ్య, ఆలంపల్లి వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల రాములు, గ్రామస్తులు తదితరులున్నారు.

# కార్మికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

- మున్సిపల్ వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు

హుజూర్‌నగర్, ఆగష్టు 5, మనం న్యూస్: అన్ని వర్గాల కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణ టీఆర్ఎస్ అను బంధ వంటమాస్టర్ల కార్మిక సంఘం యూనియన్ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్ రావు, టీఆర్ఎస్‌కేవి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ పాల్గొని మాట్లాడారు. యూనియన్ సభ్యురాలైన కాసరి నాగమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె యూనియన్ సభ్యత్వం తీసుకోవడం ద్వారా మంజూరైన రూ. 2లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కేఎల్ఎన్



రావు, ఎస్‌కే. బాజీఉల్లా, వంటమాస్టర్ల యూనియన్ సభ్యులు హసీన, జాన్‌బీ, యాదగిరి, బ్రహ్మం, రాంబాబు, సోములు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## శాసన మండలిని సందర్శించిన సర్కారు పాఠశాల విద్యార్థులు

- స్వాగతం పలికిన ఎమ్మెల్సీ కవిత



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 5 (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశా లలకు చెందిన పలువురు విద్యార్థులు శనివారం శాసన మండలిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, వాణిదేవిలు వారికి స్వాగతం పలికారు. విద్యార్థులతో ముచ్చటించిన కవిత మండలి పనితీరును గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ విద్యార్థులు మండలి పనితీరు తెలుసుకోవడంతో ప్రజాసేవపై ఆసక్తి పెరుగుతుందన్నారు.

## ఇంటింటికి కాంగ్రెస్

- సమస్యలు తెలుసుకుంటున్న దైద రవీందర్

నకిరేకల్, ఆగష్టు 05, (మనం న్యూస్): నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రగతికి సోపానాలు అనే కరపత్రంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్యారెంటీ గా అమలు చేయబోయే పథకాలను కరపత్రం ద్వారా ఇంటింటికి చేరవేసే కార్యక్రమం మొదలు పెట్టి గడపగడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి సమస్య తన ఇంటి సమస్యలానే పరిష్కరిస్తామని హామీ ఇస్తూ,కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ 10 వార్డు అధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న, శ్రీను, తాటికొండ వెంకన్న, రామలింగం,కోటయ్య, పరమేషం, రావిరాల జానయ్య, పెద్ది బిక్షం, చామల వెంకన్న, యండి యూసుఫ్, దీకొండ ధనమ్మ, చనగోని రాజశేఖర్ గౌడ్, నర్సింగ్ మహేష్ గౌడ్, దైద సురేష్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, చెరుపల్లి సైదులు, రమాకాంత్, కందికంటి భాస్కర్, చనగోని నాగరాజు, వంటెపాక ప్రసాద్, శేఖర్, పెట్టేటి వెంకటేష్,ముషం రమేష్,జానీ,నల్గొండ మహేష్ ,పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్‌కు అంతరాయం

సూర్యాపేట టౌన్ ఆగష్టు 05 మనం న్యూస్: సూర్యాపేట 1వ పట్టణంలో విద్యుత్ తీగలకు అడ్డుగా చెట్లు పెరగటంతో నేడు విద్యుత్ కు అంతరాయం కలుగనున్నట్లు అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతినగర్, గిరినగర్, వాణిజ్య భవన్, రామలింగేశ్వర థియేటర్ ఏరియాలలో ఉదయం 08:30 నుండి 01:00 గం.వరకు అంతరాయం కలుగనుట్లు పేర్కొన్నారు.

## రాజన్న కోడెల తరలింపు

వేములవాడ, ఆగస్ట్ 5 (మనం న్యూస్): వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామికి భక్తులు సమర్పించిన కోడెల సంరక్షణ కోసం శని వారం వివిధ గోశాలలకు తరలించారు. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా రాజపేట మండలం చల్లూర్ సహయోగ ఆర్గనైజేషన్‌కు నాలుగు కోడెలను అధికారులు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ జి.నరసింహా మూర్తి, సీనియర్ అసిస్టెంట్ వి.శ్యామ్, రికార్డ్ అసిస్టెంట్ జి.శంకర్‌లు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 05, (మనం న్యూస్) : పట్టణంలోని శ్రీ సత్య సాయి బాబా సేవా మందిరంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి సభ్యులు సాయిరాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి వైద్య శిబిరం ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. కంటి సమస్యలు ఉన్న వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణంలోని రామ టాకీస్ ఎదురుగా శ్రీ సత్యసాయి మందిరంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ధర్నాను జయప్రదం చేయండి



తిరుమలగిరి, ఆగస్టు 05, మనం న్యూస్: ఈనెల 9వ తేదిన జిల్లా కేంద్రంలో 10న హైదారాబాద్‌లో జరిగే మహపడావ్ ధర్నాను జయ ప్రదం చేయాలని ఐఎఫ్‌టియూ రాష్ట్ర సహాయకార్యదర్శి గంట నాగయ్య, ఎఐటియుసీ ఆర్గనైజింగ్ జిల్లా సెక్రటరీ రాజారాం, సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి యాకలక్ష్మి, బిఎఫ్‌టియు జిల్లా నాయకులు చామకూరి నర్సయ్యలు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని వంగపెల్లి నర్సయ్య ఫంక్షన్ హాలులో తుంగతుర్తి ప్రాంతీయ రౌండ్ టెబుల్ సమావేశం ఆ సంఘాల నేత లు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌గా ముందుకు తెచ్చిన నరేందర్‌మోడీ ప్రభుత్వం శ్రమ దోపిడికి, కార్మికులను గురి చేస్తుందని విమర్శించారు. దేశంలో 142 కోట్ల జనాబా ఉంటే అందులో 35 కోట్లకు పైగా అసంఘటిత కార్మికులు ఉన్నారని గుర్తు చేశారు. కార్మిక సంక్షేమం కోసం ఎలాంటి చట్టాలు, హక్కులు జీవోలను తీసుకురాకుండా దుర్భరమైన జీవితా లను కార్మికులు గురిఅవుతున్నారని, కోట్లాది రూపాయలు దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతునాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘాల నాయకులు సైదులు, మధు, వెంకటేశ్వర్లు, కృష్ణ, రామస్వామి, పున్నయ్య, రఫీ, జనార్ధన్, నర్సిరెడ్డి, మధు, రమే ష్, నర్సయ్య, కలింగం, ఉపేందర్, బిక్షం, తదితరులు పాల్గోన్నారు.

## ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైంది



పెన్‌పహాడ్, ఆగస్టు 05, మనం న్యూస్: రాష్టంలో అధికారంలోకి వచ్చిన సిఎం కేసిఆర్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని తెలంగాణ జనసమితి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి గోపి విమర్శించారు. శనివారం మండల పరిధిలోని గాజుల మోల్కాపురం గ్రామంలో తెలంగాణ జాతిపిత జయశంకర్ జయంతిని పురస్కరించుకుని చేపట్టే యాత్రను జయప్రదం చేయాలని యాత్ర గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ..... రాష్టంలోనే కాక నియోజకవర్గంలో మంత్రి జగదీష్‌రెడ్డి సైతం సమగ్ర అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనను సమకూర్చడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో జనసమితి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చలకూరి నాగరాజు, వీరస్వామి, రాములు, వీరస్వామి పాల్గోన్నారు.

## భద్రాచలం ఉనికికి దెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

అడ్డం వస్తున్నాయని, పంచాయతీ చేద్దామంటే ఇక్కడ కొంత మంది అడ్డుపడుతున్నారని ఎర్రబెల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాచలాన్ని గ్రామపంచాయతీ చేసి అభివృద్ధిలో అన్ని గ్రామాల వలే పరుగులు పెట్టిద్దామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకున్నారన్నారు. గత అసెంబ్లీ సమావేశంలో బిల్లుపెట్టి గ్రామపంచాయతీ చేయాలని నిర్ణయించామని, భద్రాచలం పరిధిలో 51 వేల కు పైగా జనాభా ఉండటం వలన పరిపాలన సౌలభ్యం కోసం 3గ్రా మ పంచాయతీలుగా చేయాలని నిర్ణయం తీసుకున్నామని, కొంద రు అభివృద్ధి నిరోధకులుగా మారి గవర్నర్ తమిళి సైకి తప్పుడు సమాచారాన్ని ఇచ్చి ఈ బిల్లు ఆమోదించకుండా ఆటంకం కల్పించారని ఎర్రబెల్లి దుయ్యబట్టారు. గవర్నర్ కూడా కాంగ్రెస్, బిజేపి వా రు ఇచ్చిన తప్పుడు సమాచారాన్ని తీసుకొని ఈ బిల్లు ఆమోదించ లేదని, ప్రభుత్వాన్ని సమాచారాన్ని అడిగి ఉంటే బాగుండేదన్నారు. భద్రాచలం ఎన్నికైన ప్రజా ప్రాతినిధ్యం లేక అభివృద్ధికి నోచుకోవ డం లేదని, గ్రామపంచాయతీ తీర్మానం లేదు. లోకల్ ఎమ్మెల్యే అనుమతి లేదని అనడం ఎంతవరకు సమంజసం అని అడిగారు. మొత్తం అసెంబ్లీలో శాసనసభ్యులు తీర్మానం చేసిన లోకల్ శాసన సభ్యుని అనుమతి లేదనడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. మంగపే టలాంటి గ్రామాలు 20, 30 ఏళ్ల నుండి ప్రజా ప్రాతినిధ్యం లేకుం డా ఎంత వెనుకబడి ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు చట్టానికి విరుద్ధంగా 6 మండలాలను ఆంధ్రాలో కలపడం వల్ల ప్రజలు వరదల్లో ప్రాణాలు కోల్పోయారని ఎర్రబెల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఎపి ప్రభుత్వం కరకట్ట నిర్మించలేని పరిస్థి తిలో ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హెలి కాప్టర్ దిగాలంటే ఆంధ్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి వస్తుందన్నారు. అందుకే ఈ బిల్లుకు వ్యతిరేకం చేసి ప్రజల అభివృద్ధిని ఆపవద్దని కోరుకుంటున్నానని సభకు ఎర్రబెల్లి తెలిపారు. అభివృద్ధి కోసం భద్రాచలాన్ని మూడు గ్రామ పంచాయతీలుగా విభజిస్తున్న బిల్లును పున:పరిశీలించగలరని కోరారు.

## బట్ట కాల్చి మీద వేస్తున్నారన్నారు

(మొదటిపేజీ తరువాయి)

గవర్నర్ లేని సమయంలో బిల్లు పంపి ఆమోదించడం లేదని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. బట్ట కాల్చి మీద వేస్తున్నారన్నారు. ఆర్టీసీ కార్మికులకు రెండు పీఆర్సీలు ఇవ్వలేదని తెలిపారు. ఆర్టీసీ కార్మికులు గుండెల్లో బాధను మర్చిపోలేదన్నారు. మహిళా కండక్టర్లను ఇష్టం లేకపోయినా రాజ్‌భవన్ వద్ద ధర్నాకు పంపుతున్నారని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలను బీఆర్ఎస్ ప్రభుత్వం మొక్కుబడిగా నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రజల కోసం సమావేశాలు జరగడం లేదని.. తమ వైపు స్పీకర్ చూడటం లేదని అన్నారు. తాము మాట్లాడితే ఒక వైపు హరీష్‌రావు, కేటీఆర్ దాడి చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయితీ సిబ్బంది జీతాలు రాక ఆందోళన చేస్తున్నారని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి. రజిని
- మహాత్మా జ్యోతిరావు పూలే వసతి గృహం సందర్శన





వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 05 (మనం న్యూస్) : ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి. రజిని విద్యార్థులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే వసతి గృహాలను ఆమె శనివారం సందర్శించి పరిస్థితులను, విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించి మాట్లాడారు. చిన్న పిల్లలు, 14ఏళ్లలోపు పిల్లలు పని చేయడం చట్ట రీత్యా నేరమని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి విద్యార్థి విద్యపై దృష్టి పెట్టి చదువుకోవాలని కోరారు.

భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఈ వయస్సులో ఆకర్షణకు గురి కావద్దని, ఆడ పిల్లలను గౌరవించాలని, 18ఏళ్ల లోపు పిల్లలు బైక్‌లు నడపరాదని, అలా చేయడం వల్ల మీతోపాటు మీ తల్లిదండ్రులకు శిక్షణలు పడతాయన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే కార్లు, బైక్‌లు నడపొద్దని సూచించారు. 18ఏళ్లలోపు పిల్లలకు వివాహాలు చేయరాదని, సెల్ ఫోన్ ద్వారా ప్రయోజనాలు ఉన్నాయి కానీ దానిని అవసరమైన వాటికే ఉపయోగించుకోవాలని, వీటి వల్ల చాలా మోసాలు జరుగుతున్నాయని చెప్పారు. ఆడ పిల్లలను హింసచ వద్దని, ఈ వయస్సులో బాగా చదువుకొని ప్రయోజకులై మీ తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని, జీవితంలో మంచి ఉద్యోగం సాధించి మీ ఆశయాలను నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శివ శంకర్



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 05 (మనం న్యూస్) : ప్రభుత్వం సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శివ శంకర్ డిమాండ్ చేశారు. సెకండ్ ఏఎన్‌ఎంలు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో అక్రమ అరెస్టులకు నిరసనగా ఏఐటియుసి ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్‌హెచ్‌ఎంలో పని చేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలు 15 ఏళ్లుగా పిహెచ్‌సిల్లో పని చేస్తున్నారని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి సెకండ్ ఏఎన్‌ఎంలును పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి, అదికారులకు, మంత్రులకు విన్నవించుకున్నా ఫలితం దక్కలేదన్నారు. ప్రభుత్వం సెకండ్ ఏఎన్‌ఎంలకు సహాయం చేయకపోగా జులై 26న 1520 పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. 2018లో టిఎస్పీఎస్సీ నుండి విడుదల చేసిన నోటిఫికేషన్‌లో 30 మార్కులు వచ్చేలా వెయిటేజీ ఇవ్వడం జరిగిందన్నారు. జులై 26న విడుదల చేసిన నోటిఫికేషన్‌లో కేవలం 20 మార్కులు ఇచ్చారన్నారు. ప్రభుత్వం విఆర్ఏ, పంచాయతీ కార్యదర్శులు, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ పరం చేశారని గుర్తు చేశారు. కరోనా కష్టకాలంఓ అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న ఏఎన్‌ఎంల పట్ల వివక్ష చూపుతుందన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జెసికి అందజేశారు. జెసి స్పందిస్తూ.. మీ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు పంపిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాక శ్రీనివాసులు, సెకండ్ ఏఎన్ఎం, ఈసి ఏఎన్ఎంలు, సెకండ్ ఏఎన్ఎంల జిల్లా నాయకురాలు పర్వీనా, హిమబిందు, యాదాబాయి, బుజ్జీ, ఈసీ, ఏఎన్ఎం, నిరంజనమ్మ, పరిమిల జ్యోతి, రామలింగమ్మ, ఈసీ సెకండ్ ఏఎన్ఎంలు దాదాపు 100 మంది పాల్గొన్నారు.

## కేసీఆర్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

- భారతీయ జనతా పార్టీ



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 05 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ వైఫల్యాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు ప్రకాష్ జవదేవకర్‌లు పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి మీడియా వర్క్ షాప్‌లో వనపర్తి జిల్లా ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం, జిల్లా అధికార ప్రతినిధులు మీడియా ఇన్‌ఛార్జీ పెద్దిరాజు, మనివర్ధన్ సాగర్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. మీడియా వర్క్ షాప్‌లో జాతీయ బిజెపి అధికార ప్రతినిధులు శాలిని వైశాలి, సయ్యద్ జాఫర్ ఇస్తాంలును తీసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలంటే రాబోయే 120 రోజులు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికార ప్రతినిధులు జిల్లా, మండల కేంద్రాల్లో మీడియా వర్క్ షాపులు నిర్వహించి మోదీ రాష్టానికి విడుదలు చేసిన నిధులు, అభివృద్ధి పనులు, కేసీఆర్ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## నేరాలు, శాంతిభద్రదల పరిరక్షణకు నాకబందీ



- జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 05 (మనం న్యూస్): జిల్లాలో నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ కోసం నాకబందీలో భాగంగా రాత్రి 8గంటల నుండి 10 గంటలరకు నిఖీలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి పేర్కొన్నారు. నాక బందీలో జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్ల నందు 23 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయని, 87 వాహనాలు ఎలాంటి డాక్యుమెంట్స్‌లేని వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. 45 ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్న వాటిని సీజ్ చేశామన్నారు. మొత్తం 132 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయగా.. 7 త్రిబుల్ రైడింగ్, 58 ద్విచక్ర వాహనాలకు విత్‌ఔట్ హెల్మెంట్ ఫైన్ వేసినట్లు తెలిపారు.

అదుపులోకి తీసుకున్న వాహనాలను సంబంధిత పోలీస్ స్టేషన్లో ఒరిజినల్ డాక్యుమెంట్స్ చూపించి తమ వాహనాలను తీసుకెళ్లాలని ఎస్పీ ఆదేశించారు. నేరాల నిర్మూలన కోసం ప్రజలకు రక్షణ, శాంతి భద్రల కోసం నాకబందీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా కొత్త వ్యక్తులు గానీ నేరస్తులు గానీ వచ్చే అవకాశం ఉంటుందని నాకబందీతో గుర్తించడం జరుగుతుందని అన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెంట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరూ కలిగి ఉండాలన్నారు. వాహనాలకు సంబంధించిన ధృవపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, సర్టిఫికెట్లు కలిగి ఉండాలన్నారు. ఎవరైనా ప్రజా శాంతికి ఆటంకం కలిగించేలా ప్రవర్తిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని సూచించారు. నాకబందీ తనిఖీల ద్వారా నేరాల రేటు తగ్గుతాయని, ప్రజలకు రక్షణ కల్పించవచ్చని ఎస్పీ తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ



నడిగుడెం ఆగస్టు 05 మనం న్యూస్: సూర్యాపేట జిల్లా దవాఖాన, అంగన్‌వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి డిఎఫ్ఓ సతీష్‌కూమార్ శనివారం మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు, పల్లె దవాఖాన, అంగన్‌వాడి కేంద్రాలను ఆకస్మీక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ మన ఊరు, మనబడి పథకం పనులను పరిశీలించి వెంటనే పనులకు సంబంధించిన బిల్లులు వచ్చే విధంగా కృషి చేస్తానని హమి ఇచ్చారు. చదువుతున్న విద్యార్థుతో పాటు బోధించే ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకుని బోధనపట్ల చర్చించారు. అదే విధంగా మొక్కలు, పెద్దచెట్లపై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఉర్దు పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. రిజిష్టర్ పిల్లల హజర్‌పట్టిక, స్టోర్ రూమ్‌లను క్షున్నంగా పరిశీలించారు. పిల్లలకు గుడ్లు, పౌష్టికాహరం ప్రతి ఒక్కరికి అందేవిధంగా చూడాలని సూచించారు. ఈ తనిఖీలలో ఎంపిడిఓ యాదయ్య, ఎన్‌పిఓ లింగారెడ్డి, హెచ్‌ఎం కనకమ్మ, సర్పంచ్ నాగలక్ష్మి, అధ్యాపకులు నసీమా, ఎఎన్‌ఎమ్ మహేశ్వరీ, సిబ్బంది సైదమ్మ, లక్ష్మి, సునితా, రాము, తదితరులు పాల్గోన్నారు.

## చదువు మనపై మనకు నమ్మకాన్ని కల్పిస్తుంది

- జిల్లా జెడ్పీ ఛైర్మన్ ఆర్ లోక్‌నాథ్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 05 (మనం న్యూస్) : చదువు జీవితాలను, మన ఆర్థిక పరిస్థితిని, మనపై మనకు నమ్మకాన్ని కలిగిస్తుందని జిల్లా జెడ్పీ ఛైర్మన్ ఆర్. లోక్‌నాథ్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. పెద్దమందడి జిల్లా పరిషత్ పాఠశాలను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్‌ను ఆయన సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, ట్రైనింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. చదువు జీవితాలను, మన ఆర్థిక పరిస్థితిని, నడవడికను, వేషధారణ మార్చేస్తుందని, చదువు మనకు పట్టుదల, ఆత్మ విశ్వాసం కలిగేలా చేస్తుందని, మన ఊరు – మన బడిలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు కొనసాగింపుతోపాటు దశల వారీగా డిటిజల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలిక వసతుల ఏర్పాటు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉంటుందని, బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, చదువును కష్టమైనా ఇష్టంతో చదవాలని సూచించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం మెరుగుపడుతుందన్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా, మొక్కలను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. పాఠశాలను తనిఖీ చేసినలో వారిలో జెడ్పీ ఛైర్మన్‌తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## దాసోజు శ్రవణ్‌కు ఎమ్మెల్సీ ప్రకటనపై హర్షం



సూర్యాపేట టౌన్, ఆగస్టు 05, మనం న్యూస్: విశ్వ బ్రాహ్మణులను గుర్తించిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందని జర్నలిస్టు విశ్వబ్రాహ్మణుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాడూరి బ్రహ్మాచారి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దాసోజు శ్రవణ్‌కు ఎమ్మెల్సీని సిఎం కేసిఆర్ ఇవ్వడం ఎంతో హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటినుండి విశ్వ బ్రాహ్మణులు ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారని, అందుకే తొలి శాసన సభ స్పీకర్ సిరికొండ మధుసూదన చారికి రెండు సార్లు ఎమ్మెల్సీని ఇచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్, గుంటకండ్ల జగదీష్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చౌడోజు సాంబచారి, వంగాల వెంకటేష్, రామాచారి పాల్గోన్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృథా

సూర్యాపేట టౌన్, ఆగస్టు 05, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆరోపించారు. శనివారం 29వ వార్డులో చేపట్టిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్ర మంలో పాల్గోని మాట్లాడారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిధులు, నియామకాలు, నీరుగారి పోయాయన్నారు. రుణమాఫీ పేరుతో సిఎం కేసిఆర్ కొత్త నాటకానికి తెరలేపారన్నారు. మంత్రి జగ దీష్‌రెడ్డి ప్రజా సమస్యలు తెలుసుకునేలా ఏనాడైన వార్డులలో పర్య టించారా అని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డీగ్రీ కళాశాల, మహిళా జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయడంలో మంత్రి విఫలమ య్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షఫి ఉల్లా, పెద్దిరెడ్డి రాజా, ఫరూక్, శనగాని రాంబాబు, రమేష్‌నాయుడు, తది తరులు పాల్గోన్నారు.



# చరిత్ర సృష్టించిన భారత టీనేజర్..
## తొలి వ్యక్తిగత స్వర్ణం గెలిచిన అదితి




బెర్లిన్‌లో జరుగుతున్న వరల్ ఆర్చరీ చాంపియన్‌షిప్స్‌లో భారత టీనేజర్ అదితీ గోపిచంద్ స్వామి సంచలనం సృష్టించింది. వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం సాధించిన భారత ఆర్చర్‌గా 17 ఏళ్ల అదితి రికార్డు నెలకొల్పింది. జరిగిన ఫైనల్లో ఆమె మెక్సికోకు చెందిన ఆండ్రియా బెసెర్రాపై గెలుపొందింది. ఉత్కంఠ రేపిన పోరులో 149-147తో అదితి విజయం సాధించింది.

'గత కొన్నాళ్లుగా పడిన కష్టమంతా ఈరోజు నన్ను చాంపియన్ను చేసింది' అని ఫైనల్ అనంతరం అదితి అంది. ఈ పోటీల్లో ఆమెకు ఇది రెండో గోల్డ్ మెడల్ కావడం విశేషం. నిన్న జరిగిన ఫైనల్లో భారత ఆర్చరీ త్రయం జ్యోతి సురేఖ వెన్నం, పర్నీత్ కౌర్, అదితీ గోపిచంద్ స్వామి మెక్సికో ఆర్చర్లను ఓడించిన విషయం తెలిసిందే.

రెండు రోజుల క్రితం క్వార్టర్ ఫైనల్లో ధీరజ్ బొమ్మదేవర, రజత్ చౌహాన్, తుషార్ షెల్కేతో కూడిన పురుషుల జట్టు 1-5 (49-55, 57-57, 53-55)తో కొరియా జట్టు చేతిలో ఓటమి పాలైంది. భజన కౌర్, అకింత భకత్, సిమ్రాన్జీత్ కౌర్‌లతో కూడిన మహిళల జట్టు 2-6 (49-48, 52-53, 48-50, 54-57)తో నెదర్లాండ్స్ ఆర్చర్ల చేతిలో అనూహ్యంగా చిత్తు అయింది. ఇప్పటివరకూ వరల్ ఆర్చరీ చాంపియన్ షిప్స్‌లో భారత్ 13 పతకాలు కొల్లగొట్టింది. వాటిలో రెండు పసిడి, 9 వెండి, రెండు కాంస్య పతకాలు ఉన్నాయి.




### భారత్‌తో వన్డే సిరీస్ ముందు
# కంగారు జట్టుకు షాక్..
## విశ్రాంతి తీసుకోనున్న కెప్టెన్ కమిన్స్



ఇంగ్లండ్ గడ్డపై వారం క్రితమే యాషెస్ సిరీస్ డ్రా చేసుకున్న ఆస్ట్రేలియాకు షాక్. ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ టీమిండియా పర్యటనకు దూరం కానున్నాడు. యాషెస్ సిరీస్లో అద్భుతంగా రాణించిన కమిన్స్ ఈ సిరీస్‌కు అందుబాటులో లేకపోవడానికి కారణం ఏంటో తెలుసా..? ఎడమ చేతి మణికట్టు గాయం. అవును.. ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టులో కమిన్స్ ఎడమ చేతి మణికట్టు విరిగింది. ఆ గాయం నుంచి కోలుకునేందుకు సమయం పట్టనున్నందున కమిన్స్ విశ్రాంతి తీసుకుంటాడని ఆస్ట్రేలియా మీడియా తెలిపింది.అయితే.. క్రికెట్ ఆస్ట్రేలియా మాత్రం కమిన్స్ గాయంపై ఇప్పటివరకూ అధికారికి ప్రకటన చేయలేదు. వచ్చే నెలలో దక్షిణాఫ్రికా, ఇండియా టూర్ కోసం ఆసీస్ సెలెక్టర్లు జట్టును ఎంపిక చేయాల్సి ఉంది. ఆలోపు కమిన్స్ గాయంపై స్పష్టత రావొచ్చు. కంగారు జట్టు సెప్టెంబర్‌లో మూడు వన్డేల సిరీస్ కోసం భారత్‌కు రానుంది. సెప్టెంబర్ 22న మొహాలీ వేదికగా తొలి వన్డేలో ఇరుజట్లు తలపడనున్నాయి. ఒకవేళ కమిన్స్ ఆడకుంటే మిచెల్ మార్ష్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. ఈ విధ్వంసక ప్లేయర్ ఆసీస్ టీ20 కెప్టెన్ రేసులో అందరి కంటే ముందున్న విషయం తెలిసిందే. ఫాస్ట్ బౌలర్ ప్యాట్ కమిన్స్ కెప్టెన్గా గొప్పగా రాణిస్తున్నాడు. అతడి నేతృత్వంలోని ఆసీస్ ఓవల్ స్టేడియంలో జరిగిన ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమిండియాను ఓడించింది. దాంతో, అన్ని ఫార్మాట్లలో ఐసీసీ ట్రోఫీలు గెలిచిన మొదటి జట్టుగా ఆస్ట్రేలియా చరిత్ర సృష్టించింది. అంతేకాదు.. మూడు ఫార్మాటల్లో చాంపియన్గా నిలిచిన కంగారు జట్టులో సభ్యుడిగా కమిన్స్ రికార్డు నెలకొల్పాడు. యాషెస్ సిరీస్లోనూ కమిన్స్ ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్నాడు. రెండో టెస్టులో నాథన్ లియాన్‌తో కలిసి జట్టును గెలిపించాడు. దాంతో, ఐదు టెస్టుల సిరీస్‌లో ఆసీస్ 2-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత పుంజుకున్న ఇంగ్లండ్ రెండు విజయాలతో సిరీస్ డ్రా చేసుకుంది.

# సెమీస్‌కు వెళ్లే జట్లు ఇవే..



### వరల్డ్ కప్‌పై ఆసీస్ దిగ్గజం జోస్యం

భారత గడ్డపై మరో రెండు నెలల్లో వన్డే ప్రపంచ కప్ మొదలవ్వనుంది. దాంతో, అన్ని జట్లు ఇప్పటికే సన్నాహక మ్యాచ్‌లతో బిజీగా ఉన్నాయి. ఈ మహా సంగ్రామంలో విజేతగా నిలిచే జట్టు ఏది? అని ఇప్పటికే చర్చలు కూడా మొదలయ్యాయి. తాజాగా ఆస్ట్రేలియా దిగ్గజం గ్లెన్ మెక్గ్రాత్ సెమీస్ బెర్తులపై జోస్యం చెప్పాడు. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌తో పాటు పాకిస్థాన్ జట్టు ఈసారి సెమీస్కు చేరుతుందని ఈ మాజీ పేసర్ తెలిపాడు.

'ఈసారి ఆస్ట్రేలియా టాప్ -4లో ఉంటుందని చెప్పడంలో ఎవరికీ ఆశ్చర్యం కలగదని అనుకుంటున్నా. సొంత గడ్డపై ఆడుతున్న భారత్ అంచనాలకు తగ్గట్టే సెమీస్కు వెళ్తుంది. ఇంగ్లండ్ జట్టు ఈమధ్య గొప్పగా ఆడుతోంది. ఇక పాకిస్థాన్ కూడా పటిష్టంగా కనిపిస్తోంది. నా దృష్టిలో ఈ మెగాటోర్నీలో ఆడుతున్న నాలుగు ఉత్తమ జట్లు ఇవే'అని మెక్గ్రాత్ వెల్లడించాడు. 1999లో, 2003లో వరల్ కప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టులో సభ్యుడు. ప్రపంచంలోని గొప్ప బౌలర్లలో ఒకడైన మెక్గ్రాత్ 2007లో క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.

ఈ ఏడాది జింబాబ్వే వేదికగా ఈ మధ్యే ముగిసిన వరల్డ్ కప్ క్వాలిఫయర్స్ పోటీల్లో దుమ్మురేపిన శ్రీలంక, నెదర్లాండ్స్ ఆఖరి రెండు బెర్తులు దక్కించుకున్నాయి. దాంతో, టైటిల్ కోసం పది జట్ల మధ్య హోరీహోరీ పోరు ఉండనుంది.

# బ్రో శాంపిల్ మాత్రమే..

## ఉస్తాద్‌లో సెటైర్ల సునామీ ఉంటుందట..!

రిజల్ట్ ఎలా ఉన్నా బ్రో సినిమా మాత్రం గత వారం రోజులుగా ఏపీలో హాట్ టాపిక్‌గా నిలిచింది. అంబటి రాంబాబు ఈ సినిమా గురించి మాట్లాడని రోజు లేదంటే అతిశయోక్తి కాదు. వెటకారంగా ఆయన డ్యాన్స్ సీన్ పెట్టారని అంబటి చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. ఓ వైపు జన సైనికులు వీర లెవల్లో అంబటి ట్రోల్ చేస్తుంటే.. మరో వైపు ఆయన ఈ విషయంలో ఇంచు కూడా తగ్గడం లేదు. ఎక్కడిదాకైనా వెళ్తా అనే విధంగా పట్టు పట్టుకుని కూర్చున్నాడు. ఇక ఆయన భాగోతం ఒకవైపు అయితే మరోటి ఈ సినిమాలో డైలాగ్స్. ఈ సినిమాలోని డైలాగ్స్ చాలా మట్టుకు ఏపీ పాలిటిక్స్‌పై సెటైర్లు వేసేలా ఉన్నాయని పలువురు అభిప్రాయ పడ్డారు. అవి ఎక్కువగా లేకపోయినా.. ఉన్న రెండు, మూడు డైలాగ్స్ ఏపీ ప్రజలపై ప్రభావితం చేసేలా ఉన్నాయని అన్నారు. అయితే బ్రో సినిమా కేవలం శాంపిల్ మాత్రమే అని.. హరీష్ శంకర్‌తో చేయబోయే ఉస్తాద్ భగత్‌సింగ్‌లో సెటైర్ల సునామీ ఉండబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల టాక్. పైగా హరీష్ కళానికి పదునెక్కువ. ఆయన డైలాగ్స్ చెంప మీద చెల్లుమని కొట్టినట్లు ఉంటాయి. అంతేకాకుండా ఆయన రైటింగ్ నుంచి వచ్చిన చాలా డైలాగ్స్ వివాదాలకు కూడా దారి తీశాయి. ఇక ఇప్పుడు పాలిటిక్స్‌పై ఓ రేంజ్లో సెటైర్లను ప్లాన్ చేస్తున్నాడట. మాస్ పంచులు, సర్కాస్టిక్ సంభాషణలకు ఈ సినిమలో కొదవ ఉండదని సమాచారం. ఇక మొన్నటి వరకు గట్టు చప్పుడు లేని ఉస్తాద్.. ఇటీవలే ట్విటర్‌లో ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఓజీతో పాటు ఉస్తాదును కూడా పవన్ తొందరగానే పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నాడట. అంతేకాకుండా వీలైనంత త్వరగా షూటింగ్ కంప్లీట్ చేసి వచ్చే ఏడాది సంక్రాంతికి ఎట్టి పరిస్థితుల్లో ఈ సినిమాను రిలీజ్ చేయాలని హరీష్ శంకర్‌కు చెప్పాడట. మైత్రీ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల హీరోయిన్‌గా నటించనున్నట్లు టాక్. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్ వీర లెవల్లో అంచనాలు పెంచేసింది.





మనం సినిమా
manamcinema




# అందమే అసూయ పడేలా..

'చంద్రముఖి 2' నుంచి కంగనా ఫస్ట్ లుక్ సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన 'చంద్రముఖి' సినిమా ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యే కంగా చెప్పనక్కర్లేదు. అప్పట్లోనే ఈ సినిమా సునాయ సంగా పాతిక కోట్లు కలెక్ట్ చేసి రికార్డ్ సృష్టించింది. ఈ సినిమాకు దర్శకత్వం వహించిన పి.వాస్ తన మేకింగ్, విజన్తో హార్రర్ సినిమా లకు ఓ కొత్త బెంచ్ మార్క్ క్రియేట్ చేశాడు. సుమారు పద్దెనిమిదేళ్ల తర్వాత ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కు తుంది. లారెన్స్‌ను హీరోగా పెట్టి పి.వాసు ఈ సినిమా సీక్వెల్ను రూపొందించాడు. కంగనా రనౌత్ కథానాయికగా నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసు కున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుంటుంది. ఈ సినిమాకు సంబంధించి లారెన్స్ ఫస్ట్ లుక్ పోస్టరును మేకర్స్ ఇటివలే విడుదల చేయగా.. ఆ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా ఈ చిత్రం నుంచి కంగనా రనౌత్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు.

### నేనూ డబ్బులే సంపాదించాను..
# రాళ్లు కాదు..!
## సమంత సెటైర్

టాలీవుడ్ స్టార్ నటి సమంత ఇటీవలే తరచూ వార్తల్లో నిలుస్తోంది. సామ్ గత కొన్ని రోజులుగా మయోసైటిస్‌తో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వ్యాధి నుంచి పూర్తిగా కోలుకునేందుకు అమెరికాలో ట్రీట్‌మెంట్ తీసుకోనున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇందుకోసం ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ కూడా ఇచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో తాజాగా సమంతకు.. మయోసైటిస్ చికిత్స కోసం ఓ టాలీవుడ్ స్టార్ హీరో రూ.25 కోట్లు సాయం చేశారంటూ టాక్ వినిపిస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియా.. పలు ఆంగ్ల మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. కాగా, ఈ వార్తలపై తాజాగా సమంత స్పందించారు. అందులో ఏ మాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. చికిత్స కోసం వేరే వాళ్ల నుంచి సాయం పొందాల్సిన అవసరం తనకు లేదన్నారు. 'మయోసైటిస్ చికిత్స కోసం రూ.25 కోట్లా..!? ఎవరో మీకు తప్పుడు సమాచారం అందించారు. మీరు చెప్పిన దానిలో అతి తక్కువ మొత్తాన్ని మాత్రమే ఖర్చు చేస్తున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. నా కెరీర్‌లో ఇప్పటి వరకూ నేను చేసిన పనికి జీతంగా రాళ్లు ఇవ్వలేదని అనుకుంటున్నాను. కాబట్టి, నన్ను నేను జాగ్రత్తగా చూసుకోగలను. ధన్యవాదాలు. మయోసైటిస్ కారణంగా వేలాది మంది బాధపడుతున్నారు. ట్రీట్ మెంట్‌కు సంబంధించిన సమాచారాన్ని అందించే ముందు దయచేసి కాస్త బాధ్యత వహించండి' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.